UNIVERSAL
LIBRARY

OU_204591

UNIVERSAL
LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T 81.16 | T 59 G   Accession No. T 1211

Author తిరుపతి వేంకట కవులు ११-II

Title శ్రీరలము   1913

This book should be returned on or before the date last marked below.

శ్రీమత్పరదేవతాయై నమః.

గీరతము.

గురుదక్షిణ.

శ్రీ తిరుపతి వేంకటేశ్వరులచే

రచియింపఁబడి

మల్లంపల్లి భైరవమూర్తిగారిచే

స్వకీయమగు

శ్రీ భైరవముద్రాక్షరశాలయందు ముద్రింపించి

ప్రచురింపఁబడియె.

మొదటికూర్పు 1,000 కాపీలు.

మచిలీబందరు.

దీని వెల రు 0—10—0.

1913.

తిరుపతి వేంకటేశ్వరులు,

శతావధానులు.

ఉపోద్ఘాతము.

చదువరులారా!

గీరతప్రథమభాగము చదివి యుంటిరికదా! సర్వవిషయములును సూత్రప్రాయముగా నందే గతార్థము లగుటచే నిప్పుడు ప్రకటించు ద్వితీయభాగమునఁ గాని ప్రకటింపఁబోవు తృతీయభాగమునఁ గాని తెలియఁదగు విశేషాంశము లంతగా నుండవు. ఎన్నాళ్లు చదివినను నాయీగ్రంథభాగములయందు—

(1) శిష్యుఁడు గురుద్రోహము చేయుట తప్పు (2) అందులో నీశిష్యుఁడు వత్సరములకొలఁది చదివినశిష్యుఁడు గాని వేఱొకవిధమగువాఁడు కాఁడు (3) పైఁగా నితఁడు కృతఘ్నుఁడగుటతోఁ జాలింపక వదరుఁబోతువ్రాఁతలు, అసత్యములు, అపవాదలు లోనగునవి ప్రకటించుట మొట్టమొదలే తప్పు

అనునీయంశములు దక్క వక్తవ్యాంశము గానరాదు. గురువే దోషియో లేక శిష్యుఁడే దోషియో మీకు మొదటిభాగమువలననే గతార్థమై యుంటచే దీనిప్రకటన మంతయావశ్యక మని మాకును దోఁచలేదు గాని మొదటిభాగమునందు విస్తరభీతిచే వదలినయంశములు కొండొక యుంటచే నయ్యవి యిందు ఖండించు మిషమీఁద గురుశిష్యధర్మములు కొన్ని సంగ్రహించి చూపుటకై దీనిని ముద్రించితిమి. "అట్టహాసము" అనునది ప్రథమభాగమందే యించుక స్పృశించి వదలఁ బడినది పిమ్మట గుంటూరిసీమ పూర్వరంగము 47, 48, 49 వ పుటలలోఁ గొండొక దాని బండారము బయట పెట్టఁ బడినది. ఇందుంగూడ నక్కడక్కడ దానిం గూర్చి ప్రస్తావింపఁ బడినది. "అట్టహాసమే యన నేల మాశిష్యులు వ్రాసెడి వ్రాఁతలెల్లఁ బరికించి చూచినచో.—

(1) మాగురువు పండితుఁడు గాఁడు. (2) పాత్రుఁడు గాఁడు.

అనునంశము సాధించుటకై పాటుపడుటదక్క వేఱొక్కటి గానరాదు. ఇందులకు వారు చూపుప్రమాణము లేవి? పేరు దాఁచికొని తోఁచినప్రల్లదములెల్ల వ్యయపఱచిన తక్కరుల వ్రాఁతలు, ఆవ్రాఁతలవలననే గీరత ప్రథమభాగము నిస్సార మనియో నిరుపయోగమనియో కూడ లిఖించి సంతసించుచుండిరి ఆవ్రాఁతలతత్త్వము లోకమెల్ల నెఱుంగును మాశిష్యులంతకుమున్నే యెఱుఁగుదురు, ఎఱిఁ

గియును వానివలన మాకేదియో న్యూనత కలుగు ననియు నంతలోఁ దమగురుత్వముకూడఁ బోవు ననియుం గాఁబోలును వీ రవి పట్టుకొని సారెకు వ్రేలాడుట,

"శ్లో॥ కతిపయదివసైః క్షయంప్రయాయా,త్కనకగిరిః కృతవాసరావసానః,
ఇతిముద ముపయాతి చక్రవాకీ వితరణశాలినివీరరుద్రదేవే. (విద్యానాథకృతము)

"తుష్యతుదుర్జన" న్యాయమున నాయీయాక్షేపదువ్రాఁతలెల్ల నిజములేయై నను దమ కవి న్యాయము గావు, అవి మాకుఁ గలయశమును బోఁగొట్టినఁ బోఁగొట్టుఁగాక తమగురుత్వము నెట్లు పోఁగొట్టఁగలవు? కావున వీరు మమ్ము దోషులనుగాఁ జేయుటకు వ్రాయు వ్రాఁతలేమి యందులకై వ్యయపఱచుచున్న ద్రవ్యప్రదాతల సొమ్మేమి వమ్మే గాని లాభకారిగావని వారి కిప్పటికేనిఁ దెలిసినచోఁ గొంతయుక్తముగానుండును నానాఁటికి వీరు మఱియును నష్టపడిరని బడుచున్నట్లు వ్రాఁతలవలనఁ దెలియవచ్చుచున్నది మొదట గురుని కపాత్రత్వము సాధించుటకు "గాకి" యని పదరఁ దొరఁకొనిరి,

"పక్షిణాం కాకీ చండాళీ"

అనుటవలన నది యపాత్రత్వమునకు సాధకమే, ఇటీవలనో? ఈవేంకటేశ్వరుఁడే యా వేంకటేశ్వరుఁ డని యభేదాధ్యవసాయము చేసికొని పడఁ దిట్ట నారంభించిరి, అతివిస్తరమౌందులకు. ఏదో విధమునఁ దిట్టుట వీరిముఖ్యోద్దేశము, ఏదోవిధమున నీతి గఱపుట మాముఖ్యోద్దేశము, వా రందులకును మే మిందులకును బాటుపడవలసిన దని భగవంతుఁ డేర్పఱచియుండుటచే నేవో వ్రాసికొనుచుందుము. రసారసవిచారముతో మాకుఁ బని లేదు కావునఁ జదువరులు మమ్ము నిందింప కుందురుగాక, ముందు ప్రకటింపఁబోవుభాగములలో 'తిరుపతి వెంకటేశ్వరార్థశతకమును' గూర్చిన పద్యములుండును. 78 వ పుటలోని 237 వ పద్యము వలన నీ భాగము వెలువడు నప్పటి కది మేముచూడనే లేదని తోఁచును గాని, ఆపుట ముద్రిత మగునప్పటికే చూచియుండలేదు గాని యిటీవలఁ జూచితిమని యెఱుంగునది, వెంటనే కొన్నివందల పద్యములతో ఖండింపఁ బడినది గాని విస్తరభీతిచే నవి యిందుఁ జేర్ప లేదు, దేవునితో నభేదముచేసి తిట్టుట వలన వారికిఁ బాపమున్నదో లేదో గాని దానిని ఖండించుటకుఁ జెప్పకవిత్వమువలన మాకొకింత పుణ్యముగూడఁ గలుగుచున్నదని యానందించుచున్నారము. ఇది ముందు రాఁబోవు భాగమునఁ జర్చింపఁ దగిన దగుటచే నిందు విస్త

రింపక ప్రకృత మగు 'కోకిలకాకమును గూర్చియు, నింతకుమున్ను ప్రచురించిన గిరత ప్రథమభాగముపై వారు ప్రకటించిన శంకలను గూర్చియుఁ గొండొక వ్రాసి విరమించెదము. "కోకిలకాక" మన్యాపదేశముగదా? దానిని మీపై నేల పెట్టుకొంటిరి. అని ప్రశ్నరావచ్చును, అందులకుఁ బ్రథమభాగపీఠికలో మాశిష్యుల వ్రాఁతలనే బోధకములనుగాఁ జూపి యున్నారము. ఇందుఁగూడఁ గొండొక చూపెదము.

(కవితలోని ప్రభాకరపరామర్శమునుండి)

చ॥ ...... మీగురులకుఁ దెల్లమే,...... మాగురులశక్తి ... ... ఉండిలు బద్ధ
శక్తి ...... దెబ్బఁదినుకాకియె కాక నిసుంగెఱుఁగునే॥

ఈ పద్యము 47 వ పుట మొదలుకొని యుదాహరించిన వేటూరి ప్రభాకరశాస్త్రి సతీర్థ్యసంప్రార్థన పద్యముల కిచ్చిన ప్రత్యుత్తరములోనిది, అతఁడు గురువును గాకి యని వ్రాయుట తప్పని మందలించిన పైని వ్రాసినవ్రాఁతలో మరల నదే పాటపాడుచు లేదని బొంకమొదలిడిన వీరితెల్విని, వీరిదైవానుకూల్యమును జదువరులే విచారించుకొందురుగాక. ఈ బొంకులను దమపేరితోఁ బ్రకటింపక శిష్యునిపేరఁ బ్రకటించుటవలనఁ దా మతని మందలింపున కుత్తరమీలేమి స్ఫుటమగుచున్నది, ఏశిష్యుపేర నీ ప్రల్లదములను వీరు ప్రచురించిరో ఆశిష్యుఁడే యిటీవల "పాణిగృహీతా శ్రవణానందశృంఖల" యను పేరితో 120 పుటలకుమించిన బూతుఁగూఁతలను వ్రాసి లోకుల స్తోత్రముల కర్హమైనగుణవంతుఁడు. అతనిపేరా పాత్తమునసే చూడఁదగు, అతని శంకలకుత్తరములు "శృంఖలాత్పృణీకరణము" చదివిన విస్పష్టముగఁ దెలియఁగలవు ఆబూతులవ్రాఁత వెం॥ రా॥ లయొఱుక మీఁదనే జరిగినదనుటకు సాక్షిభూతము లగునంశములు బోలెఁడుకలవు అవి గూడ నన్యత్ర చూడవలయును మఱియుఁ బ్రకృతమగు "ప్రభాకరపరామర్శమునుండియె మఱికొన్ని యసందర్భప్రలాపములను జూపుచున్నారము

"మ॥ ... వ్రాయఁగ నాయంబె సతీర్థ్యులంచు ... కొద్దిగ శ్రీరామకవీంద్రుఁ డొకఁ డూరుఁడె విద్దెన్నేర్పె ...యిర్వురకా బిలిచెదే,

ప్రభాకరశాస్త్రి "సతీర్థ్యులార" అని వెం॥ రా॥ ల నిరువురను బిల్చుట తప్పఁటని ఈతప్పిట్లు సమర్థింపఁ బడుఁగాక. ఏండ్లకొలఁది వెంకటరామయ్య శిష్యుఁడు, రెండవయతఁడోని కొన్నాళ్లు మాత్రము శిష్యుఁడు దీనింగూర్చి భారవిమహా

కావ్యములోని ద్వితీయసర్గమును, రామకృష్ణశాస్త్రి తండ్రిగారగు వృద్ధులు, బ్రాll శ్రీ రామచంద్రశాస్త్రులవారును సాక్షులగుదురుగాక, మఱియు నీవిషయము 70వ పుటలోని యుత్తరములోని 4, 5, 6. వ పంక్తులవలనఁ గూడఁ దెలిసికొన వచ్చును ఆయుత్తరము రామకృష్ణశాస్త్రి పినతండ్రికుమారుఁడు వ్రాసినదే, అగుఁగాక అతఁడు గూడ వేంకటశాస్త్రికే దగ్గఱబంధువని రామకృష్ణశాస్త్రి యపలాపింప క మానఁడు. ఇట్టియపలాపమునకు రోసి యొక రిట్లు వ్రాసిరి.

(1912 సంll సెప్టెంబరు అభినవ సరస్వతినుండి.)

ఓకృష్ణకవిగారూ? మీరుగీరతవిమర్శనమని వ్రాయుచు నందు నన్ను మీకి రుపురకు సరిపడిన బందుగుడననియు మీకుగల్గిన తంపియంతయు పెట్టినవాడను నేననియు, నుడివితిరి. అసత్యము లేయాడ గంకణముగట్టికొనిన మీకిదియొక వ్యత్యానముగ దోపకున్నను నాకు గడుగడు ననహ్యముగనుండుటచే లోకులెఱుంగుటకై నాసత్యమును జెప్పుచున్నాడను అది మీరునుగ్రహింతురుగాత నేనుమీకే సమీపబంధువుడగాని బ్రాll శ్రీll వెంకటశాస్త్రులు శతావధానిగారికి అంతబంధుపుడగాను మీవాదసారస్యమునకై మీరు వేరుగా చెప్పనప్పటికి మన బాంధవ్య మెఱుంగువారెవ్వరుసుప్పరు....... పల్లెపాలెం.

M. V. Subba Row. 16-8-12.

ఈయపలాపములను గూర్చి గ్రంథములో నచ్చటచ్చటఁ గొండొక చర్చింపఁ బడుచునే యుండును, ఇది యటులుండుఁగాక. అతఁడు 'సంపాదనము' అనివ్రాయ వీరు 'పరామర్శము' అని వ్రాయుటవలననే కొంతవఱకు యోగ్యత స్ఫుటమగుచున్నది, దానివలన వచ్చు దుర్ధ్వని నివారింత మన్నను నివారింపఁ బడదు, అది యటులుండె, దాని నిండఁ దిట్లు శరపరంపరగా నున్నవి.

(1) ఉll... కోకిలకాకము వెల్లడించుటల్, మంకుతనంబటంచుఁ బలుమాఱికిలించితిరి...,, (2)చll...భ్రాతృఁడ వెంకటరామకృష్ణ ధీవరులకటంచు మ్రొక్కుఁడు,, (ఇట్టివనేకములు.)

శ్రీధాకరశాస్త్రి 'మీ యడుగుల్ మ్రొక్కి, అనివ్రాసినది చాలదఁట? పైపై గా! భ్రాతృఁడ, ననవలె నఁట?

"చll... రామకవివీరుఁడె నీకు సతీర్థ్యుఁడైనచోఁ దిరుపతిశాస్త్రిగారును 'సతీర్థ్యులె"

తిరుపతిశాస్త్రి వెంకటశాస్త్రివద్దఁ జదివిన దేదియును లేదు. అట్లే వెంకటరామయ్యకూడ నని శిష్యనివ్రాలుతోఁ బ్రకటించు మా శిష్యులసాహసమును లోకమే పరికించుఁగాక. తిరుపతిశాస్త్రి వెంకటశాస్త్రియందు గురుత్వమును జూపుటకుఁ గారణము, అతనికంటె నితఁడు ముందుగాఁ గవనము రచించు నలవాటు గల్గినవాఁడగుటచే నేకందపద్యలక్షణమునో యే యొకనిమిషమందో యితనివలనఁ దెలిసికొనుటతప్ప వేఱుగాదు, ఇఁక వెంకటరామశాస్త్రికిఁ గల యావద్గురుత్వములో నెన్నివంతులలోనో యొకవంతుమాత్రమితరులదియుఁ దక్కినదెల్ల వెంకటశాస్త్రిదియు నగుటకు భగవంతుఁడే సాక్షి కాఁగలఁడు. దీనింగూర్చి మూడవభాగములో విస్తరింపఁదలఁచి యిందు సూత్రమాత్రము వ్రాసి విరమింపఁబడుచున్నది. అప్రస్తుతప్రశంసలో మూఁడుమాసము లని కృష్ణకవి వ్రాసినను, కోకిలకాకములో 'చాలఁగాలమ్ము' వినిరి, అని యిరువుర చే వ్రాళ్లతోఁ బ్రకటించి యున్నారు, "చాలఁగాల" మనఁగా? మూఁడుమాసములే యని పోట్లాడుదురా? అయినచో 'స్త్రీప్రత్యయాంతము కౌముది' చదువుట పొసఁగదు, ఏకశ్రావబుద్ధిమంతులకు మూఁడుమాసములలోనే స్త్రీప్రత్యయాంతము కావచ్చునని వాదమునకు దిగినను నిలువదు, మూఁడుమాసములు శుశ్రూషచేసెను, మాసము 1కి ననధ్యాయములు 10 దినములు, అదిగాక మధ్యమధ్య నైమిత్తికములు గొన్ని యుండును. అవియెల్లఁబోఁద్రోసినచో సుమారు 45 దినములు చదివినట్లు తేలును, ఆదినములలోనే స్త్రీప్రత్యయాంతము చదువుటకు వైయాకరణు లెవ్వరును నొప్పరు, పైఁగా నా నలుబదియైదు దినములేని పాఠము జరుగుటకు.—

"తా" నెప్పుడుఁ బొట్టకూటికొఱకే తిరుగాడుచునుంట నేమియుం జెప్పఁడు కాకి కోయిలకు,, (కోకిలకాకము.)

అనువారివాక్య మొప్పి కొనదు కావున విమర్శించుచో మాశిష్యులు వ్రాయువ్రాఁతలెల్ల నింతసారము కలవి, వారియదృష్టము మంచిది, కావున వారికి గురుదూషణ, దేవదూషణ 'అనృతోక్తులు' ఇఁక నేమి కావలెను, కలియుగమునకుఁ గావలసిన సామగ్రి యంతయుఁ దటస్థించినది 'దానితో' బోలెఁడు గ్రంథమును వ్రాయుచున్నారు. వ్రాయఁగలరు, ప్రతిగ్రంథమును నిట్లు విమర్శించి నిగ్గు తేల్చువారెవరు? ఎవరికిఁ గావలెను, స్థూలదృష్టిచేఁ దిలకించువారో, "కాఁబోలును" అని యనుకొందురు, ఇది యిటులుండె, "పరామర్శము" నుండి యిఁక నొకమాట నుదాహరించి దానిసారమును దేల్చి వదలుచున్నారము.

"సీ॥ దయమీఱ నైషధాంతము కావ్యములు చెప్పి సాహిత్యయుతునిగాఁ జల్పినాఁడు"

వెంకటశాస్త్రికి శ్రీశ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రులుగారు నైషధాంతము కావ్యములు చెప్పిరనియుఁ గవిత్వము మొదలైనవి నేర్పిరనియు వారియెడల వెంకటశాస్త్రి కృతఘ్నుఁ డయ్యె ననియుఁ బై పద్యమునందలి సారము, శ్రీకృష్ణమూర్తి శాస్త్రులవారివద్ద వెంకటశాస్త్రి చేసిన విద్యాభ్యాసాదికము నీక్రింది పద్యములవలనఁ దెలిసికొనఁ గోరెదము.

(జాతకచర్యనుండి)

చ॥ కదలి యనంతరం బచోటుకాట వరంబను నొక్క పల్లె కింపొదవగ నేగ...,,

కాటవరమనునది శ్రీశాస్త్రులవారి నివాసస్థానము శ్రీవారిటీవలఁ జాలకాలముక్రిందట రాజమండ్రి ప్రవేశించిరి.—

(మఱికొన్ని పద్యములు.)

తే॥ గీ॥ అచట శ్రీపాదవంశజుఁ డనఘమూర్తి, కృష్ణమూర్త్యాఖ్య సుకవివరేణ్యు నొద్ద, మొదలిడి కుమార సంభవమునను రెండు, సర్గలువఠించె మూఁడు మాసముల కెలమి,...తే॥ గీ॥ గురువుఁ దత్సహపాఠియుఁ గూడితఱుచు, నాడుచుందురు చదరంగ మట్టియెడల, లక్షణం బెట్టు లట్టి తల్లక్షణంబు, నితఁడు గ్రహియించె నాదరమొనక మెసఁగ.... తే॥ గీ॥ అంత మేఘ సందేశకావ్యమును మొదలు, పెట్టి చదువుచు నున్నంత విఘ్నకార, ణం బుదయమందెఁ దత్స్వరూపంబు దెలియఁ బలెచెద...,, చ॥ -- గురునింతి మృతింగనె నాత్మదేహము, దొడవె నొకించుకంత జ్వరరోగము, --- గురునికిఁ బచియించి యానమాఖ్యపురముం జనెఁ దల్లిని దండ్రినింగనన్,....

నైషధము శ్రీశాస్త్రులవారివద్దనే కాదు మఱియొకరియొద్దఁగూడ నిప్పటికిని వెంకటశాస్త్రి చదువనే లేదు ఇంక ముందు చదువవలసియుండును, ఆయాయంశములకు శ్రీ శాస్త్రులవారే సాక్షులు, శ్రీశాస్త్రులవారు వెంకటశాస్త్రిని కృతఘ్నుఁ డనియందురో యే మందురో 57 వ పుట, 11 వ పంక్తి లోని గాదె జగన్నాథస్వామిగారి పద్యములో జూడఁ గోరెదము, గీరత ప్రథమభాగమున 27 వ పుటలోని సీసపద్యమునఁగూడ శ్రీశాస్త్రులవారి విషయము కొంతకలదు. చదువఁగో

రెదము, అథవా, శ్రీశాస్త్రులవారికి వెంకటశాస్త్రి కృతజ్ఞుఁడు గాఁడు, అంతమాత్రమునఁ దమకేమి లాభము. అతఁడే రౌరవాదినరకముల కర్హుఁడై పోవుఁగాక, అతనిత్రోవ నింద్య మని యెఱిఁగియు వీరేల పట్టవలెను.

'యాన్యస్మాకగ్ం సుచరితాని' తానిత్వయోపాస్యాని. నో ఇతరాణి.

అని చెప్పిన వేదవాక్య మెఱుఁగనిది, అతనిమంచిని గ్రహించినచోఁ దమ్ము లోకము మెచ్చునుగాని యందులకుఁ బరాఙ్ముఖులై యతని చెడ్డను గ్రహించినఫలమేమి, ఇది యిటులుండుఁగాక, ఇఁక వీరిగిరతవిమర్శనపుశైలి నించుక ప్రదర్శింతము.

'గిరత' శబ్దము సాధువుకా దని కొంత చర్చ వ్రాసి దూషించిరి, అది పండితులు చేయవలసినది కాని జ్ఞానలవదుర్విదగ్ధులెల్ల దానికి నధికారులు కారు, వీరు జ్ఞానలవదుర్విదగ్ధు లనునంశమునకు వారి "శతఘ్ని"యే మొదటిసాక్షి, ఈవిషయమును దెలిసికొనఁ గోరువారు పాశుపతమును జదువఁ గోరెదము, పాశుపతమే యక్కఱ లేదు. వీరొకకవితాపత్రికలో నెవరో మేజస్ట్రీటుగారు కాళిదాసకృతమగు "శృంగారతిలకమును" దెలిఁగించి రని వ్రాయుచు వారిపద్దెములను మెచ్చుటకుఁగా మా 'రసికానందమును, దెగఁ దిట్టి మొదలిడి కొన్ని పత్రికలు దానితోడనే నించి కాలక్షేపము చేసిరి, అందెన్నో యసంగతప్రలాపములను వాడిచిరి, దిఙ్మాత్ర ముదాహరించుచున్నారము.

ఉ॥ రాతిరి మబ్బుచేతఁ దిమిరమ్మధికమ్ముగ నుండె, వ్యాప్తిమై। నాతత కష్టుఁడై పతిరయమ్మున నిద్దురపోయె దొంగలీ । రాతిరి యూరుచొచ్చిరి కరమ్మును బాలనుగాన నెంతయున్ । భీతిలుచున్నదాన నిఁక వేగమె నిద్దురమాను పాంథుఁడా?. (రసికానందము)

పైపద్యమును విమర్శించుచు నందు "రాతిరి" అనుపదము రెండుసార్లు వాడుట తప్పని వెక్కిరింపఁ జొచ్చిరి

(వసంతతిలకము).

ఈబాలునెత్తికొని యింటికిఁ జన్న నన్నున్, నాబంధులందఱు మనంబున నేమిఁ నారే, ఈబాలు సూర్యనిభు నిట్టుల పెట్టిపోవఁ, గాబుద్ధి పుట్ట దని కన్య మనంబులోనన్—భారత - ఆది - ౫-౮

దీనింబట్టి యట్లు వాడుట భారతసమ్మతమని స్ఫుట మగుచున్నది. ఇంత స్వల్పవిషయమును గనిపెట్టని వీరు పెద్దపెద్ద విషయములలోనికి దిగుట ‘కుట్టి

కెగురలేనియమ్మ స్వర్గమున కెగురుటవంటిది. గాన వీరివిద్యావిషయక మగుశంకలకిట నుత్తరము లిచ్చుటకుఁ బ్రారంభించి కొన్నిపుటలు వమ్మొనర్పఁ దొరఁకొనము. అదిగాక గీరతమువలనఁ దమ నెత్తినిబడు నంశములేవియో వానిని ఖండించుకొనుటకన్న శబ్దవిచారమేమి ముఖ్యము, కృతఘ్నత్వమును గాని యసత్యతత్పరత్వమును గాని లేకుండఁ గాపాడుకొనఁ బ్రయత్నించవలయునే కాని యాశబ్దము బాగులేదు, అంపలియుత్తరములు వ్రాసినవారు 'తి॥వెం॥ కవులకు బందుగులు' మఱియుం గొందఱు స్నేహితులు లోనగు నపలాపములవలన ఫలమేమి, ఒకరిద్దఱు మూగురు లేక నలుగురైదుగురు వెం॥ శాస్త్రికి బందుగులే యగుదురు గాక వారువ్రాసినవ్రాఁతలో నున్నవిశేషమేమి? వెంకటశాస్త్రికిఁ బిచ్చియెత్తినదని యెవరేని ప్రచురము చేసినప్పుడు దానింగూర్చి క్షేమసమాచారము తెలిసికొనుటకు వ్రాయువారు బందుగులు కాఁగూడదా? అంతమాత్రమున నందలియుత్తరములెల్ల బందుగులవియు స్నేహితులవియు నని బొంకినఁ బోవునా? మఱికొన్ని.

"తమంతఁ దామే కల్పించినవి"

యని కూడ వ్రాయ మొదలిడిరి ఈమాట కర్థమేమైనఁ గలదా? అట్లుకల్పించినచో నయ్యెవార లూరకుండుదురా? ఈత్రోవ కొప్పరపుఁద్రోవ, దీనింగూర్చి గుంటూరిసీమ, ఉత్తరరంగపీఠిక చూడఁదగు ఇట్టివే యనేకములు ప్రల్లదములందుఁ గలవు, ద్విభాష్యం పుల్లకవిగారు వీరియందభిమానముకలవారా? కారా? ఆయన వ్రాసినయుత్తరము నీగురుదక్షిణలోఁ బ్రచురించితిమి. 52 వ పుటలోఁ జూడఁదగు. ఆయనకు వీరియందుఁ గలయభిమానము స్ఫుటీకరించుచున్నారము

(కవితాపత్రికనుండి.)

క॥ శ్రీవేదమూర్తులై తగు, శ్రీవేదుల రామకృష్ణశేఖరునకుఁ, దద్యాఖ్యపుఁ డోలేట్యన్వయుఁ, డౌ వెంకట రామకవి సదంఘ్రిద్వయికిన్ ॥౧॥...మ॥ ఒకచో ముద్దులు మూటఁ గట్టు నొకచో నొయ్యారముల్ సూపు నిం, కొకచో మంజులశయ్య లందు నొకచో నుత్సాహముల్ పెంచు నిం, కొకచో నిండు నలంక్రియాదులను; బ్రాజ్ఞాల్ సంతసింపంగఁ గొం, కక రాజిల్లెడు రామకృష్ణకవితా కళ్యాణలీలాగతుల్॥......

యిట్లువిధేయుఁడు

ద్వి॥ పుల్లకవి, దుర్గాడ. 22-9-1910.

ఈయన కట్లు మనమేల విఱిగిపోవలెనో? యోజింపుఁడు. తా మొనర్చు దురుద్యమదుష్ప్రసంగాదికములు తల్లివెనుకఁ దల్లి యనఁదగిన పెద్దతల్లిలోనగు

వారికే రుచింపనియప్పు డితరబంధువుల కెట్లు రుచించును, ధర్మముబంధుత్వాదికము ననుసరించునది కాదుగదా, ఈ పుల్లకవిగారు వెం॥రాల భావిప్రయత్నము ~ గూర్చి యిట్లు వ్రాయుచున్నారు.

30-7-1913.

......తే॥ గీ॥ గిరతమ్ము విమర్శించు గిట్రియొకటి, వెలువడుచు నున్నయది దాని వెనుకనుండి, నిజవిశేషమ్ములను గని నెగడవచ్చు...కుకవి కాండ వేదండఖండవిఖండనాఢ్య.

ద్విభాష్యం పుల్లకవి,
గోదావరి, డి॥ పిఠాపురం, డి॥ దుర్గాడ.

ఇదియిటులుండె, మాశిష్యుని పెద్దతల్లు లిరువురు, వీరుకడుధర్మతత్పరురాండ్రని మాబంధువులెల్ల నెఱుఁగుదురు, ఆయిరువురలో నొకరిహృదయము ప్రకృతవిషయమున ననంతుష్ట మని కనిపెట్టఁబడినది, అందులకు సూచకమగులేఖ 86 వ పుటలోఁ గలదు, అది వారిసౌహార్దమునే తెల్పునుగాని తక్కినవిషయములను దెల్పదు, దానింబట్టి తక్కినయంశము లెఱుఁగుదురుగాక, దానినివ్రాసిన శాఁకరవర్తి నారాయణమూర్తి మాశిష్యునికిఁ బెదతల్లి కుమారుఁ డని యెఱుఁగఁదగు, వేఱొక పెద్దతల్లిగారీతని ప్రకృతోద్యమమునకు మొదలేసమ్మతింపరు గాని ఆవిషయమున నేమిట వ్రాయనాధారములులేవు. ఆధారమే యక్కఱలేదనుఁడీ, ఏమాత్రమేని మనస్సునది యొకటి యుండెనేని కృతఘ్నత్వ దోషము నది యెవ్వరినిగాని సంతసింపనీయదు కాన వారు వీరన నేల, మాశిష్యుఁడు కృతఘ్నుఁడేయగునేని యితఁడొనర్చుపనులు మనుజజన్మమెత్తినయేరికిఁగాని యనహ్యములు గాకపోవని చెప్పసాహసించుచున్నారము. అదియటులుండె.

(1913 సం॥ అగస్టు 27వ తేదీ ఆంధ్రపత్రికనుండి.)

ఆంధ్రచంపూభారతము.

ఈ గ్రంథమిపుడు కవితావత్రికయందు ముద్రితమైనది. పిఠాపురసంస్థానకవు లగురామకృష్ణకవు లీగ్రంథమును సాదరంబున తమకవితలో ప్రచురించుటయే గ్రంథోత్కృష్టత చాటుచున్నది...,, (తిరుపతివెంకటరమణకవులు).

పైపంక్తులవలన నాకవులకు వెం॥ రా॥ లయందుఁ గొండొక ప్రేమకలదని విస్పష్టమే, వీరు మాకడకంపిన పద్యములను 58 వ పుటలో ముద్రించి యుం

టిమి, వీరికృతఘ్నతాదుల విషయమున వారికిం గలయోషము నవిపూర్తిగా వెల్ల డించితిని, సార మేమనఁగా వీరి వాక్పారుష్యాదికమును బట్టి బంధువులేమి లోకు లేమి వీరిని మందలించు తలఁపుగలవారగుచున్నారు. త్రోవలేక వారిని వీరు మాకు మిత్రులుగ నపలాపించి తన్మూలమునఁ దమకు శత్రుత్వమును సాధింపఁ జూచుచున్నారు.

(కవికర్ణరసాయనమునుండి.)

క॥ కాకేమి తన్నుఁ దిట్టెనె? కోకిల తన్నేమి ధనము కోకొమ్మనెనే,
లోకము పగ యగు పరుసని, వాకునఁ జుట్టమగు మధురవాక్యము కలిమిన్.

మాశిష్యుల వికృతస్థితి పైపద్యమును జ్ఞప్తికిఁ దెచ్చుచున్నది. మొదటఁ దా నవలంబించిన పికత్వమే కాకత్వముగాఁ బరిణమించుచున్నది. దానిని వారింప నెవరితరము? ఇతరకారణములచే శత్రువులగువా రిట్టివట్టుల నేవేని యపకతవకలు తమ్మనుగూర్చి వ్రాసినచో నవి త్రోసివేయ నగును గాని యట్టిది లవమును లేనివారు శత్రువు లగుచుండఁగా వారించుట యెట్లు? ఈవిషయమును సమర్థింపఁదగు నంశములు పెక్కులున్నను దిఙ్మాత్రము సూచించి వదలితిమి. వీరికి గురుద్రోహ మనిన బెల్లమునుంగాదు. ఇది మాయెడలమాత్రమే యనుకొను చుంటి రేమో? అట్లు కాదు, సార్వత్రికము, దీనిని సూచించి వదలుచున్నారము.

“భగీరథశాస్త్రులుగారు, వీరు సత్తములు,...యీయన యింజరములో నున్నప్పుడు భారద్వాజఘట్టములోని విశేషములు తెలిసికొనుటకై వెంకటరామశాస్త్రిగా రాయన యొద్దకు వెళ్లినమాట సత్యమే”

ఇది కృష్ణకవివ్రాఁత, చదువుకొనుటకు వెళ్లెనన్నచోఁ బరువు దక్కువ యని యెంచి కాఁబోలు, “విశేషములు తెలిసికొనుట”కని వ్రాసి పావఫుబంది తోల మొదలిడినాఁడు, ఒకవిశేషము మాత్రమున్నది, కృష్ణకవివ్రాఁత నాఁగఁ జాలకున్నను వెంకటరామయ్య తానుగూడ నిందుఁ జేవ్రాలు జేయకుండుటచేఁ గొం డొక సంతసింప వలసి యున్నది, ఈగీరతవిమర్శన ప్రకరణమేమి, అట్టహాస మేమి, కృష్ణకవిగారి వ్రాలుమాత్రమే కలది యని చదువరు లెఱుఁగరే యు న్నారు, ఆయనయొద్దకు విశేషములు తెల్పుటకై వెళ్లినట్లు లిఖించినను లిఖింపఁ గలసాహసి సుఁడీ కృష్ణకవి, అతని కసత్యమువలన లవమును భీతి లేదు, ఈ యంశము శృంగభంగాదికము వలనఁ దెలిసికోవచ్చును. అతనికి దీటైనవాఁడు

చర్లచలపతి, అతఁడతని బావమఱఁది, అతనింగూర్చి వ్రాసినచో మాలేఖిని కెంతేని పనిగలుగఁగలదు, 'యతో వాచో నివర్తంతే' శ్లో॥ కథావిభులు... ఆశ్రియ సేయతః,, ప్రకృత మనునరామః, భాగీరథశాస్త్రులవారి యొద్దఁ జదివికొన్న సంగతిసుప్పికొన్నచో నావిద్యాభ్యసన కాలము ప్లవంగ సంవత్సరమగుటచేఁ దదనంతర భావియగు కీలక వత్సరములోనే వ్రాసికొన మొదలిడిన

ఉభయశాస్త్ర ప్రవీణత్వము,

ప్రతుకడు, ఇందునుగూర్చి గీగత ప్రథమభాగపీఠిక ౧౮ వ పుటలోఁ గొన్ని పంక్తులు చదువఁగోరెదను, దానిని ప్రతిశింప వలయునని భాగీరథశాస్త్రులవారి శిష్యత్వమును బృచ్ఛకత్వముగా మాకృష్ణునకవియపలాపింపఁ జూచ్చెను, తన బావమఱఁది యగు చర్లచలపతి పెద్ద పండితుఁడని లోకమునకుఁ దెలియనట్టి కృష్ణశాస్త్రి కొండొక యపలపించెను. ఆసోదెవలననితనికిఁ బ్రయోజన మెంత యున్నది."శృంగ భంగ" "సత్యసందేశముల" కవిత్వము తనది కాదని లోకము విశ్వసించుటయే దానికి ఫలము, ఎన్నియని చూపుదుము. ఇతఁడసత్యమునకుఁ బుట్టినిల్లు. భగవంతుఁడును, దజ్ఞులును, ఇందులకు సాక్షులు, ఆచలపతి వ్రాఁత కీతఁడిట్లు వ్యాఖ్యాన మొనర్చుచున్నాఁడు.

"వెంకటశాస్త్రిగారి బండారమెంతో కృష్ణకవి తేల్చెననియు, నాపిదపఁ దిరుపతిశాస్త్రి వెంకటరామశాస్త్రులుగార్ల సంగతి చూచుకోవచ్చుననియు నందు గల యర్థము యథార్థమని ముమ్మాటికి వారు విశ్వసింతురుగాక."

("రాను రప్పింపఁ బనిగాన రాదు మాకు")

అను నప్రస్తుత ప్రశంసా వాక్యము నెఱుఁగనిలోకులు దప్ప నీవృథారావము నెవ్వరు విశ్వసింతురో.

ఉ॥ వేదుల రామకృష్ణులఁటే? వెంకననంటె? జయించునంటె? యెం, దో? చరితంపుబండి సొగిఁ దోలెడిసాహసమందు; నింక నెం, దో? దుడు కంఠశాస్త్రి పయిఁ దోఁపక మిన్గనుటందు, నింక నెం, దో? తెలియంగరాద యది యొక్కటియే నథ తేల్పఁగా వలెఁ"

అది యటు లుండె,పాపము! ఆచలపతి *క్షమాపణ వ్రాసికొని నిర్దోషి యగుటకుఁ బ్రయత్నింపఁగా మరల నాతని నితఁడు దోషదూషితుని జేయఁజూచ్చెను జూచితిరా!

---

* క్షమాపణ, ఇది నింద్యగ్రామ్యమని వెం॥ రా॥ లతలఘ్నా. శ్లో॥ క్షమా

"చర్లవెంకటాచలపతి శాస్త్రి, యను నతఁడు నాకు బావమఱందియే, ... యితఁడు వ్రాసినట్లుగా వెం॥ శాస్త్రిగారి ప్రోత్సాహముచే నచ్చటి విద్యార్థులలో నెవ్వరో వ్రాసిరి"

వెంకటశాస్త్రిగారి ప్రోత్సాహ మఁటే? దానిపై నచటివిద్యార్థు లెవరో వ్రాసిరఁటే? ('పృష్ఠతాడనాద్దన్తభంగః') అన్నట్లిట్లు వ్రాయు నీతనిఁ దజ్జాలు మందలింప కుండుట కడు నయశస్కరము, తక్కిన యసత్యములును ప్రగల్భములును నటులుంతము, ఈవిషయము నేని ధ్రువపఱచుటకు నితఁడు సభలో మా యెదుటికి రాఁ గలఁడేమో మా చదువరు లడిగి తెలిసి కొందురు గాక యని హెచ్చరించుచున్నారము. అక్షమాపణ చలపతి పేరితో నితరులే వ్రాసినచో వారిని శిక్షింపఁ జేయుట యుక్తముకదా? నేఁడు చలపతిపేర నిట్లుసృష్టించినవారు మఱి యొకప్పుడు రామకృష్ణులపేరనే వేఱొకక్షమాపణను గాని, నోటునుగాని మఱి యొకటిగాని సృష్టింప వచ్చునుగదా? కావున నిట్టివట్టిల నౌదాసీన్య ముచితము కాదని కృష్ణకవికిఁ దెలుపుదురని చదువరులను మఱిమఱి హెచ్చరించుచున్నారము. ఇట్లే 'ముఖమస్తీతి వక్తవ్యముగాఁ గొంత సోది వెళ్లఁబెట్టెను, దానినెల్ల నూఁచకోఁతగా ఖండించినఁ బ్రయోజనము లేమి నింక విస్తరింప మైతిమి,

"అట్టియుత్తరములు మాయొద్దఁ గోటాన కోట్లు గలవు".

ఎట్టియుత్తరములు? గీరతములో, తి॥ వెం॥ కవులు ప్రచురించినట్టి యుత్తరములవంటివి, ఎన్నియున్నవి? కోటానకోట్లు? పదులుగావు, వందలుగావు, వేలునుంగావు, లక్షలునుగావు. కోట్లును గావు, ఇఁక నెన్ని? కోటానకోట్లు? అబద్ధమాడినను నింతబట్టబయలుగా నాడవలయును గాఁబోలు; పోలు? పోలు?కోటాన కోట్లగుఁగాక, అర్బుదములగుఁగాక, కృతఘ్నత్వము సుగుణమని వ్రాయు పెద్దమానిసు లెడదొరకుదురో? ఆయంశమును బోధింపనియుత్తరము లేమి పనిచేయును? లేదా, శిష్యత్వము నేని యాయుత్తరము లపలాపింపవలెను, ఈ రెంటికిని దక్కిన యంశముల నెన్నిటిని వానివలన సాధించినను బ్రకృతమున కవి లప

పణ్ణైకపదయోః పదయోః పతతి ప్రియే (రసగంగాధరము) ఇందులకుఁ బాఠ[illegible] చూడఁ జూఁపదగు, ఆయీనమర్థనపెల్లి "గుజినీపుస్తక" ములలోని పొరపాటుల వలన నైనట్లు వాపిడుచు మాశిష్యులను సభాస్థానమునకు రప్పించువా 'రిక్కా[illegible]ల మ్మ్రన లేకుండుట కడువిచాగ్యము అప్పుడుగదా నిగ్గుతేలును.

మును నుపయోగింపవని యేమి వేఱుగఁ జెప్పనక్కఱ లేదు, ప్రధానవిషయమును వదలికొని యప్రధానవిషయములకుఁ బాటుపడు వీరిప్రచారమువలన నీక్రిందిలోకోక్తి స్మృతికివచ్చుచున్నది.

"జగతి శిరశ్ఛేదనసమయమందునఁ దనకుండలమ్ముల యాన గొనెనసంగ"
(యామినీపూర్ణతిలక.)

వీరు ప్రచురించుసుత్తరముల స్వరూప మెక్కింత దని చూపి విమర్శించుట విస్తృతము కాక పోదు గాన దిఙ్మాత్ర మట్లొనరించుచున్నారము.

(కవితాపత్రికలోని యొక యుత్తరము నుండి.)

(1) "...రసికత్వలోపమునకు జడిసి మానముల బెంచి కవిత్వమున మూపరాక్రమమునకుగా నుంచితి మన్న నెవరు సహింతురు..."

ఇతరులు సహింపకుందురుగాక, దానికిఁ దగినఫలముం గూడఁ గాంతురుగాక, శిష్యపరమాణువులు సైఁత కుండుట తప్పగదా? అంత రుచింపనిచో లోలోఁ బరితపింపవలెఁ గాని.

"మీనమ్ముల్ పొలివెట్టి"

అని సత్సభలలో వెక్కిరింపు మని యేవివేకి బోధించును? పైఁగా నెవరో కొంటెతనముగా వ్రాసిన "రసికత్వలోపమునకు" ఇత్యాదియొకసక్కెపు మాటలను శిష్యులు ప్రచురించుట తప్పగా దని చెప్పవా రెవరు, ఇంతకు నిద్దానివలనఁ దమకృతఘ్నత యేమి నివర్తించినది.

(2) "మీ రింకను గొంతకాల మోపిక పెట్టిన లోకము మి మ్మాంధ్రకవిసార్వభౌము లని యభినందించును"

ఆవ్రాఁతకన్న నీవ్రాఁత యుక్త మన వచ్చును, ప్రసిద్ధులెల్లరు క్రమక్రమముగా గతించినపిదప వీరినే యట్లు గౌరవింపఁ దగ్గకాలము రావచ్చును "దాట్లేఁడు ... దొంగలు దోలుకొనిపోతే...గొడ్డు ...శ్రీమహాలక్ష్మి" యనుచుగదా, ఆభవిష్యత్సార్వభౌమత్వమునకు మొట్టమొదట వీరొనర్పవలసినప్రయత్నము గురుద్రోహమే యగునోటు? అందులకో యీపూనిక, బాగుబాగు? 1, 2, అంకెలు గుఱుతుగాఁ గల వాక్యములకు స్థానభూతమగు నుత్తరమెక్కటియే గాని,

అదివ్రాసినవారు మాత్ర మిరువురు, అందులో నొకరు ప్రాలుతుదను 'గారు' అని తగుల్చుకొన్నారు, అదికూడ మామీసముపలెనే యుండులకో తగుల్చుకొనిన ట్లూహించవలసినదే, ఇంతటితెల్వితేటలు గలవా రేమి వ్రాసినను వ్రాయుదురు, అట్టివారిపేరుల నిందేల ప్రచురింపవలెను. వలయువా రన్యత్రి చూడఁగల రని యుపేక్షించితిమి.

(3) "గిరతము నేతిబీరకాయగా భావించుకాలము రాకపోదు.

ఈవాక్యముగూడ, ఆ॥ "గారి" గారిదే, వీరభోగవసంతరాయఁడు పుట్టఁగలఁ డని చెప్పనట్టియన భవిష్యద్వృత్తాంతమును దెల్పి రామకృష్ణుల సౌహార్ద్ర పరామర్శించుచున్నట్లు వాక్యముల శైలి చెప్పుచున్నది, పరామర్శించువా రెంతో యాప్తులుగ నుండవలయును. కావున మా వెం॥ రా॥ లిట్టివారియుత్తరములను ప్రకటించుకొనుట స్వవచోవ్యాఘాత మని చెప్పక తప్పక వచ్చినది, మఱియు నింకెవరో మాకాప్తులుగా నుండువారే యొకసందర్భమున.

"పిచ్చిపుల్లయ్య"

మాల్ అని వెం॥ రా॥ లకు వ్రాసిరఁట? ఆవ్రాఁత యితరోద్దిష్టమైనను నయ్యది యెట్లో సోద ి ? నొకరికి సందర్భించునఁట? దానింబట్టి వీరికేమి ఫలము కల్గెనో కాని యాదనుకొంటి ంత వెల్లఁబెట్టిరి' ఆయీయనుపయోగ పరితాపమెల్ల నేసందర్భమునందల్లి లోనిది, కా ?ి మా 'పాశుపతమును, ఖండింపఁ బోవుటకు వ్రాయను పోద్ఘాతము వలసిన గ ్రమ్రము నుపయోగించుటకు వీలులేనియప్పుడు తా మింతకన్నఁ జేయ ర్థము, ఏకి క్యంతర ముండఁ బో దని యాసోదెకుఁ దాత్పర్య మనునది యావద ఎవరో "పి చ్చిపుల్లయ్యయో యేదియో వ్రాసెను, దానిని ఖండించుట యుక్తమా? యుక్త "పిచ్చిపుల్లయ్య" అనిరి గాన మేమును 'పిచ్చిపుల్లయ్య' అనియందుమనునది లు, లేదా విజ్ఞులకు నొకరు తెల్పవలసి యుండునా?, అదియటులుండె, వెం॥ రా॥ దమయజ్ఞతను నిరసించువారినెల్ల సేసంబంధములేకున్నను మాకు మిత్రులనుగా నపిలషించుచుఁ దమకు శత్రువులుగా భావించుచున్నా రని యింతకు ముందే ప్రసంగించి యుంటిమి, అందులకేఁక నొకయుత్తర ముదాహరింపఁబడుచున్నది.

"వెం॥ రా॥ కవులు మేము అశ్వమేధమున పద్యములు ప్రకటించితి మను దురభిప్రాయముతో కవితాపత్రిక వెనుకటివలె రు 1—0—0 కి పంప మనియు

పూర్తి వెలకు గాని పంప వీలు కాదనియు వ్రాయించిరి. ఇంతకన్న మమ్ము మీ రేవిధమున సాధింపఁగలరో..."

శేషాద్రిరమణులు (సోదరులు)

తమయకృత్యముకతమునఁ దమకవలని లాభమునుగూడ గణింపక తమమిత్రులు తమకు శత్రులగుచున్నా రనుసంశయమున కింతకన్న దృష్టాంత మేమి కావలయును? ఎవరో———

"భంగుమేదుత్తారులు"

తప్పనుబనులెల్లరుఁ దమయకృత్యమునఁ గేవగించుకొనువారే కద, 61 వ పుట 35 వ పంక్తిలోని చామర్తి జగ్గా రావు తమకెట్టిబంధుగుఁడు, అతనికిగీరతమునం దానక్తి యుండుటకుఁ గారణమేమి, పైఁగా నితఁడు, వెం॥ రాలకు, సహాధ్యాయి, బ్ర॥ శ్రీ॥ మధునాపంతుల సూరయ్యగారివద్ద వీరు మాగురువు గాళిదాసత్రయమువఱకో, అంతకొకింత తక్కువగనో చదివినవారలు, అట్టిచో నతఁడు గీరతమునభిలషించుట కర్థమేమి? అంతకన్న నెక్కుడుగ వారియాత్మబంధువు లేమి వ్రాయఁ గలరు, 64 వ పుటలోని15 వ పంక్తిలోని ఆకొండి సుబ్రహ్మణ్యముగా రెంతమర్యాద కలవారు, ఆయన మాశిష్యుని పెదతల్లికుమారుఁడగు బ్ర॥శ్రీ ఆకొండిరామమూర్తిగారికిఁ బినతండ్రి, అట్టివారెల్ల మాగీరత కావ్యము నేలయాదరింతురో?, 63వ పుట 24వ పంక్తిలోని, ఆకొండివెంకటశాస్త్రిగారు, దూరదేశస్థులు, మాయుభయులకును శాఖామాత్ర బంధువులే కాఁదగువారు, బాగుగవిచారించినచో శ్రీఆకొండి వ్యాసమూర్తిశాస్త్రులవారికి దూరపుజ్ఞాతులేని కాఁదగు వారు, వారినిబట్టి వెం॥ రా॥ లకే బాంధవ్య మెక్కుడనక తప్పదు, వారు మా 'గీరతము' నందేల ప్రేమ చూపవలయునో?, ఇట్టివారికెల్ల నేదో 'పక్షపాతిపదమునో' మూర్ఖపదమునో, నివేదించి తమమార్గమును దాము వదలక మాకుఁ బనిగల్పించు మాశిష్యుల నెవరు సన్మార్గమునకుఁ ద్రిప్పఁగలుగుదురో కదా, వీరెల్లరును మాయొద్దఁ బుస్తకములు వెలలేకుండ సంగ్రహించుట కల్లువ్రాయుచున్న వారలఁటి? ఆమాటకే యొప్పికొందము, తమవద్ద నట్టిలాభమును బొందువారుకూడఁ దమమార్గము నేల నిందింపవలెనో? సరము లేనినాలుక యిచ్చవచ్చినట్లుదిరుగును, అంతియ కాని ప్రాజ్ఞులగువారు మాలికి వినమెన్నఁడును వ్రాగరు, అందులో నొకపుస్తక మారకపచ్చునంతలోఁ గలుగు ఫలమెంతటిది, అదిగాక

వెం॥రా॥ ల, గీరతవిమర్శనమునకుఁ గృష్ణాపత్రిక చూడఁదగు.

'అప్రస్తుతమని "శుక్రమూలి పిండి" గాని రసవత్తరమైనది కూడఁ గాదుగదా, అట్టిపాడు కాగితపు చెత్తకట్ట కాసించి యేప్రాజ్ఞులుగాని తమ్మెను గర్హించి మమ్ము నర్హించుచున్నారని వ్రాయుట స్వవచో వ్యాఘాతము కాక మఱియేమి, దాని తత్త్వమిది. ఎవరుగాని పాపకార్యమునకు ననుమోదకులుగా నుండవెఱతురు, పుణ్యకార్యమునకో నిస్సంశయముగాఁ దోడ్పడుదురు, ఇందు లాభాలాభముల కించిత్కరములు, అదిగాక, స్వల్పలాభములతోఁ బనియేమి, వారలకు మహాలాభమొకటి కలదు, అది పుణ్యపాపసంపాదన రూపము, దేనిని గోరువారు దానికనుమోదకు లగుచుందురు.

శ్లో॥ కర్తా కారయితా చైవ ప్రేరక శ్చానుమోదకః,

ఇంతతో నీవిషయము ముగించి విషయాంతర ముపక్రమింతము. చదువరులారా! వీరి "కోకిలకాకము" మునకై యేము వ్రాసిన పద్యములకుఁ బరిమితియే లేదు. కాని నానాఁటికి వీరి గోలనుండి విరమింపవలెనని యూహాపొడముట
లను, సత్యమిదివఱకే ప్రాజ్ఞలోకమునకు విస్పష్టమయినట్లు వారి వారి లేఖల
మూలో మా మదికిఁ బూర్తిగా వచ్చుటవల్లను, చాలపద్యములను దిగవిడిచితిమి,
స్తోదె కి గాన్ని మచ్చుచూపుచున్నారము.

దనుకొంటి
లోనిది, కాగునే వికస్వరపికస్వర మంటివి, వారిదార్భటీ
వలసిన గ తాంతరంబగు నభమ్ము "గుభాలు గుభాల్ గుభాలు" మం
ర్థము, ఎవ్వగ విద్యుదుద్యదను ఉల్లసిలం గరుసానొ! సారెకుఁ
ఎవరో "సనో! పికధ్వని కపిధ్వనియై తలక్రిందు లాయనో!"
యుక్తపార్యంబది గున్నయంచుఁ దెలిపెఁ గాకీ పికత్వ, మ్మిదే
లు, ౦, బెకబెకనేర్పి తీయనృతవాక్త్వంబొ? బెపండిచ్చెనొ? నీ
భంభో వాహవిహార ఘోరవిపుల వ్యాహార బాహుళ్య ది
క్కుంభి శ్రీపతి ఘీంకృతుల్ వినియు మీ "కోకో" ధ్వనుల్ నిల్చునే.

మ॥ సభలో లేవడు బావకున్ గళము, తత్సాన్నంబు మానార్హమే
ప్రభవై లేచినవెంటనే తపులు దుర్వారం బవధ్వాన దూ
రభసం, బయ్యది నిల్వనీయదు సుమీ! ప్రాజ్ఞశ్రీవోనిష్ఠ సా
రభ సౌభాగ్య పరంపరాగ్రిమాణ మాత్రి స్వైర సంచారులన్,

XVII

క॥ కమ్మనఁగ శిరము, కుకవుల కమ్మనియను కొండమాని ''అకతియనఁ గౌ
టిల్యమ్మపరు గతి యగుఁగాదె, ద్దిమ్మరి కుకవితలదిమ్ము దింపుట తేలెఁగా.

కవిత్వపుఁ బోలికను నుదాహరించితిమే కాని పైపద్యములందు నూతనాంశము లెవ్వియు లేవు. మాశిష్యులను గృతఘ్నతాఘము నుండి తప్పింతమనియు, దానివలన నితరులట్టిత్రోవ తప్పని తెలిసికొందు రనియు, మే మీపనికిఁ బూనితిమి కాని క్రమముగా వారది బలపఱచుకొనుచుంటచే నింతవఱకు మాపరిశ్రమకు సార్థక్యమే కనుపట్టదు, వీరివిషయమున నింక నొక రహస్యము తెలిసికొన వలసి యున్నది, వీరికిఁ జెడ్డమంచిగను, మంచి చెడ్డగను గోచరించుచున్నట్టు మఱికొన్ని వీరి వ్రాఁతలు బోధించుచున్నవి, వీరికి వ్యాసకృతభారతము తప్పు, ధర్మరాజపాత్రుఁడు, దుర్యోధనాదులు పుణ్యాత్ములు, ఈ యంశము వీరుప్రచురించిన ''కౌరవ గౌరవము''లోఁ జూడఁదగు ఈ విపరీతజ్ఞానమే వీరు సర్వత్ర వినియోగింపఁదగువారు, దానిచేఁ గృతజ్ఞుఁడు మహాపాపాత్ముఁడుగను గృతఘ్నుఁడు మహాపుణ్యాత్ముఁడుగను గోచరింపక తప్పదు, వీరికీవిషయము ప్రకృతముగదు ముఖ్యము, కావున వీరు భారతమును వదలుకొనక తప్పదు. అది గురువును నిందించుట కొప్పదు.

(మహాభారతశాంతి పర్వమునుండి.)

భీష్మః॥ శ్లో॥ మాతా పితోర్ద్గురూణాంచ పూజా బహుమతా మమ,...గురుర్గరీయాన్ పితృతో మాతృతశ్చేతి మే మతిః, ఉభౌహిమాతా పితరౌ జన్మన్యేవోపయుజ్యతః,...ఆచార్యశిష్టా యాజాతి స్సాదివ్యా సాఽజరాఽమరా॥ శ్లో॥ విద్యాం శ్రుత్వా యే గురుం నాద్రియంతే, ప్రత్యాసన్నా మనసా కర్మణావా, తేషాం పాపం భ్రూణహత్యా విశిష్టం, నాఽన్యస్తేభ్యః పాపకృదస్తిలోకే,...శ్లో॥ మాతృతః పితృతశ్చైవ తస్మాత్పూజ్యతమో గురుః,...శ్లో॥ మిత్రద్రుహః కృతఘ్నస్య స్త్రీఘ్నస్య గురుఘాతినః, చతుర్ణాం స్వయమేతేషాం నిష్కృతిర్నానుశుశ్రుమ.

(విస్తరస్తు తత్రైవ ద్రష్టవ్యః)

గురుశిష్య ధర్మబోధకము లగు మఱికొన్ని శ్లోకములు 32, 80, 81, 82, 83, 84; పుటలయం దుదాహరింపఁబడి యున్నవి, ప్రకృతము మాశిష్యు లవలం

XVIII

బించినది గురుద్రోహయజ్ఞ దీక్ష, దానికి వ్యతిరేక మగుధర్మమును బోధించునది వ్యాసభారతము.

"భారతః పంచమో వేదః"

అని దానిని పూర్వ ప్రాజ్ఞులేమి నవీనవిజ్ఞులేమి శిరసావహింతురు గాక, ఇతరపంచమవేదములయం దభిరుచి నించి తిరుపతి వెంకటేశ్వరాది దేవగురు నిందల నొనరించు వీరి కాపంచమవేద మెట్లు ప్రమాణము కాఁగలదు, కావుననే వారిప్రవృత్తి కనుకూలముగా వేఱొక భారతమును మాశిష్యులు వ్రాసికొనఁ దలఁచిరి.

ఉ॥ వ్రాయఁగ వచ్చువ్యాసముని వర్యుఁడు వ్రాసినయట్టి భారతా, మ్నాయములోనియంశములు మాటిచికూరిచి వేఱొభారతా, మ్నాయము ... నమ్మరుగాక, పండితుల్" (ఆంధ్రభాషా పరిషత్పత్రికలోని కౌరవగౌరవము చూ.)

ఇంతకు మున్న "శుక్ర—మూతిపిందె', అని మాగీరతమునే వీరు దూషించినట్లు ప్రథమభాగపీఠికయందుఁ జూపితిమి, ఇప్పటికి వీరికి భారతముగూడ నట్టిదశకే వచ్చినది, ఇంతతో నేమయ్యె, ఇంకను వీరిచర్యలు వీరివ్రాఁతలు ముందు చూడ వలసి యున్నది, పండితులు నమ్మరఁటని కాని లేకున్నచోఁ దలక్రిందు సంగతులతో వీరు వేఱొకభారతము వ్రాయుదురంటని.

శ్లో॥ ఆపరితోషా ద్విదుషాం న సాధు మన్యే ప్రయోగవిజ్ఞానం,,

అని కాళిదాసంతమహాకవి వ్రాక్రుచ్చినది వీరికిఁ దృణప్రాయమే, ఏగ్రంథముగాని పండితులమెప్పునకును, అపండితుల త్రిప్పునకును, నాస్పదముగా నుండఁదగు. ఆయీయంశము ప్రథమభాగ పీఠికలోఁ గొండొక వివరించితిమి, ఇఁక నన్నచ్ఛిష్యావజ్ఞకమగు కృతఘ్న మతమున కనుకూలించు నొకవ్రాఁతయు దానికి మారకమగు నింకొకవ్రాఁతయు నుదాహరించుచున్నారము.

"ఈకాలమునం దొకరి నొకరు తిట్టుకొనుటయే కవిత్వ మైనది, ఆతిట్లే యామ్నాయము లైనవి, భారతామ్నాయముతోఁ దుల్యములఁటని, మూర్ఖులు వానినే యాసక్తితోఁ బఠించుచున్నారు.

ఇటువంటివారి ట్లే వ్రాయుట యుక్తము, ఇతఁడు లేశమును సహృదయుఁడు గాఁడనుట కాఘట్టనందలివే యీక్రిందిపంక్తు లుపోద్బలకములు.

XIX

“......ఈవాక్యములు కాదంబరిలోనివి,...ఇవ్విధమున సందర్భము లేనియుపమలయొక్కయు, శబ్దశ్లేషలయొక్కయు, జాబితాలు కొండవీటి చేంతాళ్లవలె ...సెప్పారు కాదంబర్యాదులు...”

కాదంబర్యాదులే నీరసగ్రంథము లని తలపోయు జ్ఞానలవదుర్విదగ్ధులకు మాగ్రంథములేల రుచింపవలెను? రుచింపనక్కఱలేదు. అది యటులుండె, సహృదయులిట్లు శ్లాఘించుచున్నారు.

(సుదర్శినీపత్రికనుండి,)

“నిరతమహాకావ్యములోఁగాని యిటీవల గుంటూరిసీమలోఁ గాని యొక్క పద్యమునకు, ఈచదువరి మున్నగువారియుపనిషదుపన్యాసములు తుదకు “అసావాదిత్యోబ్రహ్మ” చేయించుటకైనఁబనికిరావు, మెదడులో నేమాత్రపుగ్రహణపుసిర లున్నను, సమానబుద్ధి యున్నను, నిరతకావ్యము లోని శాంతింపు పర్వములో నొక్కపద్యముఁ జదివి భారతీముక్తిసౌధ మెక్క తరించఁగలరు, లేనిచో సన్నిపాతరోగికిఁ జక్కెరయుఁ జేదే, యెవ్వరేమి చేయఁగలరని.

వా రట్లు నిందించుటకు హేతు వేదో గాని వీ రిట్లభినందించుటకు హేతు విది, భారతము సకలసుకవిజనవినుత మేల యయ్యె, కేవలకవిత్వ ధర్మమును బట్టియా? కాదు, దీనింగూర్చి వ్రాసినచో నింతట నంతటఁ దేలదు, భారతమునఁ బ్రధానరసమేదియో, తెల్పుఁ డన నీనాఁ డెందఱో చేతులునలుపవలసినవారు కలరు, స్థూలదృష్టికి నందు వీరరస మేమో ముఖ్యమని తోఁచను వచ్చును, అది యట్టిదియే యగుచో దానికి నేతాదృశగౌరవము రాదు అందలి ప్రధానరసము శాంతము, ఈయంశమునకు,

“...భారతే శాంతిః, రామాయణే కరుణ, ఇతి, ఏవం రసాదిధ్వనయ షడ్విధాః॥

అను సాహిత్యకౌముదియు, మఱియు ధ్వన్యాలోకమును ప్రమాణములు, అట్లు కొన్నిపట్టుల వివాదప్రధానముగా స్థూలబుద్ధులకుఁ బొడకట్టినను, మాగీరతముకూడ శాంతరసప్రధాన మనుట నిర్వివాదము, కావుననే యిది ప్రాజ్ఞులను తికిం బాత్రమైనది. తదితరులు విద్వల్లోకమునకు సహజశత్రువులు.

(1) శ్లో॥ మూర్ఖాణాం పండితా ద్వేష్యాః” (భారతము.)

(2) శ్లో॥...బుధజన ఇవ గ్రామ్యసదసి, (కాళిదాసః)

ప్రకృత మనుసరింపుదము మాశిష్యులకు సన్మతప్రకృతగీరతమే కాక వ్యాసకృతభారతముగూడ గర్హ్య మగుచున్న దనునది వికృతాంశము, వీరి కెవరో కొంద ఱనుయాయులుగూడ నుండుట సహజమే, ఏమతమేని నొకరితో నుండుట యెవరును గని యెఱుఁగనది కాదుగదా? అది యటులుండె, వీరిమతమున దుర్యోధనుఁ డెట్టివాఁడు? కడు యోగ్యుఁడు.

మ॥ ... దుర్యోధనుఁ ...గలియంశమ్మునఁ బుట్టినాఁ డనుచు వక్కాణింపఁగాఁ జెల్లునే, (కౌరవగౌరవము)

ఇట్టినిషధయోగ్యుఁ డగుదుర్యోధనునితో వీ రొకప్రాటఁ దమమతమునఁ గేవలాపాత్రుఁ డగునొకని కభేదము చేసి ప్రకృతసందర్భమునందే కొంత నిందించి యున్నారు, దాని కర్థ మేమో? వీ రపాత్రుఁడనుకొనుచున్న మానిని నిషధయోగ్యుఁడు కావలసి వచ్చుచున్నదే? లేదా దుర్యోధనుఁ డపాత్రుఁడగును, విమర్శించుచో వీరితప్పుడు సాక్ష్యపు వ్రాఁతలెల్ల నింతటిసారము కలవియేగద, వీరికిఁ దామొనరించిన గురుద్రోహాపరాధమును సమర్థించుకొనుట కీతప్పుడుత్రోవ లావశ్యకము లగుచున్నవి, కాని మొట్టమొదట వీరిమత మెట్టిది? ప్రాచీనార్యసమ్మతమైనదియే, దానిని ఋజువుచేయుట యెట్లు?, ఇట్లు.

శ్రీశాంకర్యైనమః

(అసలుకు సరియైన నకలు)

చ॥ కులము ద్యజించి శాస్త్రములనుఁ బ్రతికూలత సంఘటించి య
న్యులధనముల్ హరించుటకు నూహలఁ జేయుచు పొట్టకూటి వి
ద్యలఁ గని నాస్తికత్వపుమ, తంబున సంచరణంబుఁ జేయు వా
రలదరిఁ జేరఁబోకుము ప, రాకున నైనను మూఢచిత్తమా. ౧

ఉ॥ యాచకపాళి కొకప్రాతృణ, మైన నొసంగక యిఁటిమూలలో
దాచి వృథాప్రయాసము లె, దఁగనఁ బోక ధనంబటన్నచో
గాచముతోడుతన్ సమముగాఁ గనుఁగొంటయె మేలు, చచ్చుచోఁ
బూచికపుల్లయైనఁ గొనిపోదువె చెప్పుము మూఢచిత్తమా. ౨

ఉ॥ విత్తము వెంట రాదుసుమి, వేదనతప్పదు మీ భవంబు పె
న్గత్తులబోనుమీ నిజము, గాఁ దలపోయుమి యిప్పుడున్న సం

XXI

వత్తు లిటులుండఁ బోవు సుమీ; పాపము నుండెదు సుమ్ము పైన నీ
చిత్తము చేతనైనటులఁ, జెప్పితి నించుక మూఢచిత్తమా.

ది 27-6--03 సం॥రం.

ఓలేటి వెంకటరామయ్య.

పైపద్యములు మాశిష్యుఁడు మాకడఁ జదువు మానుకొనఁ బోవు దినములలో రచించినవి, అందులకందుఁగల తేదీప్రమాణము ఆతేదీ శోభకృత్సం,. ఆషాఢ శుద్ధ తృతీయా శనివారమునకు సరిపడును, ఆసం॥ జ్యేష్ఠములో వెంకటశాస్త్రి యింటి యింజరములో నూతనగృహప్రవేశము, అంతవఱకితఁడు శ్రద్ధగాఁ జదువుచున్నవాఁడే, ఇందుల కాగృహప్రవేశమునకు వచ్చినవారెల్ల సాక్షులే, విద్యాభ్యాసారంభము శార్వరి సం॥ శ్రావణము, ఈమూఁడువత్సరములును, అప్రస్తుత ప్రశంసలో మూఁడుమాసములుగాఁ గృష్ణకవి యుపలపించెను, దానింగూర్చి యిందు ప్రస్తావించుటకన్నఁ బ్రశంసాఖండనముకుఁగా నేర్పడిన లోకాభిరామాయణములోనే ప్రసంగించుట యుక్తము, పైపద్యములకాగితము మాశిష్యునివ్రాలుంటయే కాక యతని స్వహస్తలిఖితాక్షరములు గూడఁగలది. కృష్ణకవి దీనినెట్లో యుపలపింపక మానఁడు, చర్లచలపతి క్షమాపణలేఖకన్న దీనియెక్కువయేమి.

"న సాహస మనారుహ్య నరో భద్రాణి పశ్యతి"

ఈకారికనతఁ డసత్యవిషయమునఁ జేయూఁతగా గ్రహించుచున్నాఁడు అది యటులుండె, ఆపద్యము లిప్పటియితని 'దేవగురు నిందాత్మకముగు మతమునకుఁ దోడ్పడవు' ఈమత మిటీవలకుక్షింభరిత్వ ప్రయుక్తమైన గురుదూషణను సమర్థించుకొనుట కవలంబించినదియే, దీనిపేరేమి? వివేకదారిద్ర్యము, అదియవలంబించినవారి కొకమతమేమి, యొకవ్రతమేమి, యొకతెన్నేమి.

"శ్లో॥...వివేకభ్రష్టానాం భవతి వినిపాత శ్శతవిధః"

అనుభర్తృహరి బుద్ధివిహీనుఁడా? శాంతం పాపం, ఇట్టివీరివ్రాఁతలనేల విమర్శింపవలెనని విమర్శించుమావంటి మూర్ఖులను.

"కొయ్యతోఁటకూరకును సిగ్గు లేదు, కొడవటికిని సిగ్గు లేదు"

అని చదువరులు విసిగికొందురని మేమెఱుఁగుదుము, కాని మాశిష్యవరముఖులిరువురలో రెండవవానినిసి లిఖియించు ననృతములకుఁ బారము లేక యుం

డుటంజేసి సత్యవ్రతశాస్త్రికిఁ దత్ఖండమునకు దిగక తప్పనివిధి యగుచున్నది, వేయేల, అతఁడు వ్రాఁత యని ప్రారంభించినది మొదలు నేఁటివఱకును బ్రచురించిన యక్షరములలో నేయొకటిరెండు నిలుచునో గాని తక్కినవెల్ల 'హు'ప్పని యూఁదిన నెగిరి పోయెడివే కదా? ప్రకృతవివాదవిషయ మటులుంతము. ఈకృష్ణకవి

"ఆభాష్యాంతమధీతం"

అని వ్రాసికొనియున్నాఁడు, ఈయొక్క మాట కీతఁడు స్వగ్రామమునుండి యేని తగినసాక్ష్యమును దెచ్చుకోఁ గలఁ డేమో చదువరులు ప్రశ్నింతురుగాక, కౌముది చెప్పినగురువెవరు? వ్యాఖ్యానములు చెప్పినగురువు లెవరు, భాష్యము చెప్పిన గురు వెవరు, అతనివ్రాఁతలో—

'వీరేశ్వరాత్'

అనియున్నది, వ్రికృతము యశః కాయుఁడగు నావీరేశ్వరుఁడు మాయిరువురకు నొకింతరో మఱికొంతరో శిష్యుఁడే, అతఁ డీతనిగురువులలో నొకరుఁడగు నారాయణశాస్త్రి గారికిని గురువు, ఆనారాయణశాస్త్రిగారికి భాష్యాంతమును జెప్పి యితనికిఁ జెప్పెనో, లేక యిరువురకును గల్పి చెప్పెనో, కాక యితనికిమాత్రమే రహస్యముగాఁ జెప్పెనో, ఈవిషయము నొకదానినేని శ్రద్ధ కలిగి తెలిసికొని యితనివ్రాఁతల తత్త్వమును లోకము గుఱితించుఁగాక, తుద కీవిషయమునకుఁ బ్రికృతము వీరింబట్టి మాకు శత్రుకోటిలో నొకరుగా నున్ననారాయణశాస్త్రిగారేని యంగీకరించినచోఁ జదువరులు విశ్వసింప వచ్చును, లేదా కృష్ణకవితండ్రిగారేని 'మాఅబ్బాయి రామడుగుల వీరయ్యశాస్త్రులవద్దఁ గాని వేఱొకరివద్దఁగాని భాష్యాంతము చదివికొనియె నని చెప్పినచో విశ్వసింప వచ్చును ఇతనితోఁ జేరుటచే మాశిష్యుడు వెంకటరామయ్యకూడ నసత్యతత్పరుఁడుగఁ దోఁచుచున్నాఁడే కాని వాస్తవమున కతఁ డట్టివాఁడు కాఁడు, వెంకటశాస్త్రిగారియొద్ద నీవెంతవఱకుఁ జదివితివి, ఎన్నాళ్లు చదివితివి, చెప్ప మని యడుగువారున్నచో నిప్పటికేని నిజము చెప్పియే తీరును, పైఁగా గురుత్వగోపన మొనర్చుటకుఁ బ్రకృతము చెప్పహేతువులను జెప్పఁడు, కృష్ణకవివెంటనుండుటచే నిట్టికర్మము తటస్థించిన దని యే చెప్పును, కృష్ణకవికి వెంకటశాస్త్రి గురుపరంపరలో వాఁడయ్యును బరిగణింపఁ దగినంత గురువు కాఁడు, కావున నతఁ డెవరినో పేర్కొనియెను, ఇతనికిఁగూడ వారే గురువులు గావలసి వచ్చినది, దానితో లోకము

లోఁ గలకల ముదయించినది, అది తుదకు వీరేశ్వరవేరు, లగుటకుఁ గారణ మై నది, దానివలన నింత మునిఁగినది, ఇది సంగ్రహము, ఎన్ని గ్రంథములేని దీనికే పెరుఁగుచున్నవి, ఎన్ని యసత్యములేని యిందులకే వినియోగించుచున్నారు, అసత్యము నుపేక్షించుట పాడి గాదని మేము పరిశ్రమ చేయుచున్నారము, ఆయా యీవిషయములు ముందుభాగములలో విస్తరించి యుండును గాన నిఁక ముగింప నెంచుచున్నారము. ఇందకూడకూడ నుదాహరించిన

'గురుగీత'

అనుద్రాఁతప్రతిని మాకు యాదృచ్ఛికముగా నొసంగిన బ్ర॥ శ్రీ॥ నైషధం భాస్కరరావుగారికి మా కృతజ్ఞతావందనముల నర్పించుచున్నారము, ఆయాగీరతభాగములు చదువునప్పుడు చదువరు లచ్చటచ్చట నుదాహరించిన యుత్తరరములయందలి విషయములను బరిశోధించుచోఁ గాఁకరపర్తికి సంబంధించినవాని నెక్కుడుశ్రద్ధతోఁ దిలకింపవలయు ననియు నందునను కృష్ణకవికి సంబంధించిన చేహబంధువు లవి మఱియును శ్రద్ధగాఁ దిలకింపవలయు ననియు, ఆయాయుత్తరముల కీతఁడు చెప్పుతప్పటర్థములను జాగరూకతతో విమర్శించినఁ దత్త్వముబోధపడఁగలదనియుం దెల్పుచున్నారము, ఇం దుదాహరింపకున్నను మా 'వేమవరాగ్రహారశతావధానపీఠికలో, 67 వ పుటలో నుదాహరించిన 'అణివిళ్ల సీతారామశాస్త్రులవారి యుత్తరమును జదివితిరేని కాఁకరపర్తిని బురస్కరించుకొని కల్పించి కృష్ణకవివ్రాయు తప్పుడువ్రాఁత లెట్టివో తెలియఁగల వని హెచ్చరించుచున్నారము, ఆగ్రామము పండితగ్రామ మగుటకుఁ గాని, అన్నదాననిరత మును ప్రతిష్ఠకుఁ గుదురగుటకుఁ గాని, మఱియేయితర యశస్సునకుఁ గాని మూలకందమాణివిళ్లవారు, అందులో నీసీతారామశాస్త్రులవారు సర్వవిధములఁ బూర్వులను బోలినవారు, అట్టియోగ్యునకు మాయెడల నెట్టిగౌరవప్రపత్తియో, ఆయుత్తరము చెప్పును, ఈకృష్ణకవికిని, ఆయనఘునకును గలతారతమ్యము సర్వబంధుజనవిదితము. ఇతఁ డేయయుక్తపువ్రాఁత వ్రాసి యేమి చేయఁగలఁడు కాని, ఆయావరస్పరసందర్భము లెఱుఁగని దూరస్థులకొఱకై తత్త్వనిర్ణయమునకుఁ గొంత సామగ్రి చూపవలయును, గాన దిఙ్మాత్రప్రదర్శనమునకై యీచిన్నిపొత్తములును, జిన్నిపీఠికలును మేము ప్రకటించుచుంటిమి, సత్యముకొఱకుఁ బరిశ్రమ చేయుట ప్రాజ్ఞలోక సమ్మతముగదా?

శ్లో॥ త్యాగాయ సంభృతార్థానాం, సత్యాయమితభాషిణాం, యశసే విజిగీషూణాం, ప్రజాయై గృహమేధినామ్.

(ఇతి కాళిదాసః)

ఓమ్, సత్యం తపః, నాఽనృతం వదేత్.

ఇట్లు

తిరుపతి వేంకటేశ్వరులు.

శుద్ధాశుద్ధపత్రిక.

పుట.		పంక్తి.		తప్పు.		ఒప్పు.
4	—	3	—	దుగా	—	దుర్గా
7	—	2	—	బాఁప	—	బాప
7	—	25	—	బీట్టు	—	బిట్టు
12	—	25	—	దగ	—	గద
14	—	19	—	ధీర్ఘా	—	దీర్ఘా
30	—	1	—	గుభక్తిఁ	—	గురుభక్తిఁ
31	—	15	—	శ్లో దివం	—	శ్లో॥ దివం
33	—	20	—	సాఁకు	—	సాకు
45	—	23	—	పగుట	—	పగుటనె
45	—	28	—	మెత్రి	—	మైత్రి
52	—	15	—	యుండి	—	యుండి
56	—	8	—	వ్యంముత్ర	—	వ్యముత్ర
56	—	17	—	రిష్టంత్వ	—	రిశిష్టత్వ
75	—	10	—	స్లైడిఁసం	—	స్లైడియం
84	—	16	—	అవరశి	—	అవరశ్మి

స్థూలదృష్టిచే దిద్దిన వీనివలన వీని సజాతీయములను గూడ దిద్దికొనఁ గోరుచున్నారము.

శ్రీమత్పరదేవతాయైనమః.

గీరతము, గురుదక్షిణ.

(రెండవభాగము)

(1) ఆశీర్వచనపర్వము.

క॥ కౌత్సుఁడు గురుదక్షిణ యిడ, నుత్సాహం బెంతయేనియును జూపఁగ "నో
వత్సా! వలదనియె శ్రీగురు, వత్సలు వరతంతుమౌనివరుఁ బ్రణుతింతున్ ౧

ఉ॥ తప్పక వైకొనంగఁ దగు దక్షిణ దేవర యంచు వేఁడు నే
తప్పగ నెంచి శిష్యపయిఁ దాఁగను లెత్తఁగఁ జేసి "సొమ్ము తె
మ్మిప్పుడ కొన్నికోటు"లని యేగురుఁ డానతివెట్టెఁ దత్కథన్
జెప్పిన కాళిదాసకవిశేఖరుఁ డెల్లజగమ్ము నేలుతన్. ౨

తే॥ గీ॥ అంతముకోఁపి నంత దయార్ద్రచిత్తు
నంత నిస్పృహు నంతధనైకలుబ్ధు
శాంతు సంతోషవంతుఁగా నలుపుకౌత్సు
చరిత దురితాపహము సర్వసమ్మతంబు 3

క॥ గురుశిష్యధర్మముల నెఱుఁగరు పల్వురు పెద్దలిపుడు కలికాలవశుల్,
తిరుపతి శాస్త్రివారల, కొఱకుఁ జూమీ గీరతాఖ్యగురుఁ డేర్పడియెన్॥ ౪

క॥ గురుదక్షిణనూటార్లు *శి, వరామకవి నాకు నిడఁగ వచ్చినశంకెన్,
బరమానందమునం గెడి, గురుదక్షిణ చూచె "కాకకోకిలము"నఖా.॥ ౫

(బెజవాడ శతావధాన పీఠికనుండి.)

*......అట్టిబహుమతిని నవధానిగారు (శివరామశాస్త్రి) తమకుంగల గురు
భక్తిం బ్రకటించుచు బ్ర॥ వేంకటేశ్వరశాస్త్రిలగారి కొసంగిరి కాని వారు నీఘ

క॥ *కోకిలకాకముఁ గంటివె, యేకళగా నున్నదో యిం కో? యని నగరే
కోకిలకుఁ గాకియెడ గురు, తాకల్పన మెట్లుకుదురఁదగునో యకటా. ౬

సీ॥ తాను నాయొద్ద వృథాగ శుశ్రూష చేసెనె కాని విద్దె చెప్పనఁటె? నేను
విద్దె చెప్పుటకేమి కొద్దిగా నైనను జ్ఞానంబు గలవాఁడ గానఁటేను
పొరబాటుచే నాదుదరణ మంటెనె కాని తా నంతమున్నె విద్వాంసుడంటె?
పొట్టకై తిరుగు టెప్పుడు నాదుపనియంట! యక్రుతమ్ము వన రవంతయైన
తే॥గీ॥ విద్దె చెప్పనె లేదంట! వినిగిపోయె,నఁట! చెప్పినముక్కైన నంతమంచి
ముక్క గాదంట! చప్పనిముక్క యంటె?, పదపఁదియ్యనిముక్కలు చదివెనంట

సీ॥ పనితనం బరిగినవై నేను మూర్ఖుఁడ నని తాఁ దెలిసెనంట! యంతమీఁద
భంగపడితిఁగదా! భగవంతుఁడా యంచుఁ జింతించి చనెనంట! యంతలోన
సంతంబు బుఱుఁవంట! జాతి సులభమైన విద్దె యబ్బినదంట! వీను లలరఁ
గవిత చెప్పెడినేర్పు కలిగి రసాలంబు నాశ్రయించిన దంట! యకట! కంచి
తే॥గీ॥ గరుడ సేవయె కాని నాకాళ్లఁబడిన ,ఫలము లేదంట! యెందుకో తెలియదిట్టి
పాడు వ్రాఁతలు, విన్నవార్జోడుమంక ,దృష్టి నిగిడింతురనియేనిఁ దెలియఁబడదొ

క్రియ నాకు వేయిన్నూటవదారులని గ్రహింపరయిరి......

ఇట్లు, గొల్లపూడి లక్ష్మణశాస్త్రి.
బెజవాడ, సి- యం- యస్- హైస్కూలు ప్రధానాంధ్రోపాధ్యాయుఁడు.

☞ ఈక్రిందిపద్యములను గడుశ్రద్ధగా మదికెక్కించుకోవలయును

(నవంబరు 1910 వ సం॥ కవితాపత్రికనుండి.)

* కోకిలకాకము

గీ॥ బలిసినకు మఱంది; కృష్ణునిబావ జెట్టి,యు నగు భీమునకోడి సుయో
ధనుండు, ధైర్యమునుగోలుపోయి యెద్దానడాఁగి, నాఁడో యదియెుండు ద్వైపాయన
హ్రదంబు. 1. గీ॥ ఆమడుపుచెంత నీరసంబైన చింత,కొమ్మపైఁ గూర్చియుఁ గు
లాయమ్మొకఁడు, గట్టుకొని యందుఁ బలుగాకి కాకియొకటి, లాఁతికవులోక
కొన్ని గొల్వఁగవసించు 2 క॥ కాకవులుఁవాఁడు నాఁడును,నీకంఠస్వరమువర్ణనీ

తే॥గీ॥ ధనికుల గృహమ్ములఁట! యేను గునికి పాటు,
లచటఁబడుచుండునఁట! ద్వారమందుఁ దాను
భక్తితో నప్పుడునుగూడఁ బాయకే యు
నరుచునఁట! సేవ, ఫలము సున్నయఁట! తుదకు. ౯

సీ॥ తనసిరికోర్వక తప్పులు తనకబ్బములను బట్టెదనంట! యెలమి నొకట
నెట్టులేనియునన్ను నీవు దేశికునిగాఁ జెప్పికొమ్మంచు యాచించితినఁట!
తాను గోకిలమాటఁ దప్పంట! కాకినౌనను గురుగాఁ జెప్పికొనెదునెడల
నయినను జెప్పుట కంగీకరించెనంటామీఁద లోకులీయంశము విని
తే॥గీ॥ "కాకమఁట! తాను గురువఁట! కోకిలకఁట!,
యిందులకుఁ గోకలమొకింత యేని సిగ్గు
లేక యెటు చెప్పికొనియె సుశ్లోకులకడ,
నంచు నచ్చెరువడి రంట! యనఘులెల్ల ౧౦

యాంబని త,న్నెకొని యాడఁగ నదిసిజ;మేక దెరియనితలఁచి వాయసేశ్వరుఁ డెగ యుక్తె. గీ॥ క్రమముగా గర్వమధికముగాఁగ గాయ,కోత్తముఁడ నేనటంచు నూరూరఁదిరుగు,కాకి పలుగాకిమూఁకలఁగలసిమెలసి, కడకు గాయకబిరుదమ్ము గట్టుకొనియె 4 సీ॥ ఒకసారిపొగరెక్కి శుకశారికాదులఁ గయ్యంబునకుఁబిల్చుఁ గాలుద్రివ్వినొకమాఱు కాకవిపక్రకరంబు తనతీరువినుతింపమత్తిల్లు విఱ్ఱవీఁగి,యొక వేళ వెడఁగుబాలకులుగాలికిముప్పఁ గట్టమిన్నలుముట్టుగంతువైచి,యొకనాఁడు తనపాటలకుమెచ్చు పక్షులఁ జేరి "కా" యని హాయి నోరుదెఱచి గీ॥ వేఱొక ప్పుడు తనరూపవిభవమెల్ల, వారుఁ గనుఁగొని యచ్చెరుపాటునొందఁ,దలఁచి పట పట ఱెక్కలుదులుపుకొనుచు నొక్క యెండిన చెట్టుపైనెక్కినిక్కు. 5 క॥ ఏక డకునేగినప్పుడో,రాకొమరుల సౌధశేఖరంబుల వ్రాలుం,గాక వికటంబుగా మన కాకేశ్వరుఁడంతమాత్ర గరుడుండగునే? 6 చ॥ కొలఁది యెఱుంగలేని యెల కోయిల యొక్కఁడువాయసేశ్వరు, న్వలఁతియకాఁదలంచి తనవారలఁ జీరికిఁగో క ముద్దుగాఁ, బలుకునదయ్యు గానమునఁ బాండితినెక్కుడు సంగ్రహింపఁగాఁ, దలఁపునఁ జేసి వాయన పదంబున కేగె ముదంబు పెంపునన్. 7 ఉ॥ జ్ఞానము లేని వాయసుఁడుగాయకుఁడంచుఁ దలంచివానితో, గానము నభ్యసింపఁగఁ బికం బనభిజ్ఞత నేగుదేరఁగాఁ,దానునుగాయకుండనని తత్త్వము మార్పడఁజేసి ధానికిం

క॥ అచ్చెరువిటఁ జెందెడి,యీ సచ్చరితులు! మీరుఁగూడ జగమునఁ గలరే!
పొచ్చెము లేక వచింపుఁడు, చచ్చెనె? మీ యెడలఁ గూడ జ్ఞానలవంబుల్ ౧౧

క॥ గురువుల్ "గురువని" చెప్పిన, దురితమ్ము సహింపరొట్టు! దురాగ్గముగాఁ
బరికింతిరే మీరలు, సరిగా వచియింపుఁ డయ్య! సజ్జనులారా ౧౨

క॥ క్షమియింపుఁడు మీరును లో,కమునం దున్నారటంచుఁ గాంచనుజుం డో
యమలాత్ములార! యీయాయ, క్రమపుఁ బ్రాఁతలకుఁ జేయి కదలుట యెట్లో ౧౩

గానము సెప్ప సిద్ధపడెఁ గాకము లోకమువారు నవ్వఁగన్ 8 క॥ లోకోత్తరమగు గానము, కోకిలడింభకము చదువుకొన వచ్చుటనెం, తో కుతుకుచు మన్నించెను, గాకి గుణంబెవ్వఁడేని కాఁదనగలఁడే 9 గీ॥ దినదినము మేఁతకై దేశదేశములకుఁ, జనుచుఁ గలవారి ముంగిళ్ళఁ గునికిపాట్లు, పడుచునుండిన విధువక భక్తితోడఁ, గొలుచుఁ గోయిలవిద్దెపైఁ గలుగు పేర్మి" 10 ఉ॥ గొప్పకు నెందుఁబోయినను గోయిలఁ దోకొని పోవుఁగాని దా, నెప్పుడుఁ బొట్టకూటికొఱకే తిరుగాడుచునుంట నేమియున్, జెప్పదు కాకి కోయిలకుఁ, జెల్లియొకప్పుడు సెప్పఁ జూచినన్, జప్పని కూఁతదక్క సరసంబగు పల్కఁ దైన రాదుగా. 12 గీ॥ ఎన్నఁటికినైనఁ జెవులకు నింపునింపు, నొక్కపలుకేని తెలువదాకొని యటంచుఁ, గోకిలము పుట్టెఁడానతోఁ గొలిచెఁగాని, యెప్పటికి దాని కోర్కె యీడేరదయ్యె 13 క॥ ఎఱుఁగదు పికపోతము దన, గురువునకుం గలుగు విద్య కొలఁదిఁ బసితనం, బరిగిన పిఱుందనే య,త్తెఱఁగంతయు దాని కొయ్యఁ దెలియఁగనయ్యెన్ 14 గీ॥ కాకివైఖరి మనమెఱుంగనిది కాదు, కాకి గానము క్రొత్తదిగాదు మనకు, గండుఁగోయిలపిల్ల యకాలమందుఁ, బసితనంబాటఁ దెలియక భంగపడియె. 15 గీ॥ చాలఁ గాలంబు విసిగి వేసారి తుదకుఁ, గాకవికి గాణతన మెట్లు గలుగు ననుచుఁ, దెల్లమగుటయు మివులఁ జింతిల్లి పికము. కాకమును వీడి తనవారిఁ గలసి చెలఁగు 16 గీ॥ అంతఁ గోయిలపిల్ల వసంతకాల, మవతరింపరసాలము నధివసించి, సరసులెల్లరు మెచ్చ స్వజాతి సులభ, మయిన గానంబు కర్ణపేయంబు సేయు 17 ఉ॥ కోయిలపిల్ల మేలుతనకున్ లభియింపకయుంటఁ జేసి య,త్త్యాయత మానసూయ హృదయంబుఁ గలంప నహర్నిశంబు న, వ్వాయసమూర్తి భూమిఁ గలవారికిఁ గోయిలపాటఁ జేఁదుగాఁ, జేయు తలంపునం జెవులు చిల్లులు, వోవఁగ గూయు నీగతిన్, 18 గీ॥ విబుధవరులార! కోయిలపిల్లపాట, కర్ణపరుషంబు; మున్నునాకడనె విద్య, నేర్చెఁ; దీని కొకింతయు నేరుపు; కల,కంఠములు

సీ॥ నాకంఠరవము వర్ణన చేయుమీరెల్లఁ గాకవులంట! యక్కట తన నాకు
గర్వం బెదిగెనంట! కాలికి మువ్వంట! గట్టినారఁట! పలుగాకినంట!
పటుతరంబుగ నేను బటుపటు టెక్కులు దులుపుకొంచు సంచరింతునఁట! యకట!,
తాను నాయొద్ద విద్యను నేర్చుకో రాఁగ మన్నించి చెప్పినమ్మంచితనము
తే॥గీ॥ గూడఁ గూడనిపని యంటని, గొప్పకంట!
తన్నునే వెంటఁ దోకొని తరలుటెల్ల
నంతియేకాని చెప్పలేదంట! ముక్కు,
యొక్కఁ డున్నాఁడో భగవంతుఁ డెందు లేఁడో!, ౧౪

క॥ ఓరా! భగవంతుఁడ! నీ, నేరుపు మెచ్చంగ వచ్చు నేఁటికి సృష్టి
ప్రారంభ మాది యిప్పటి, కీరీతి మహాత్ము జగతి కిచ్చిన కతనన్ ౧౫

గౌరవార్హముల్ "కావు కావు" 19. గీ॥ చాలఁగాలమునుండి ముచ్చటగఁ బాడు, కాకములసొమ్ము గానము; గాని మొన్న, మొన్న నాయొద్ద నేరుచుకొన్న పికము, కలరవమ్ములు మధురముల్ "కావు కావు" 20 గీ॥ కాకియోర్వఁగలేక యిక్కరణి నెపుడు "కావుకా"వని కూయునకాని ధరణి, నెఱుఁగరొకో కలకంఠము నెల్లవారు, వినరొకో? దానిగానము వీనులార. 21 క॥ కాకము దనకొకగురువని, యేకోయిల నెప్పనైన నేమి యనూయం, జేకొనిపికముం గాకం, బేకరణిని నిందలాడ నేతలపోయున్ 22 గీ॥ కాకి యొకనాఁడు కోయిలకడకువచ్చి, యోర! పికపోత! నీగర్వమధికమయ్యె, తొల్లి గానంబునెల్ల నాతోడఁ జదివి, కృతమెఱుంగవు నీకింత కేరడంబె?. 23 క॥ అంచు నించుక నంబుకఁ, జంచువుఁ గదలించి వాయసము దన్నున్ యా, చించిన నుజ్జ్వలికముఁ బ్రచురించెదనని కోకిలమ్ము రేపున్ మాపున్ ఉ॥ తేఁకువ గల్గుసాఁకు పరదేశములం జరియించువాఁ డతి, శ్లోకుఁడు వేఁపపండ్లు దిని చొక్కుఁడు కాకవిసార్వభౌముఁడే, నాకు గురుండు నమ్ముఁ డనినన్ మన కోకిలపాక; మేలొకో, లోకమువారు నమ్మరది లోపము కాదుగ వాగ్బుద్ధికిన్. 25 ఉ॥ కాకము గాయకుండఁట? పికంబునకుం గురువంట? తన్ను, శ్లోకులలోన వాఁ డనని లోపము కోయిలపిల్లదంట? తా, నేకడు ధర్మవర్తియఁట? యిద్ధగుణుండఁట? వింటిరయ్య! యీ, సాఁకుల టంచుఁ జెప్పకొన సాగిరి లోకులు వింతవింతగన్. 26 క॥ కోయిలకుం గురుఁడను నే, నేయని యెప్పుడును జాటు నెల్లెడలం గా, నీయేదును బాటింపమిఁ, బాయనిరోసముకఁ గలఁతవడు వాయసుఁడున్. 27 క॥ ఈయున్న తఱిని

క॥ మంతనపు సంగతుల నలు,సంతయుఁ దూచాలు తప్ప కంతయు నేను
స్వాంతుం డెఱుంగు నాథగ, వంతుం డున్నయెడఁ దెలియవలయు న్నిజముల్
క॥ ఎంతో నీచ మగు తటా,కాంతరమున నేన్గుపాద మల్లనఁ గొనుదు
శ్చింతము మొసలి నెఱుఁగుభగ, వంతుం డున్నయెడఁ దెలియవలయు న్నిజముల్

గండుం, గోయిల కాకమున నుంగుఁగొంగం గని యెం,దోయొత్తిలిన గెనఁట, యు
ది,యేయొక రంధ్రముగ విగ్రహింపఁగఁదొడఁగెఁ. 28 ఉ॥ కోకిలమట్లు కయ్యము
నకు న్మది గొల్వదు ముద్దులొలగ్రఁగా,వాకొనియెల్లలోకులను వశ్యులఁ జేసిన దయ్యు
నెప్పుడో,కాకము నెద్దనొకగ్రపరి గానము నేర్వఁగఁ బోయియుండుటఁ, గాకికిఁ
గోకిలమ్మునకుఁ గయ్యము తియ్యము గాక యుండుటన్. 29 క॥ అదికారణమ్ము
గాఁ ద,న్నెదురఁగ లే దని తలంచెనేమో? కాకం,బాదిగ పికకూజితమ్ముల,వెదకివె
దకి చూవసాగె వెత్తిదొసంగుల్. 30 చ॥ ఎఱుఁగదుగాక కాక మొకయుం
చుకయేనియు నాత్మశక్తి; వా,దెఱవ నపస్వరంబులుగదే? తనకుం బొడసూపు!
గాయకో, త్తరకలకంఠనాదమునఁ దానును దప్పులు వట్టఁజూచినఁ,గరుసగు నే
వికస్వర పికస్వరమెవ్వరికేని యంతలోన్. 31 క॥ కాక మొకవక్త కోయిల,
మూకంబని మదిఁ దలంచు మొఱకులఁ దెలుపన్,లోకోత్తర మగుఫణితిని, కోకోయని
కూయసాగెఁ గోకిలమంతన్. 32 ఉ॥ చేసెడుచేఁత యుత్తములచిత్తమును
త్తలపెట్టుచుండుటం, గూసెడుకూఁత కర్ణములకుం బరుసంబుగఁ దాఁకుచుండుటన్
వానియు వన్నెయుం గలుగువారలు ''హుం''ష నిపాఱఁదోలినన్, నాసరివారు లేర
నియె నమ్మ్రను వాయసుఁడేమి సెప్పదున్. 33 క॥ కొంగొంగురనుచుఁ గూ
సెడు, కొంగను ముంగిళుల మెలఁగు కొంచెపుఁగాకిన్,బంగారు పంజరమ్మున
సింగారింపఁగ నెవఁడు చిత్తముఁ గొలుపున్ 34

(కోకిలకాకము)

తెలిసిన తాను గానమును దెల్పిన దేయగుచోఁ,
గొలువకయున్న దోసమది కోయిలపిల్లదె కా,
తలఁపఁగ రానికూఁతలను దత్త్వమెఱుంగక కో,
కిలమును దాటి వాయసము కీర్తిఁ జెందునొకో? 35

శ్రీపీఠికాపుర సంస్థానవిద్వాంసులు, వేంకటరామకృష్ణకవులు.

క॥ ఇంతి ద్రుపదాత్మజాత సభాంతరమున దుస్ససేను నవమానంపుం
గంతులకుఁ బాఁపఁగల భగ, వంతుం డున్నయెడఁ దెలియవలయు న్నిజముల్

క॥ భ్రాంతిన్ బ్రాజఁగుపులుద, స్వాంతుని లో డాఁచుదొంగవాని నసురదు,
శ్చింతుని గనుఁగొనునాభగ, వంతుం డున్నయెడఁ దెలియవలయు న్నిజముల్

క॥ ఇంతి జగన్మోహిని దా, సంతర్పణఁ జేయ సురలసందున నరి య
ల్లంత నిఱుకుటెఁ జెఁగిన భగ, వంతుండున్నయెడఁ దెలియవలయున్నిజముల్

క॥ సంతమసములోన నుద, న్వాంతునిలో నుండుకొండ ప్రక్క జరుగు వృ
త్తాంతమ్ము నెఱుఁగు నాభగ, వంతుండున్నయెడఁ దెలియవలయు న్నిజముల్

క॥ ఓయీ తిరుపతి శాస్త్రీ!, నాయీ శిష్యుండు కాకి నామము నాకున్
వేయాఱు లిచ్చుటకు బదు, లాయుర్భాగ్యములు గోరి యర్పణఁ జేసెన్. ౨౨

ఉ॥ ఏనును నీవు నిక్కపుఁ గవీంద్రులమే యగు టొప్పునేని దు
ర్జ్ఞాని మదీయశిష్యు నపరాధ మ దెంతటి దైన నేమి య
జ్ఞానకృతంబుగాఁ దలఁచి కాచి నిను న్నను నద్యశఃపరా
ధీనులఁ జేయుఁగాతఁ బరదేవత శిష్యుఁ జిరాయుఁ జేయుచున్. ౨౩

మ॥ మనలన్ దిట్టినఁదిట్టుఁ గాక తగ నస్మచ్ఛిష్యుఁడో నీతనిన్
ధనధాన్యాదిక మాయువున్ సిరియు విద్యాబుద్ధులన్ గూర్చి వృ
ద్ధిని నందించెడుఁ గాత మాత గురుభక్తిన్ వచ్చుజన్మానకే
ననుసంధించుతఁ గీర్తియుంగలుగుఁ గాకా నాఁడె యవార్వరిగన్. ౨౪

మ॥ కలుగున్ గావుత సూర్యరాడ్విభునకున్ గళ్యాణపారంపరల్
దెలియుంగావుత మేరికన్నఁ గవులే దేవాంశసంభూతు లం
చిల నీకేఁ డొనరించు పుణ్యములె మాయీశిష్యదుర్దోషపుం
గలికాలంపుఁ బ్రవర్తనం బుడిపి పైఁ గాపాడి రక్షించుతన్ ౨౫

సీ॥ మొదలంట నడఁగంటి మూలమూలలనుండు వేదశాస్త్రమ్ములు వెలికి వచ్చె
మనకు దిక్కెవ్వరో యని కుందు నాంధ్రకవులకవిత్వము నేఁడు వెలికి వచ్చె
నెందుకు సృష్టించె నీమమ్ము నని బిట్టవందురు ననదలవంత లడఁగె
నెట్లునిల్చెడినొకో యీపాఠశాల లిమ్మల నన్నశాల లుజ్జ్వలత కెక్క

తే॥ గీ॥ నెవని కతమున నట్టిమనీషిపాద, రేణుపావితసత్సభాశ్రీవిశాఖుఁ
డార్యసూర్యరాయేంద్రుఁడనర్ఘసుకృత, మగునుగాక మాశిష్యుని కంగరక్ష.

కం॥ ఇఁక నీయవస్థ వినుమా!, బకసైంతివి నీవు; నిన్నుఁ బకపక నెపుడో
పికపోతము పొగరున నెం, దుకొ నవ్వినదంట! యెఱుఁగుదువె యదినఖుఁడా.

కం॥ అదియే కారణ మఁట? నీ, మది గలఁగుట కక్రతము నమచ్చరమునఁ ద
మ్మెదిరింప రండటంచుఁ, గదనమునకుఁ బిల్చితంట! కంటివె యిదియుఁ.

కం॥ ఎదిరించెడి నేర్పది యు, న్నది యఁట! చదువబ్బకున్న నదియే పోయెఁ
గదనము గురుతోఁ జేయఁ ద, గదు పొమ్మని మానెనంట! కంటివె సఖుఁడా!.

కం॥ ఎంతటి తెల్వియొ చూఢుమ!, యంతే వాసిత్వ మాతఁ డంతో యింతో
యెంతో నా కొనరించెను, జింతింపఁగ నేల నిన్నుఁ జెనఁకుట కనఘా. 30

కం॥ గాంగేయు నెఱుఁగఁడో? పా, ర్థుం గనఁడో? భారతమున; దొంగప్రసంగం
బుం గనలేరే లోకులు, "మంగలి మాధ్యస్థ్య" మనుచు మది నెంచెనొకో!.

కం॥ నందియ మందెను నరియే, పందవలెఁ బదరుపట్ల భయ మది లేదో!
యెందుల కీవ్యాస మ్మది, పందతనము తెలుప దాకొఁ బాలున కేనిఁ. 32

కం॥ భారతమున నున్నదొ యిది, గీరతమునయందుఁ గలదొ కేవలముగ ని
చ్ఛారతి వ్రాసినదే కద!, మోఱకు లనరొకొ? వినిన బుధవరులెల్లఁ. 33

కం॥ అన్యాపదేశ మన ని, ట్లన్యాయపు వ్రాఁత యగునె యకటా? విద్యా
శూన్యులకుఁ దెల్వి, ధీర, మ్మన్యులకుఁ మంచి చెడ్డ మహిలోఁ గలదే. 34

కం॥ ఎవఁ డేడ్చెఁ దన్ను, శిష్యుఁడ "నవుదును నే., నని వచింపు మని లేదని బొం
కు విధము దీనికి నెంతో, నవిశేషము గాక యున్నె జడుఁ డెఱుఁగు నెటుల్

చ॥ "చదివితి నిక్రమే గురుఁడు చప్పనికూఁతలు నెప్పినాఁడు నే
నదివఱకే కళావిదుఁడ" నంచు వచించి పికత్వమూని దు
ర్మదమునఁ గాకిగా గురుని వాటికిఁ జెప్పటకన్న నొప్పదే
"చదువనె లే"దటన్న నిది సత్యమటంచుఁ దలంచెనో కదే. 36

ఆ॥ వె॥ వల్ల కాటినత్య మిల్లు న ట్లైటిలోఁ, గట్టి కొన్న పగిదిఁ గానఁబడెడి
నెల్లవారు నగరె "యిహిహి" దురాగతం, బనరె యేరు చెప్పి రకట! యిట్లు!

ఉ॥ కొంగగ నిన్నుఁ బేర్కొనిరి, కోరినవాఁడవు నీవు వారితో
సంగర, మందులోఁ జొరఁగఁ జాలమికిన్, "బకమేడః గాకితో
సంగర, మేడ నంచుఁ బెలుచన్ లిఖియించిరి హేతు,వింతలోఁ
గొంగవు కాకి వెట్లయితొ? గొంగ యనంగను శత్రు వందురో. ౩౭

క॥ అటుమీఁద శత్రువునకున్, దటకావడి మూలఁబడుట తథ్యముకాదే!
యెటు వ్రాసి కొన్ననేమి క,పట మొఱఁగం బడదె జగము పాషాణంబే. ౩౮

ఆ॥ దోమ యేనుఁగుకడ కేగె దొరకువఱకు,రక్తమునుగ్రోలునిచ్చ, భద్రగజరాజు
నొడలు తనపాలుచేసె నీవెడఁగుదోమ, పాడుతుండంబునకు లేదు పాటవంబు.

క॥ నాకును దుండంబున్నద, నేకపరాజునకుఁ గలద యిది యని యూహై
డీకొని పోరఁగఁ జొచ్చిన, నా కదనం బెట్టులుండు నరయుము సఖుఁడా!

---

(2) సూర్యరాయ పర్వము.

సీ॥ ఆకొండివారింట నాకంఠముగ మెక్కి సత్రంబు చెప్పినజాణ తనము
మధునపంతుల సూరగబుధు దేశికత్వమ్ము మున్ను చెప్పినరీతి నున్న యిడుట
అటుమీఁదఁ దాఁ బికంబైనన్నుఁ గాకంబుగా వ్యాసములువ్రాయు గాణతనము
ఆవ్యాసములుగూడ నట నిట గోమకూరాదక సేచనము గోరు వెకలితనము.

తే॥ గీ॥ గాంచి యేమి "దురాగతం,బంచు నడుగు
వాఁ డొకఁడు లేఁడు గా! యని వగచుచుండ
దొరకె నొకఁడు నూజివీట్పురమునందు
దొర రసజ్ఞుండు సత్కవిచరణ రతుఁడు. ౪౧

క॥ విరవ యను నూరుకాపుర, మరసిన వాఁడతడు సకల మగుకావ్యములున్
సరిగారు వెలమలన్ ధీ, వరు లతని కటన్న జడుల వాకొననేలా. ౪౨

క॥ ఎఱుఁగవె! సంస్కృతభారత, పరమార్థజ్ఞుండు రావు వంగడమున నీ
వరినరమునఁ గలదొరలకు, శిరోమణిభూషణము సుగుణసింధుం డెందున్. ౪౩

ఉ॥ వెంకటసూర్యరాయ సుకవిత్వ విదుండగు రామచంద్రునా
మాంకుని స్యాలకుండు ధనమం దెటులైనను పీఠికాపురీ
పంకజ బాంధవుం డనఁగ భాసిలు కోనికి ధర్మమూర్తికిన్
వెంకటసూర్యరాయనికి విందు వివేకి *యథార్థవాదియున్. ౪౪

క॥ అతం డడిగెదనని నిఁక, బాతులపంచాంగములను బొగరుల్ వగలున్
జాతురికిఁ దక్కఁ గోఁతలు, మూఁతలంటుదు నన్నుఁ దతఁడు బొంకుం గూఁతల్.

క॥ దానన్ లాభం బేమని, యూరి నీవడిగెదవు! వారి కాపైనేఁన్
జ్ఞానంబు గలుగు ననియున్, దానన్ యశమబ్బు ననియుఁ దలఁచెద సఖుఁడా.

పిఠాపురం.

*శ్రీరామ దిం 16-1-11

మహారాజశ్రీ చెళ్లపిళ్ల వెంకటశాస్త్రిగారికి, శిష్యుడు రావు వెంకటసూర్యారావు కృతానేక వందనములు......... నేను ఇచ్చటకువచ్చి వారంరోజులు అయ్యింది. అదిమొదలు ఇప్పటివరకున్నూ- అత్యద్భుత శతావధానుల దర్శనం చాదామని ఎంతయత్నించిననూ నాకు సందర్భించక పోయినందున్నూ రెండుసార్లు వారిబసకే వెళ్లిననూ- సమావేశం కాలేదు- కారణం నేను వ్రాయచాలను. ఇంతకూ అట్టిలాభం నాకు ప్రాప్తించినది కాదు అనిఅనుకున్నాను......ప్రస్తుతం చాలా పశ్చాత్తాపం లోకి వచ్చినట్లు నాఅప్తులవల్ల రూఢిగావిన్నాను- నేనువకసారిసమావేశమయ్యిచో ఎంతఅందముగా నైనాయుండును. గాని వీలుపడ్డదికాదు- వకసారి సమావేశమయ్యి యడల మీకు నేను శిష్యుడనైనందుకు గురుఋణంతీర్చుకొనిన వాడను అగుదును. ఆపని ఈసమయంలో నెరవేర్చలేనందున్నూ నేనున్నూ వారివలె గుర్వవిషయంలో కృతఘ్నుడనే కావలసివచ్చినది. ... ... నాఅప్తులున్నూ నేనున్నూకూడా మీగిరతమునే త్వరలో చదివి ఆనదించు కుతూహలంలో నున్నాము, గిరతంయొక్క పూర్వోత్తరం పిఠాపురంలో వున్న పండితులు అందరికిన్ని పద్యములు నోటికి రాకపోయినా సంగతి యావత్తున్నూ చెప్పినాను అటువంటి గ్రంథం బయలుదేరితే లోకమునకు ఉపకారమవుతుంది అనిఅన్నారు, అంతా...... వేస్తున్నారట...... రా॥ వెం॥

గీ॥ ఎఱుఁగు. నీతఁడు నాయొద్ద నెంతవఱకుఁ
జదువుకొన్నాఁడొ? పిదప నీసాహచర్యమున
కెట్టులాడిగట్టి పాఠంపు గుట్ట నెక్కెఁ
దలఁచుచున్నాఁడొ సర్వమ్ము తథ్యముగను. ౪౭

క॥ నాకడకు వచ్చునప్పటి, కీకవిజ్ఞానం బదెంతొ? యీడెంతయొ? నా
కాకత్వ మితని కోకిల, పాకత్వము గూడ నెఱుఁగు భవ్యుఁ డతండే. ౪౮

ఉ॥ ఏ నల నూజివీడుపురి కేగి వధానము సేయునాఁటికీ
జ్ఞానిశిరోవిభూషణము ఛాత్రుఁడు గాఁ జనుఁ దెంచె నాకు వి
జ్ఞానము బోధ సేయుటకుఁ గా దయ గల్గిన వాఁడుగాన, ని
వ్వానిని సూర్యరా వపుడు వాస్తవ భక్తిని జూచి నాఁ డటన్. ౪౯

శా॥ సూరిశ్రీసకలస్వవేత్త యగు నీసూర్యుండె? సూ! పూర్వ మ
ప్పారాయేంద్రుని సన్నిధానమునఁ గాఢట్యంపువిద్యాఖనిన్
శ్రీరామాఖ్యశతావధానివసఁ దేల్చెన్ మీఁద నాసూరి న
ప్పారా వొక్కఁడె కాక తన్నగరమే వాకోదు తత్త్వజ్ఞుఁ గన్. ౫౦

శా॥ అప్పారావున నంతరమ్మునను విద్యావేదులైనట్టి నా
రప్పారావును సమ్మహాత్మ్యననుజుం డైనట్టి సింహాద్రి శ్రీ
యప్పారావును జూడ వచ్చె నితఁ డయ్యార్యుల్ "భవచ్ఛక్తి మా
కొప్పన్ బో" దని తండ్రిపోలిక నని రాక్యల్ తత్త్వ మూహింపరే, ౫౧

ఆ॥ వె॥ ఊరసజ్జమూర్తియే కాదు శ్రీరూచి, కులుఁడు నారసింహకోవిదుండు,
గూడ నెఱుఁగు నితని గురుతయు నాశిష్య, భావ మనుగ నతఁడు పలుకు నిజము,॥

క॥ ఎవ్వారు పలుకఁ నేటికి, అవ్వయు రట్టును నిదేల రసికులకు? నసున్
బ్రువ్వఁగఁ దిట్టిన వ్యాసమె, మువ్వలు గట్టికొని యిట్లు మొఱుఁగుచునుండన్,

మ॥ ఎవరీకోకిల! శ్రీమదోలెటికులా హీనాబ్ధిరాకావిధుం
డవు శ్రీ వెంకటరామశాస్త్రి యను లోకాహ్లాది, కాకం బెవం
డెవఁడో యెట్లగు? శాస్త్రిగారి గురు వానీవెంక టేశుం డహా!
యెవఁడీ కొంగ! దివాకరాన్వయమణీ? యీవేషము శ్రీపతీ! ౫౪

సీ॥ నాయొద్దఁ దాఁ గృతఘ్నత్వనామక మహాపాతకి యాట విన్నట్టి యంట!
ఈపాతకమ్మున కేర్పడ్డశిక్షఁ దాఁ బ్రతుకుండఁ గనుట తప్పనిదె యంట
యంతియ కాని నాకాతఁడు శిష్యుఁ డం చని నేను చెప్ప టనర్హ మంట!
పైదానఁ దనకీర్తిఁ బలికించునే కాని నాకు యశంబు గూర్చు నన్న యనినంట!
తే॥ గీ॥ ఔర! యెటువంటివేదాంత మభ్యసించె?
"నేమి శాశ్వత మాగోడ యుంచుకొంత
యవల జరిగించి పెట్టెకొం" దని వచించు
వెఱ్ఱివేదాంతితన మిటు "బట్టు,, బడియె.॥ ౫౧

(౩) సంబుద్ధి పర్వము.

క॥ "మావాఁ డతిదుర్మార్గుఁడు, మీవానిశిరమ్మునందు మేకులు గొట్టం,
డేనేల నేమి సేయుదు, కావలమున నన్ను నీతిగనఁ జేసెదవా! ౫౨

ఉ॥ వేంకటరామశాస్త్రి! విను విద్య పఠించితి నంచు నెవ్వఁడో
జంకియుఁ గోకిలమ్మ వయి చక్కఁగ స్పష్టము గాఁగ నెంతయో
వెంకెతనంబుఁ జూపియును "జెప్పె పెమెమ్మెమె" యంచు నేఁడు ని
శ్శంకగ నొప్పికొంటి వది చాలు జయం బగుఁగాక నీకిఁకన్. ౫౩

ఉ॥ "కాక" పఠించుఁ దిట్టుదువు గాక శ్వపాకుఁడ వందు గాక యిం
కేకలుషంపుపేరు లిఖియింతువు గాక స్వకార్యసిద్ధి నేఁ
జేకొని నాఁడ నేఁడుగద! చేకురె మోదము; నీవు తిట్ట లే
దీకవి నీతఁడే యు రక యిట్టులు తిట్టుకొనెన్ గుమారకా. ౫౪

ఉ॥ "దప్పనికూఁతలే" యనుము ఛాత్రుఁడవై గద! నన్ భజించుచున్
జెప్పినఁ జెప్పికొంటివి ప్రసిద్ధుఁడ వప్పటి కయ్యె నీవు నీ
చెప్పను గానినాదరిని శిష్యుఁడ వైతివి తండ్రి! నీమనం
బొప్పనె యిట్టిలిట్టుల కవోర్! యిటు కృష్ణుఁడు వ్రాసిపెట్టెనే. ౫౫

ఉ॥ మొదట "రిజిస్టరుత్తరము" పోటుతనం బగు పట్టకుండ నేఁ
దగ లిఖియించి తిర్పతిని గణ్యము లై పురిగొల్పినాఁడ నీ

వది గని యెంతగా బెదరి తయ్యయొ? పాతకి నైతిఁ దండ్రి! నా
యడయత సైఁపుమయ్య! యిఁకనైనను భీతిని మాను మర్ఖకా.॥ ౬౦

చ॥ తిరుపతిసింహ మొక్క-మొగిఁ దివ్రితరంబుగ వచ్చి పీఠికా
పురమున నున్నవాఁడయి "గుభుకు-న" దూఁకు నటంచు నెంతకా
తరపడినాఁడవో యకట! తండ్రి! కృతఘ్నత కాదు హేతు; వీ
శ్వర, యను పేరు సుమ్ము నిను జంకఁగఁ జేసిన దేమి సేయుదున్.॥ ౬౧

శా॥ నీయజ్ఞానము నీదులోభగుణమున్ నీదౌకృతఘ్నత్వమున్
నీయల్పజ్ఞతఁ జేసి గాక యకటా? నీమీఁది కేమంచు యు
ద్ధాయత్తుం డయి రాఁగ డంగు నొకఁ, డే నవ్వానిఁ బ్రాణాలతో
డాయన్నిత్తునె? నన్ను వీడిగద! కట్టా! చెట్ట వైతింతకున్. ॥ ౬౨

చ॥ తిరుపతిసింహమున్ సరిగఁ ద్రిప్పి ప్రశాంత మొనర్ప వేంకటే
శ్వరునకుఁ దక్క- నీయనుఁగుబావకు నీవకు నోజ గూర్పు నీ
గురునకుః జర్లవంద్రునకుఁ గూడ వశం బెటు లయ్యెడిన్ దుర
ద్ధర మది, నేను దానిబలుధాటికి నొక్కొ-కవేళ జంకెదన్. ౬౩

ఉ॥ కాఁకరపర్తిపై కుటుకఁగా గమకించె నెటుంగు దే? "శత
ఘ్న"కృతి సాహ్యకర్తలును నీవును బావయుఁ బోలె"శృంగభం,,
గాకలనప్రసంగ మది యజ్ఞతమై లిఖియించినట్లై వా
పోకయ పోయినట్టులుగఁ బూర్తిగ డేఁకిరి జప్తి యున్నదే. ౬౪

ఉ॥ వెంకన బంధు వొకతన వేఁదుటుప్రాఁత లోకింత సైఁచు మీ
ర్జంకుటగాఁ దలంచి వెలుచన్ గుటుచల్ లిఖియించుచుండ్రు మీ
పెంకెతనాలు సాగ వల బెబ్బులిపై; వెలనాఁటి సింగ మి
ట్ట్రీంకుల నింకఁ జేయు నెపుడేనియు; డొంకలె నూ? శరణ్యముల్ ౬౫

ఉ॥ ఏది? సదుత్తరం బతని యేత్తెటప్రాఁతకుఁ జెప్పుమా? శిర
శ్ఛేదము కాదె వంతె మిడె సిగ్గు గలట్టి నృజన్ముఁడేని *"మీ
శే దెనకేని బొం"డనుచు నీయఁగఁ జేయునె యుత్తరంబు దా
యాదుని పేరు పెట్టి; యవురా? యివి రాని చవి రానిబీరముల్ ౬౬

*గీరతము, 1 భాగము శాఖాచంక్రమణపర్వము ౭౭వ పుట 3 వ పంక్తి చూ.

ఉ॥ "పోండల పీఠికాపురికిఁ బోండటుపోం", డని నీదుబావబా
వాండొకలేఖ వ్రాసె నది యూఁతగ నయ్యెడ కేగుదేర న
వ్వాండొకొ కోఁడు "మీ రిటకు వచ్చితి రేటి", కటంచు, నెందుకీ
గండతనంపువ్రాఁతలు జగంబు మొగంబుల నవ్వచేటు సూ. ౬౭

చ॥ "పిలిచినయట్లు రాక యటు * బెట్టుగ నుత్తర మిచ్చి యెవ్వరో
చలపతి "పీఠికాపురముచక్కికిఁ బో" మ్మనినట్టు లెవ్వరో
గిలికిన వచ్చువాఁడవె? నగించెడి నీదుప్రసక్తి", యంచు న
వ్వల నలకోఁడు నవ్వలరఁ బల్కిన నుత్తరమేది పుత్రకా. ౬౮

---

* శ్రీపిఠాపురీ రాజపుత్రోదయ విషయిక, పద్యత్రయము.

సీ॥ ఉదయించె రాజు రావూదన్వయోదన్వ దభివర్ధనుండు సూర్యాంశవలన, జన్మించె సంతానశాఖి నందన శుభశ్రీ పెంపుమీఱఁ బిఠాపురమున, వెడలెఁ దనూసంభవుఁడు సూర్యనందు నారాయణాంశం బున్నదంచుఁ దెలుపఁ, బొడమె నాండాలమ్మకడుపు చల్లఁగ రాజసస్యంబు సజ్జన క్షామ మడఁప॥ గీ॥ మంగమాంబ గణించిన మాననీయ, సుకృతపరిపాక మెల్ల నేఁటికిలభించెఁ, గఁటికగపడె రావుగంగాధరోప, పదుఁడు రామావనీపాలవరుఁడు మరల॥ గీ॥ తనిపె సాధారణం బసాధారణముగ, మఱియు నఁదును నాశ్వయుజ్మాసబహుళ, పక్షముఁ దృతీయయును శుక్రవాసరంబు, మకరలగ్నంబు సూర్యసంభవుని వలన॥ మ॥ గురుడు న్సూర్యుఁడుఁ జంద్రుఁడు న్గుజుఁడు శుక్రుండు న్బుధుండు న్శనైశ్చరుఁడుం గేతువు రాహువుం గలసి యశ్రాంతంబు నీబాలునిన్, సిరి దీర్ఘాయువొసంగి ప్రోతురు బుధాశీర్వాదముల్ తోడుగా, నరవిందాక్షునకుఁ సహాయిలయి సూర్యారాయ భూపాలకా.

25-10-10
కాకినాడ

దివాకర్ల తిరుపతిశాస్త్రి,
శతావధాని.

శ్రీరాజా కొచ్చెర్లకోట రామచంద్రవెంకట
కృష్ణారావుబహద్దరుగారియాస్థాన విద్వత్కవి.

True copy of letter from the Private Secretary to the Rajah Pithapuram dated 29th October 10, addressed to

ఉ॥ కరుణ గలట్టి మెత్తనగు కాకిని గేరడ మాడినట్లు గా
దరయఁగఁ గొంగపై కరుగు టంచని పూర్తిగ బుద్ధి వచ్చె యుక్
దిరిగియు *"జార్జి" పద్దెముల దేఁకువ మాలు దొసంగులన్ గనం
బఱువఁగఁ బూను మీకు బరువా? కఱవా? తెరవాటు దాఁటులున్ ౧౯

ఉ॥ "ఈశ్వర వేరు,, లున్నయెడ కేగుఁ"డటం చొక బంధుమాత్రునిన్
బశ్వవతారు నూఁతగొని పల్కితి రాతని చెయ్యు లన్నియున్'
శశ్వదుదారకీర్తుల ప్రసంగములో బయలయ్యె వింటి లో
కేశ్వరుఁ డెట్టిచుట్టఱికి పేర్పడఁ జేసె సెబాసు? షేల్ బళీ? ౨౦

క॥ నిను నీపినతండ్రికుమా, రుని గనఁగొను మతఁడు చెప్ప రూఢిగఁ; దాదృ
క్షును నలతిర్పతిఁ దిట్టం, గనఁ బూన్చితి రెంతకేని గలవారు సుమా ౨౧

Brahmasree Satavadhani D. Tirupati Sastri Garu.

"I am desired by the Rajah to convey his thanks to you for your congratulatory verses on the occasion of the birth of his son and heir."

(శుభలేఖ పంపినప్పటి విజ్ఞాపనము.)

మ॥ ఘనవంశావళి గల్గువాఁడ వసి చక్రిన్నీదరిన్ జేరిపే, రిన చిమ్మెత్తి
నదుర్గజమ్ముల నఖక్రీడా వినోదమ్ము గాఁ, దునియల్ సేయఁ దలంచుచుండిన మృ
గేంద్రం డూరకే వచ్చెపో, యున గర్జింపరె? యెప్పుడేని యితఁ డట్లే వచ్చు భూభృ
న్మణీ ।। తి॥ శా॥

(*కవితా పత్రికలోని "అట్టహాసము" నుండి)

*...ఈపద్యము వ్రాసిన మహాకవి యెతడోయని యాలోచించుచున్నట్టున్నారు ఈయన పోలవరము సంస్థాన పండితుండు దివాకర్లతిరుపతిశాస్త్రిశతావధానిగారు...పరియాచకమున కేమిగాని యీపద్యను వెనుకటిదానికన్నను దుస్థితిలోనున్నది ... ఇట్టితప్పలతడకను బ్రికటించి నందులకుఁ గొంకియే కాఁబోలు విశేషజ్ఞుఁడనిపించుకొనుచున్న వేంకటశాస్త్రిగారీపద్యమును దోసిరాజని కృష్ణాపత్రికలోఁ నక్రిన 'పద్యములనుమాత్రము ప్రకటించియున్నారు (ఇట్టివనేక హాస్యములు)

క॥ అతఁడేల చెప్పవలె? సం, స్కృతనిశ్శేషావదాతధృతనిద్రాసం
గతిగతకాఁకరవర్తి, స్థితసుకృత నేత్రి మదుగఁ జెప్ప నఖిలముగన్. ౨౨

ఉ॥ అట్టిఁడతండు కావుననె యాతనిద్రావల్ గలయుత్తరమ్ము మా
పట్టుననుండె సం చెఱఁగి బావ "యతం *డది వ్రాయలే,, దటం
చొట్టులు సత్యముల్ గిలికి యుత్పథచారిగ దూఁక జొచ్చె "వీఁ'
డిట్టిఁడు బొంకి యాత్మ కెటులేని యశం బొడఁగూర్చు,, సం చొగిన్ ౨౩

క॥ తాదృశులుదక్క మీదు, ర్వాదములకుఁ దోడు సూప రా రతఁడేనిన్,
వాదా క్రాంతత కొడఁబడి, నీదగునఘ మడఁచెఁ గొంతనీతి గలాఁడే ౨౪

చ॥ కలతెఱఁగున్ లిఖించె నలకాతరుఁ డక్కటి? పేరు పెట్టి ;య
వ్వలఁ నెవరో లిఖించు నలపత్రము తన్ను ఘటించి తిర్పతి
జ్వలనము చుట్టుముట్టు నని సందియ మందఁగఁ జొలుఁ బాపి మే
కొలఁదియుఁ గానిత న్నెదురుకొన్న జగంబు మఱింతనవ్వదే. ౨౫

క॥ తిరుపతి ధోరణి తెలిసెనె, "శర"ణని నీబావకై యశస్కరుఁ దత్సో
దరి నిడిన బావమఱఁదినిఁ, బొరిఁబొరిఁబలికించి కాచి ప్రోచెన్ గరుణన్. ౨౬

చ॥ అతఁడు కృతజ్ఞుఁ డౌటఁ జామి యాత్మకు వెంకనసామ్ము వీనినీ
చతరపితాభివర్ధనుని $సద్గురుఁగా లిఖియించె దానిచే
నితనికి వాఁడు తక్క వని యెంచుచుఁ దిట్టితి వెంత బేలవో?
కృతమును జూపునంతటనె కేవలనీచుఁ డెవండు గాఁడుసూ. ౨౭

(నవంబరు 24వ తేది 1911 సం॥ కృష్ణాపత్రికనుండి.)

*తి॥ శా॥ గారు శృంగభంగ గ్రంథకర్తకు రిజష్టరు జాబు వ్రాయుటచేఁగా ని యాతఁడు వ్రాసినట్లు యథార్థవాది యభినవ సరస్వతీపత్రికలోఁ బ్రకటించిన యుత్తరము చేఁగాని ప్రయోజనము లేదు. ఆయుత్తరము సత్యాసత్యములు సమయము వచ్చినప్పుడు తేలక పోవు....

$మ॥ భవునిన్ భావపదారవిందభవుఁ జెల్వ ప్పిళ్ళవంకార్ణవో!, దృవునిన్ శా
స్త్రవదంవదానహాభవున్ భాస్వద్గవున్ సాహితీ, భవునిన్ సోఘుగభీరవిస్ఫుట

ఉ॥ కృతమును జూపకుండునరుఁ డేమగునో! యిపుడేని స్పష్టమై
మతి నతికెంగదా! సకలమర్మ మెఱింగియుఁ దత్త్వఱంబునన్
మతి చెడి''కాక,,మంచు నొకమాటును గల్పనఁ జేసి నన్నుఁ ది
ట్టితి వది యేమి కార్యము! గడింది యశమ్ము గడించు త్రోవయే. ౭౮

చ॥ ''తిరుపతి నావయిన్ గవిసెఁ దీవ్రత మద్గురు వైన వేంకటే
శ్వరునికిఁ దానఁ గాదె, యని శాంతి యెఱింగిన నీవు తద్గుణ
స్ఫురణము చూపి యుత్తరము సూటిగ వ్రాయక యేటికయ్య! యా
దురితపు వ్రాఁత; కృష్ణుఁ డెటు దోఁపఁగఁ జేసెఁ గుమార! చెప్పుమీ. ౭౯

క॥ నరులకు శాంతిం గఱపెడి, పరమోత్తమ గురుఁడ వీవు బాలక! నీకున్
గఱపఁగ నేఁ జాలుదునే, దురితపుఁగాకి నని నీకుఁ దోఁచినదె కదా! ౮౦

చ॥ ''గురు'' వని చెప్ప నందులకుఁ గోప మిదేమిటికి? కీపనుల్ యశ
స్కర మగునే?,, యటంటి వది సమ్మతమే! కొమరుల్ గలారు నీ
కరయఁగ వర్ధమాను లిటు లా చిరజీవులు నిన్ను నల్పన
త్తృణమునందు నీహృదయతాప మదెట్టిది యాను తెల్పుమీ. ౮౧

క॥ గురునకుఁ* దండ్రికి భేదం, బరయంగా లేదు శిష్యుఁడనఁ గొమరుండే
యెఱిఁగిన వారికి; వాఁడే, తిరస్కృతిన్ జూప మదికిఁ దెగులు గలుగదే. ౮౨

రవున్ ధైర్యప్రభా మేరువున్, గవితాసద్గురు వేంకయాభిధుని వక్రాణింతు నై
కాలమున్ (ఇది తి॥శా॥ గారి మొదటికవిత్వము కుమారసంభవములోనిది.)

''సీ॥ తనకు వేంకటశాస్త్రి తగిన సహాధ్యాయి గాఁ బాణినీయాబ్ధి కడచి రెం
డు, భాషలలోఁ దత్కృపన్ గవి యయ్యె ననేకముల్ శతలేఖినీకవిత్వ, తంత్ర
ముల్ పెక్కుగ్రంథమ్ము లాతని సహాయమునఁ గావించి యయ్యనఘుఁ గూడి,
శ్రీపోలవరపురీభూపాలుఁ డాంగ్లేయ భాషాప్రవీణుండు బహుకళాఢ్యు'' తే॥గీ॥ రంధ
రుఁ డతిశాంతుండు సరసుఁడును నగు, రామచంద్ర వేంకటకృష్ణరాయచంద్రు, నొ
ద్ద బుధుఁడును గవియు మాన్యుండునై చె, లంగు తిరుపతిశాస్త్రి తెలుంగుఁ జేసె.

(బాలరామాయణ నాటకప్రథమాంకము చూ)

(ప్రాస్తావికాభియుక్తోక్తులనుండి.)

*శ్లో॥ దశవిప్రసమో బంధు ర్దశబంధు స్సగోత్రిజః, దశగోత్రసమో జ్ఞాతి ర్ద

క॥ ఇదిగాక నీవు చుట్టమ, వదియు విచారింపఁ బుత్రతాపాదకమే
గద! *"శా" ఖని వ్రాసిన నీ, సదమల మగు లేఖ కలదు చదువుము దానిన్.

క॥ నీజనకు నాయనమ్మయు, నాజనకునితల్లి యొక్క నాయనకును నెం
డే జననికి జన్మించిన, యోజ నెఱుంగుదువా? మఱచితివా? గురునిబలెన్. ౨౪

ఉ॥ ఏ నలచర్లబ్రహ్మయమనీషియెడన్ గడుభక్తియుక్ గృతం
బూనినవాఁడ నంచెఱుఁగు యోగ్యుఁడ వీ వది నమ్మ్వదేని నా
మానసమందు నున్నయిది మాత్రము నమ్మక పోవు కాన నీ
శానుని సాక్షిగా వినుము సర్వముదెల్పెద నారహస్యమున్. ౨౫

ఉ॥ ఏ నలపీఠికాపురన రేంద్రునిచెంతను జేరి తన్మహా
స్థానమునందు నుండుటకుఁ దద్దయుఁ గోరినవాఁడ నౌచు నీ
పైని నసూయఁ గొంటి నని పల్కుచు దేల్చితి వీవు వ్రాఁతలో
నీనుడి నిక్కమే యగునె? నీవు నెఱుఁగుదు నాదుభావమున్. ౨౬

ఉ॥ ఎందఱు రాజు లుండిరి! యహీనులు నాయెడఁ బేర్మి భక్తియున్
విందుతనంబు గల్గినవివేకులు; వారలయొద్ద నుంటినే!
గందరగోళ మైనమది గల్గినవాఁడ స్వతంత్రుఁడన్ జిదా
నందుఁడ నే $నొకానొకని నాయకుఁగా వరియించి యుందునే. ౨౭

శ్లాఘాతిసమో ఽనుజః, దశానుజసమా మాతా, దశమాతృసమః పితా, దశానాంచ పితౄణాంచ సద్గురు ర్జ్ఞానదో ఽధికః, ... తస్మాత్సర్వ ప్రయత్నేన సదా సంపూజయేద్గురుం,,

పల్లిపాలెం

*బ్రహ్మశ్రీ చెళ్లపిళ్ల వెంకటశాస్త్రులబాబుగారి సముఖమునకు, ఓలేటి వెంకట్రామయ్య నమస్కారములు చేసి వ్రాయుశుభలేఖార్థములు ... శుభముహూర్తమునకు సకుటుంబపరివారముగా దయచేయగలందులకు ప్రార్థించుచున్నాడను... తమరు రచియించి అచ్చువేయించిన గ్రంథములు ఒక్కొక్కటి చొప్పున పంపించగలందులకు ప్రార్థించుచున్నాను దయయుంచవలెను.

ఓ॥ వెంకట్రామయ్య

(చిరకాలము క్రింద రచింపఁబడి 1907 వసం॥ అచ్చయిన మా
కామేశ్వరీ శతకము నుండి.)

$మ॥ నరనాథుల్ పలుమంది మిత్రులయి యున్నంగాని తత్సన్నిధిన్
స్థిరవాస మ్మొనరించునట్టి పని నాచేఁ గాదు నీవంటి న

ఉ॥ అన్నము లేదొ? వస్త్రమునకై కొదవుండెనొ! యున్నదాని నే
మన్నఁగ నెవ్వఁడుం దినఁగ నిప్పటికిన్ మఱి గాన రాఁడు నీ
యన్నముకోసమై మనమునందుఁ బ్రయత్నమదేల నాకు, నీ
చిన్నతనంపుమాటలకుఁ జేతము పొక్కెడి దుఃఖమెక్కెడిన్.॥ ౮౮

ఉ॥ నిక్కముగాఁ బితాపురికి నేఁ జనుదెంచెడివాఁడ నేని ని
న్నెక్కడఁగింపఁగా వలయునో! నరపాలుఁడు నిన్ను నన్ను నెం
డొక్కరుఁగూడ నేలుకొనఁడో టు! సమర్థత లేనివాఁడొ! నా
కక్కఱ యున్న లేనికడ కంతకు మున్ జనుదేర కుందునే.॥ ౮౯

ఉ॥ ఎందఱొ భార్య లుండియును నింకొకచాన స్వయంవరంబుగా
నందము పొల్చు జాణ తనకబ్బినఁ గైకొనరే నృపాలురీ రా
ందమునన్ మదీయకృతిచందనగంధిని గూడ మీనృపుం
డందఱితోటిపాటు తనయాని కొని యేలఁగ వచ్చు నచ్చుగన్. ౯౦

తే॥ గీ॥ ఏకపత్నీవ్రతముగూడ నిట్టిపట్టు, నందు రామాదులకుఁ బోలె నడ్డుపడద
గాము పేరిట నెంపఱు ధీమహీశులు, తమకృతికుమారికల నిచ్చి తనియ రయ్యొ?

ఉ॥ జంకితి నందువో! యధిపుసన్నిధికిన్ దగ నందువో! తదీ
యాంకణమందు నెక్కుడును నక్కటి? నాసరివాఁడు లేఁడె, "ని
శ్శంకఁ గాకి పంజరపుసత్కృతికిన్ దగ"దందువే! యెటుల్
బొంకెదు సర్వముం దెలిసి పుత్త్రిక! తండ్రికిఁ జేటు గూర్చెదే. ౯౧

చ॥ కడియములోనఁ గల్గుజన కాండము సర్వము నెన్నిమార్లు నన్
గడెగడె కానృపాలమణిఁ గాంచఁగ నేగుమటంచుఁ జెప్పి? రా
సుడు లవి నేను నూఁకొనియుంటిన్ నృపుఁ జూడమికేమిహేతు వో
కొడుక? యెఱుంగవే! యెఱుఁగి కొంకక "కాక" మటంచు గిల్కెడే. ౯౨

క॥ కడియమునకు లేనికి నై, ప్పుడు సంబంధంబు గలదు పుత్త్రిక! నీయా
ర్పుడమికి లేనికిఁ గల దె, క్కడిసంబంధంబుని చెప్పఁ గలవే నాకున్.॥ ౯౩

ఒక్కరుణాశాలిని పెంపఁగాఁ బెరిఁగి విద్యాబుద్ధుల న్నేర్చి నేఁ
బరుల న్నిత్యము గొల్చు టొప్పగునె యంబాదేవి కామేశ్వరీ. ౧౫

క॥ ఎందుకుఁ జన మానితినో, పొందుగ* మున్ వ్రాసినాఁడ బొంకందువొ? లే
కందుల కొవ్వుదువొ? నా, కిందులకున్ జింత లేద యించుక యేనిన్.

క॥ ఎన్నో బూతులు దిట్టితి, వన్నియుఁ గోకిలపుఁగూఁత లనుకొనియెద నా
కున్నయభీష్టము దీర్చితి, వన్నా! "కాక" మన నేమి యదియు ముదంబే.

తే॥ గీ॥ కడుపు నిండిన బేరమ్ము గాని నాకు, నేనృపాలునిజూడంగ నేమివలయు
నట్టిచో మానృపాలకుఁ డాతఁ డతని, నేలదర్శింప రాకుంద నెఱుఁగఁజెపుమ,

తే॥ ఎలమిఁబిలిపించి న్యాయముగ నెంతొ పేర్మి, గారవించుచునుండె నూ§ గౌరినాథ
శాస్త్రి, నూఱులన నుద్యోగసరణినుంచి, యతని విడివత్తునెట్టు లేనవులకవుర.

---

(4) బందరు పర్వము.

క॥ గౌరీనాథ బుధుండనఁ, గా రాజో? రెడ్డొ? చెప్ప కాకమ? యన్నన్
సూరియుఁ దాగియు భోగియు, గౌరవభాజనుల నెఱుఁగు కర్మఠుఁడు సుతా.

---

*గీరతము 1వ భాగము ఇతిహాసపర్వము చూ.

§ శ్రీవేదమూర్తులైన శతావధాని చెళ్లపిళ్ల వెంకటశాస్త్రిగారికి, జంధ్యాలగౌరీనాథశాస్త్రి అనేకనమస్కారములు...మీవుభయులున్నూ యిదివరకు ప్రతిసంవత్సరం అప్పుడపుడు సంస్థానములలోకి వెళ్లివస్తూ సంచారాభ్యాసంకలవారుగా నస్థాయిగాయేకత్రవుండడందుష్కరంగా తోచునేమో అని వకరు అన్నారు అందుకు నేనుకొంత సమాధానము చెప్పినాను ఇంతకు వెళ్లదగిన స్థలములు అయినవి మీకును సంచారమువల్ల విసుగుకలిగి వుందును పైగా వయస్సుకూడా వృద్ధియగుచున్నది ఇట్టిస్థితిలో స్థాయిగా నిరుపద్రవమైన జీవనోపాధి యేకత్రదొరికినప్పుడు అక్కడనేవుండితీరిక కొలది గొప్పగ్రంధనులుగాని పాండిత్యముతోచేరిన మరివకటి గానిచేస్తూ కాలయాపనం చేయడమందు మీకుతాత్పర్యంవుండవచ్చునని నేను తలుస్తాను మీవుభయులలో నెవరోయొకరు యీఉపాధ్యాయస్థానమును అంగీకరించవలసినదని నాతాత్పర్యము ముందుముందు దేశసంచారముగా కాలయాపన చేయడం దుస్తరంగావుండును మీరుకావలసినప్రతిష్ఠను యిదివరకే పొందినారు కాబట్టిబాగాఆలోచించి మీజవాబు వెంటనేవ్రాయగోరుతాను వచ్చేఆది

క॥ స్కూళ్లకు శాస్త్రులు మాత్రమె చాలక యత్నించి సభను సల్పియు మొన్న మొ
న్నేలాగు గౌరవించిరో!, బాలకవి పాత్రమ్మునందుఁ బఱియుంపవలెన్. ౧౦౦

క॥ బంద రన నిట్టి దక్కఁడ "సందేహము లేదు బావశాబ్దికజీవుల్
చిందులు ద్రొక్కఁ జనఁగ గో, వింద! యనిపించు కవులు వేవేలు సుమీ.

క॥ బందరనఁగ నిట్టిది యట, నెందఱో యున్నార యెల్లయెడ విద్వాంసుల్
తందర పడు నవధానుల, చిందు లచట సాగి రావు శిష్యుఁడవి వింటే. ౧౦౨

క॥ బందరనఁగ నెట్టిది యని, "సందేహము లేదు బావశాబ్దికజీవా
నందుని బోలెడు శ్రీరా,ముం దగ నుకమా అడిగి సమూల మెఱుఁగుమీ. ౧౦౩

క॥ బందరులోఁ గోకిలకవి, చందిరులకు బిచ్చ మైన సాగదు కాకం
బుం దిలకింతురు కపటపు, బొందలయత్యద్భుతములు పొసఁగవు సుమ్మా.

క॥ బందరున కె యొకపరి మీ, "సందేహము లేదు బావశాబ్దికజీవా"
నందుని నే రమ్మంటిని, జిందులు సాఁగవని యటకుఁ జేరఁడు వినుమీ. ౧౦౫

క॥ అప్పటికిఁ జిలుక కాలే, దెప్పుడు పంజర మనఁగ నెట్టిదో యెఱుఁగం
డిప్ప డొకసారి యడుగుము, చెప్ప నతఁడు ధారణావిశేషము కలిమిన్.

క॥ ఇప్పటి కేనియు బహుమతు, లిప్పించెద వచ్చు నేమొ? కృష్ణకవీంద్రున్
దప్పక ప్రేరేపింపుము, చెప్పము నరపాలుఁ 'డేల'నెల వీఁడు! సుతా ౧౦౬

క॥ సంగస్త్రగారు వీణా, శృంగారవతీవినోదచేష్టాహృష్టా
త్సంగులు తత్త్వస్వంగా, లింగితులై యెటకు నేని లేదే ప్రసుటల్. ౧౦౭

తే॥ గీ॥ ఒకక్రొ-నంస్థానమందు మీయునికి కేమి, ఏటిపోలిక వారికి నెందు మీకు?

వారం తిరిగి మీటింగు చేసి యెవరినో వకరిని మేము అప్పాయింటు చేయవలసి వున్నది రేపు స్కూళ్లు ఆరంభము గాన అంతకంటె విళంబము చేయజాలము త్వరగా జవాబు పంపించ కోరుతాను మీయిరువురిలో యెవరు అంగీకరించితే వారు హిందూహైస్కూళ్లు కమిటీవారి పేర వక దరఖాస్తు కూడా వ్రాసినా పేర పంపకో రుతాను మీ జవాబు రాక పోతేయీ ఆదివారంనాడు దాటజాలను, చిత్తగించవలెను

జంధ్యాల గౌరీనాథశాస్త్రి

అక్కటా! *వీణరూపంబునడుగఁ బాడు, చేసినది చూచినే నెంతో సిగ్గువడితి.

కII ఈ సిగ్గున కేమయ్యెడఁ, జేసిన యవధానమందుఁ జెప్పిన కవనం
బేనరసముగాఁ బడినదొ, యా సర్వేశ్వరుని కెఱుక యది యట్లుండెన్.

కII ఆ నరపతికిని మనయవ, ధానులు గండ లనఁ గీర్తి దవులునదియుఁ గా
కేనాఁడు నాజ్ఞ గొని వి,ద్యానిధు లెక్కడికిఁ గాని యరుగుట లేదే. ౧౧౧

కII ఇది యిటులుంతము బందరు, పద నెట్టిదొ రామశాస్త్రిఁ బరమాద్భుతవుం
బదము గలశతవధానిం, గదిసి యడిగి తెలిసికొన సకలమును దెలుపున్.

కII అప్పండితు నవధానము, నప్పుడు జడ్జీ కలెక్టరాదులు సభలో
నొప్పరిసూ! వార్ సీ! యనఁ, జెప్పెపెయాని యొకనమస్సు పెట్టె నదుగుమీ.

కII ఇది యప్రస్తుత మతఁడును, సదయత నినుఁబోలెఁ గాక చక్కఁగఁ గొన్నా
ళ్లొదిగెం గాకము కడ బ, ల్లిదుఁడగు మీకృష్ణసుకవి లీలన్ హేలన్.

(5) సమృద్ధి పర్వము.

కII ఇఁకఁ బ్రకృతము వినుమయ్యా, పికరాజవు! వెనుకఁ బోలెఁ బృథివీపతులన్
నక నక లాడెడి పొట్టకుఁ, గకవికఁ గనుఁగొను ప్రసక్తి కలుగదు సుమ్మా.

ఉII పొట్టలు మూడు మావి, సరిపోవును బుట్టెలు మూడు మాకు; ని
ప్పట్టున నాకు మాన్యముల వచ్చెడి శిస్తది చాలదొక్కొ, నీ
కెట్టులు దోఁచె! లోకులిది యెట్టులు నమ్మెద రంచు వ్రాసి తీ
చెట్టతలంపుమాట! యిటు చెప్పుట పాపము కాదె పుత్రకా. ౧౧౨

(వెంకటరామకృష్ణగ్రంథమాల 74వ పుట నుండి.)

*వీణాస్వరూపము, కందము

కII వీణాస్వరూపమెన్నఁగ, వీణాగానంబుఁ బొగడ వేడుకతోడన్
వైణికులనభినుతింపఁగ, వాణియె యసమానురాలు వసుధాధీశా

(సంగమేశ్వరశాస్త్రి.) గారుకోరినది.

చ॥ నెల కొకనూఱురూపికలు నీదయకల్గి "కనీనపక్ష" మొ
ప్పలొలుకు నాదుపుస్తకపుఁబుత్రిలు దెచ్చి యొసంగువారు పై
నెలమిని రోజు కొక్కొకటి యిత్తురురూపిక నూర్లులోన నెం
దుల కిఁక దేవిరింపవలెనో? ననుఁ గోరని కేండ్లు సన్నిధిన్. ౧౧౭

ఉ॥ ఎక్కడి కేగ కూరకయ యింటనె యుందమటన్నఁ గాని నా
కెక్కడినుండియో సభల కెన్నియొ *జాబులు వచ్చుచుండు నం
దొక్కసభన్ బొనర్చినను నొక్కశతానకుఁ జావు లేదు నీ
కెక్కడియూహ పుట్టెనొ? నిది యెవ్వరి కిత్తును తెల్పు పుత్రికా. ౧౧౮

ది 30-1-10 ఆటపాక పోస్టు కృష్ణాడిస్ట్రిక్టు

*విధేయులుబందాశ్రీశయిలంకృతానేకశిరస్సాష్టాంగనమస్కృతులు... తమతావునుంచి V. P. P. గారాబడిన నానారాజ సందర్శనమును శనిగ్రహమును చదివి మిగుల ఆనందమును పొందినాను తమకీర్తిని యిదివరకేవినియున్నందున్ను యిప్పుడు తమ దరిశనంచేసితమవల్ల చేయబడు శతావధాన అష్టావధానములు కాంచన గునా అనిమనస్సులో యోచించుకొనుచుండగా తమరుపంపించినపుస్తకములలో నానారాజసందర్శనముయొక్క 10 పేజీలో 3పద్యమును 11 పేజీలోని 8పద్యమును చదివినదాది నాయాశమరింత వృద్ధి యగుచున్నది గాని ... తమరునంపూర్ణవిద్యావంతులని యెరిగియుండిన్ని తమవల్ల జరుపబడు అష్టావధానశతావధానములయొక్క కష్టము తెలిసి యుండిన్ని అవి తమవల్ల జర్పబడిన పిమ్మట తమకునరియయిన్ని మన్నన రాజలోకమువల్ల జరుగవలయునేగాని మాబోట్లు యేమిచేయగలము అనే భయము ముందుగా కలుగుచున్నది అయితే చంద్రునకు నూలుపోగను సామెత ప్రకారం మాయొక్క శక్తిని గనిపెట్టితమవంటి మహనీయులు యట్లయినను మాకోరిక తీర్చుడమె ముఖ్యముగాఆలోచించవలశిన దయివున్నది యింతయందుకనియెదరా? ఆశాభంగము చేయుట న్యాయము కాదుగనుక బందరువచ్చివినకూడదనియెదరా? నావక్కసికే బందరువచ్చివినుటకు సాధ్యమగునుగాని యింకాకొందరు కూడా ఆశాబద్ధులయి వున్నందున రావీలుకాదని నావుద్దేశ్యం గనుక నామ్నవిసంపూర్ణదయతో అంగీకరించి యిప్పుడయినను దరిశనమిచ్చి నాగృహపావనమయ్యేలాగు యీబీదవానిగు--కు విజయం చేసి కొర్కెనుతీర్చగలందులకు పార్థించుచున్నాడను సర్వజ్ఞులయిన తమకు నేను వ్రాయునంతటి వాడను కాన

ఉ॥ ఇంతటి దన్క వ్రాసికొనుటే విషయమ్ము స్వకీయ మాటచేఁ
గొంతదానంగు, దాత, నని కూడ లిఖించుట యెట్టు లొప్పుఁ గా

ని తెలిసియుండిన్ని వ్రాశినయీలోపమునుమన్నించి తిరుగుజవాబు దయచేయవేడుకొనుచున్నాను, దివ్యచిత్తమ్కు తేవలెను. శేవక్డు బందా శ్రీశయిలం.

సే। పండ్రంగి రామారావు అనేకనమస్కారములుచేసి చేయంగలవిన్నపములు. . ,వెనుక నేనుమనవిచేసుకొన్నప్పుడు తమరుశతావధానం చేసెదమని సెలవుయిచ్చినారు గాని అప్పుడు మాయుద్దేశము నెరవేరలేదు ఇప్పుడుతిరిగి యిక్కడకాలేజీ విద్యార్థులు చాలామంది తమశతావధానమునేచూచి సంతోషించవలెనని అతి కుతూహలముగానున్నారు వచ్చేపట్టాభిషేకమునకు మాకు డిశంబరు 7వ తారీఖునసుంచి వారంరోజులు శెలవులువచ్చుచున్నవి గనుక అప్పుడు యీకార్యము జరిగించగలందులకు మాఅందరిప్రార్థన అయియున్నది ఈవిషయమైయిప్పుడు తిరుపతి శాస్త్రులవారిదగ్గరకు వెళ్లివారిఅనుమతినిపొందినాము వారుతమఅభిప్రాయముకూడా కనుగొందమని శెలవుయిచ్చినారు కాబట్టి మాయందుదయవుంచి మాప్రార్థన కనుకూలమగు జవాబు తిరుగు టపాలో వ్రాయగలందులకు గోరుచున్నాము.

చిత్తగించవలెను
తమవిధేయుండు
పండ్రింగి రామారావు
27—11—11

పిఠాపురం రాజవారి
కాలేజిహాస్టలు
కాకినాడ

ఇక్కడ కాకినాడలోస్టూడెంట్సు అవధానముచేయించెదమని అడుగుచున్నారు మీకును వ్రాయుదురు మీఅభిప్రాయముచెప్పుడు.... ది॥ తి॥

V. V. SUBBARAU, B. A., B. L., గుంటూరు.

12 ఆగస్టు 1911,

...కర్ణాకర్ణి వినియుండి మిమ్మునుఁ బ్రార్థించినచో బ్రహ్మశ్రీ తిరుపతిశాస్త్రులగారుసహా మీరు వస్తారనునమ్మకముతో నిచ్చట నీనెల 19, 20 తేదీలను తమరుభయులును శతావధానము సల్పుటకు నేర్పాటు చేసినారము గాన మీరు దప్పక 18 తేదీకే దయచేసి మమ్ము నానందింప జేయ మిక్కిలిగా బ్రార్థించుచున్నాము.

సంత యుదారతాగరిమ యంటనిశిష్యులు బ్రహ్మశాస్త్రిస
త్రాంతర భోక్తలందుఁ గల రంచనుకోకు కుమార! చెప్పితిన్. ౧౧౯

(6) బ్రహ్మగురుపద్యము.

ఉ॥ అమ్మహనీయుపే రహరహమ్మును నీవును భావయాన్ జప
మ్మమ్ముగఁ జేయుచోఁ గృతము నీగతిఁ జేసినపాపమెల్లనున్
నమ్మయి పోవు నట్లొ నరువన్ బ్రయతింపుము రామదేవుపా
దమ్ములు వొల్చు క్షేత్రమునఁ దానమొనర్చి పొనర్పు మిక్రియన్. ౧౨౦

తిరుపతి శాస్త్రిగారిని తీసుకొని మీరు తప్పక వత్తురని నమ్మకముతో కొన్ని ప్రయత్నములును జేసియున్నారము. కావున తమరు తప్పక రావలయును. చిత్తగించవలయును.

ఇట్లు విధేయులు

రంగాచార్యుల హనుమయ్య
(జిల్లాకోర్టుప్లీడరు.)
వేలమూరి వెంకటసుబ్బారావు,
జిల్లాకోర్టు శిరస్తాదారు.

గుంటూరు. 15-8-1911

...రైలుదగ్గరనుండి గ్రామములోనికి సకలసంభ్రమములఁ దీసికొనిపోవలయునని కుతూహల పడుచున్నారు. గనుక తాముభయులు సమకాలమున నే వత్తురని యెంతును.

శిష్ట్లా హనుమచ్ఛాస్త్రి.

....తమకు లోగడ యుత్తరము వ్రాసియుంటిని ప్రత్యుత్తరము చేరలేదు. మరచినారనితోచెడిని. తమరు రేపుసాయంత్రము బయలుదేరి యల్లుండి గుంటూరికి చేరెదరని వుత్తరము వచ్చినట్టు తెలిసినది. తమరు శ్రీతిరుపతిశాస్త్రిగారు ఒకసారిగా గుంటూరుకు దయచేసినయెడల వుత్సవరూపకముగా గ్రామములోకి తమరిని తీసుకరావలయునని నాకోరిక. దీనిచేతనే యీసాయంత్రము శ్రీహనుమచ్ఛాస్త్రిగారిని యీవిషయమై తమకు వ్రాయమంటిని. శుక్రవారము సాయంత్రముకు బెజవాడరయిలు స్టేషన్ వద్ద సత్రమువద్దకు తమరుదయచేసిన యెడల నేను శ్రీతిరుప

చ॥ ధవళగిరిన్ మహామహుఁ డతం డొకసత్త్రము వెట్టి శిష్యులన్
గవులను జేయుచున్ సుఖముగా మఱి వారికి నర్థికోటికిన్
బ్రవిమల మన్నదానము నపారముగా నొనరించెఁ దద్గురున్
వవిలిన శిష్యుఁ డించుక యుదారత నేర్పు టదేమి లెక్కయా. ౧౨౧

ఉ॥ అమ్మహనీయునింట నెల యయ్యెడు నంతకు నొక్క పుట్టెబి
య్యమ్ము సుమారు వారుఁ దమదైన కుటుంబముగాక శిష్యసం
ఘమ్మతిథివ్రజమ్మును సుఖమ్ముగ భోజన మాదరింపఁ బు
ణ్యమ్మన బ్రహ్మపండితునికన్న మఱొక్కని కెన్న నున్నదే. ౧౨౨

ఉ॥ ఉన్నది రెడ్డిసీమ, తమ కుండెడి దించుక వృత్తి, దాని కె
న్నెన్నియొ యోగముల్ కుదిరెనేని ఫలించు, ఫలించు దానిలోఁ

తిశాస్త్రిగారు కలసి అందరము శనివారము ఉదయము గుంటూరు చేరుదము. గుంటూరు స్టేషనువద్ద స్నేహితులందఱు తమరాకకు యెదురు చూచుచుందురు గనుక యీప్రకారము చేయుదురని నాకోరిక. గుంటూరు. 15-8-11

మజుందారు వెంకటహనుమంతరావు.

...తామున్ను ఆరోజుకు యిచ్చటికి దయచేసి సభ జరుపగలందులకు మిక్కిలి వేడుకగలవారమై యున్నారము.

యిట్లు విధేయుడు,

15-9-1911.

తూములూరి కోటయ్య,

పినపాడు, మారీసుపేటపోస్టు.

గుంటూరు.

4-11-11

...12-12-11 అద్దంకిలో అవధానమట వత్తురా? నత్తెనపల్లికి వచ్చే ఆదివారం రాగలరా? ..

రంగావఝ్ఝుల హనుమయ్య.

☞ ఇట్టి యాహ్వానపు టుత్తరములు కొల్లలు గాని గ్రంథవిస్తరభీతిచేత నేమి చాదస్తులనుకొందురనియేమి, యింతతో విరమింపఁ బడుచున్నవి.

విన్నది గాక తా రయితుదెచ్చి యొసంగుఫల మ్మదెంత హా
చ్చున్నను వీరికొక్క నెల రూపునొ? రూపదొ సందియ మ్మగున్, ౧౨౩
క॥ ఆయనమహాత్ముని భార్య గ, దా? యిల్లాలనఁగ నాఖ్య యన నేల? నిజం
బే యన్నపూర్ణ యాపె వృ, ధా యుంతురె యట్టి పేరు తజ్ఞులు పెద్దల్. ౧౨౪
ఉ॥ చెన్నఁటి చూపు చూచి యొకశిష్యుని నేనియు నేమిరా! యటం
చు న్నిరసించి పల్కు దిది చోద్యము, దేశికభార్య లిట్టివా
రున్నది వింటిమే? మఱియు నొక్కటి, లోకులు తన్నుఁ దిట్టినన్
సన్నుతిఁ జేసినన్ సమము సాటి మఱెవ్వరు? బ్రహ్మరాణికిన్. ౧౨౫
ఉ॥ "జాతకచర్య"యందు గురుసంతతిఁ దెల్పెడుపట్ల వీరివి
ఖ్యాతిని విస్తరించితిని నక్కడఁ జూడఁ గలాఁడ విందులోఁ
జాతకపారి తచ్చరిత పారము నీకును నాకు బావకుం
బ్రాఁతదానంగులన్ దొలిచి భద్రములన్ గలిగింప నెత్తితిన్. ౧౨౬
శా॥ ఏనే కాదు మఱొక్క శిష్యుఁడును మాయీసద్గురుబ్రహ్మవి
ద్యానాథున్ సురభాషలోఁ దెలిపి కార్తఘ్న్యాఘభారాపహా
ధీనానూనవచస్సతన్ బరఁగెఁ దద్దివ్యద్వచోధార, ని
త్యానందాత్ముఁడు సద్గురూత్తముఁడు,ని న్నత్యంతమున్ బ్రోచుతన్. ౧౨౭
ఉ॥ ఎంతటి పాపమేసి రచియించును గాక కృతఘ్నుఁడై బుజా
స్వాంతు గురూత్తమున్ దెగడి వర్తిలుఁగా కలచర్ల బ్రహ్మవా
క్కాంతుచరిత్రమున్ జదివి కాఁగలఁ డుత్తముఁడంచు నెంచు మ
త్స్వాంతము, తచ్చరిత్రము కృతఘ్నుఁ గృతజ్ఞు నొనర్పఁ జాలదో. ౧౨౮
క॥ ఆచరిత వ్రాసినతఁడును, నాచినతండ్రి కొమరుఁడును నాకడఁ దిర్వ
త్యాచార్య నొద్ద శిష్యత, నోఁచి పిదప బ్రహ్మసేవ నోఁచి రెఱుఁగు మీ.
క॥ కానన తండు నతీర్థ్యుఁడు, మానిజశిష్యుండునగుట మాకడకల* బ్ర
హ్మనూన చరిత నంపెను, దీనిని ముద్రింపుఁ డని విధేయతకలిమిన్. ౧౩౦

---

*శ్రీచర్ల బ్రహ్మగురువరచరిత్ర సంగ్రహము.

...శ్లో॥విద్యావాసగృహం పరోపకరణోత్పత్తిస్థలం సత్కృపో। పష్టం పుంజిత సత్త్వ మున్నతయశఃకాయం ప్రతిష్ఠాలయం। రాజత్సద్గుణరత్నరోహణగిరిం భక్త

చ॥ అలచరితంబునీకుశుభచూపని కొంతయుఁ జాలునంచు ని
మ్ములఁ గొనికొంత యియ్యెడల ముద్రితముం బొనరించువాఁడ రో

స్వరూప మ్ముదా। విద్వద్బృన్దవతంస మాత్మని భజే బ్రహ్మాఖ్యవిద్యాగురుం॥ 3॥ శ్లో॥యచ్చాకృత్య మనుష్ఠితం యదనృతం ప్రోక్తం యదంహః కృతం। వాక్చిత్తావయవై ర్విసర్గఖలసంసర్గప్రమాదాదిభిః। వక్ష్యే బ్రహ్మగురోః పవిత్రచరితం తత్పాపవిచ్ఛిత్తయే। నాఽ న్యస్మా ద్దధికో గురో రితి ఖలు జ్ఞానప్రదాతా యతః॥ 4॥ ...శ్లో॥గోదావరీమండలరాజమానో నీలర్ష భగ్రామవర (కటియెద్దు) శ్చకాస్తి। ఆరాచ్చ విద్యాధరతీర్థవర్యా, ద్యత్రాఽ విరాసీ ద్భగవాన్ కుమారః॥ 7॥ శ్లో॥ద్విజ స్తస్మి న్నేకోఽ వన దుపవన ద్రావిడవరః। ప్రసిద్ధో వీరాఖ్యో జనిముపగతో లోహితకులే। లసచ్చర్లోపాఖ్యో నియమితమనా స్సం చ్ఛుచిరపి। హ్రదాలోకేకుర్వన్దినకరనతీ ర్భక్తికలితః॥ 8॥శ్లో॥ప్రాణాంభోనిధిరంధ్రవారిధిమితే ష్వబ్దే ష్వతీతేషు స। త్స్వకల్యాదిచ శాలివాహనశకే షట్పాస్త్రమాసీందుషు। క్రోధ్యబ్దేచ సహస్య మాస్యథవళే పక్షే తృతీయే తిథౌ। జజ్ఞే తస్య చతుర్థసూను రిహచాఽ ముత్రాఽర్థసంసాధకః॥ 9॥ శ్లో॥ధాత్రీణా ముపబృంహణా దుతలసద్ధర్మస్యపుణ్యస్యవా। విద్యాయా అథవా నచే దధిగతబ్రహ్మైకభావస్థితేః। యద్వాఽశేషజనోపకారకకలాశాలాదినిర్మాణతో। బ్రహ్మేత్యుత్తమనామ సార్థకతయా పిత్రాఽస్య నిర్ధారితం॥ 10॥ ...శ్లో॥వారాణసీం। జిగమిషుః పరిశిష్టశాస్త్రః। పారాయ భూసురవరస్స గురోరనుజ్ఞాం। లబ్ధ్వాతికౌతుకయుత స్తదను ప్రతస్థే। పౌరైస్సతీర్థ్యనివహైరపిభూష్యమాణః...శ్లో॥ ఏవం పరత్రాఽ త్ర సుఖైకహేతుం।వారాణసీం పణ్డివరో వివేశ। దేశాచ్చ దేశం విచరన్ జవేన। విశ్వేశగఙ్గాబుధదర్శనేచ్ఛుః॥31॥ .....శ్లో॥కాశీనాథబుధో హి యద్గురువరః కాశ్యాంపశిష్టాయితో।యచ్ఛిష్యస్సకలార్థవిద్గురుయశాః శ్రీబాలశాస్త్రీ మహాన్। ఏవం శ్రీహరిశాస్త్రిసత్తమగుణో వాక్యార్థచాన్ద్రీకరః। కాశ్యాంభూషనిషేవితో వ్యజయత శ్రీరాజరామో బుధః॥34॥ శ్లో॥సంఖ్యావత స్తస్య వటు స్స సన్నిధౌ। వ్యాఖ్యానకోశాన్ పఠితుంప్రచక్రమే। సఖ్యాదృతస్స న్విబుధేన్ద్రమండలీ।ప్రఖ్యాతకీర్తిః కలితః కలాగుణైః॥ 35॥ ... శ్లో॥అత్రాన్తర్విజసహజేన పత్రికాఽస్య। దాహూతః పరిణయమస్య కర్తు మారాత్। గుర్వాశీర్గణపతిపూజయో స్తదాత్వే। ప్రత్యక్షం ఫలమివ దర్శితం జనానాం॥ 41॥ ...శ్లో॥ఇతి షోడశవాసరా నుషిత్వా। నిజగేహే స్వవివా

ష్యులు గురుపట్ల నిట్టిసుమీ కొందఱు శిష్యులు వ్రాయువ్రాఁతః లే
ఖులుఁడును పాడువ్రాఁతలకు గా దిగఁ దంచిది చెప్ప నొప్పగ౯. ౧౩౦

హ సంభ్రమేణ। నిజసోదరదుర్గపండితేన। ప్రతిగస్తం ఖలు నిశ్చికాయ కాశిం॥ 52॥ ...శ్లో॥షట్సు శాస్త్రేషు షడంగేషు షడ్భాషా షణ్మతేషు చ। ప్రజ్ఞా యస్య స్థితా తస్మై బ్రహ్మంతర్వాణయే నమః॥ 61॥...శ్లో॥ఇత్థ మేవ నృపసన్నిధౌ బుధైః। శాస్త్రపద్ధ వపరీక్షితో భవ౯। శ్లాఘితో బహుమతస్సభాస్థలే। నిర్జగామ బుధనిర్జయాయ సః॥ 67॥ శ్లో॥ అయోధ్యాకురుక్షేత్రనేపాలగంగో।త్తరా న్సైన్యద్వనాథం జగన్నాథతీర్థం హరిద్వారకేదారబృన్దావనాద్యం। మహాక్షేత్రజాతం సిషేవే సుధీరాట్॥ 68॥ ...శ్లో॥దూరేణ కాలనియమేన బహుద్విజానాం। కోలాహలేన నియతాశనభోజనేన నత్రేషు భుక్తి రధికశ్రమకారిణీతి। జ్ఞాత్వైష శిష్యనివహాయ దదాతి చాన్నమ్॥ 72॥...శ్లో॥ఇతి జగదుపకారస్య। ప్రతిపద మఖిలైస్స్తు నుత్యమానస్య। పరిణామశూల బాధా ఽపరిణతవయసోఽపి దేశసంచారాత్॥ 78॥...శ్లో॥ శనకై రగమద్విద్వాం త్స్వగ్రామం "సుకడియద్ద,,నామానం। శ్రీరామో వనవాసాదివ సాకేతం నృణాం ప్రమోదేన॥ 97॥ ...శ్లో॥ స్వసాల్యకః పఠితు మారభతాఽగమం యః। శాస్త్రాణి పాఠయతి శిష్యగణం స్వవశ్యాత్। విద్యార్థితాం తిరుపతిః కవివేంకటేశౌ। యా తౌ చ యా కవితయా గురుకీర్తిసాన్ద్రా॥ 101॥ శ్లో॥ కింను తచ్ఛాత్రనామాఖ్యా యా స్యాత్ఫలం। తస్య సంఖ్యా మతీతాగతా చ్ఛాత్రితాం। చిత్ర మేత న్మహాత్తే ష్విష్టైకోఽపివా। ప్రాకృతోఽపండితో నాఽభవత్పశ్యత॥102॥ ...శ్లో॥మహానద్యా రోధశ్చిరపరిచరియా దత్రిచ మహా। నదీతీరే వాసం మనసికలయ న్పండితవరః సహచ్ఛాత్రై ర్గాతమ్యఘుహరతటే వస్తు మనసా। నిజగ్రామా ద్వాసం ధవళగిరి పాదే ష్వలభత॥ 105॥...శ్లో॥ న కేవలం ఛాత్రగణాయ భోజనం। దదాతి పాంథావళయే చ సన్తతం। తత స్తదీయం సదనం సమీర్యతే। న పాఠశాలేతి న సత్ర మిత్యపి॥ 107॥ శ్లో॥రాత్రౌ త్రియామా సమయే ప్రబుద్ధః। క్రమేణ శిష్యానఖిలాన్ప్రబోధ్య। శాస్త్రాణి సంపాఠయితుం ప్రవృత్తః। స్వమాపయే ద్ద్వాదశఘంటికాన్తే। 108॥ శ్లో॥ వ్యాఖ్యానేష ను పాఠయన్ప్రథమత స్తద్వాశ్రితకాం ఛాత్రవయే, త్పశ్చాత్తానపి పాఠయం స్తదధికాం త్సంశ్రావయే ద్బోధకృత్। ఏవం సర్వకలార్థినాం క్రమవశా త్పాఠాం త్సమాప్య స్వయం, మధ్యాహ్న దథ తా న్పరస్పర మహో పాఠా న్సున శ్చింతయేత్॥ 109॥ శ్లో॥చిత్రం కేచన కావ్యనాటకమహాలంకారచ

బ్రహ్మగురుపర్వము.

ఉ॥ గుణశక్తిన్ బరఁగు ప్రచారనిరత ప్రాభావనీపాల సం
కారణప్రాప్త యశోభిశోభి జమదగ్న్యాన్వయోద్భవున్ దెల్పు నా

మ్నాప్రముఖ । గ్రన్థా న్వ్యాఖ్యాతక శిష్యవర్గసవిధే సమ్యక్ప్రశస్తోఽనిశం। సాహిత్యప్రచు రాస్తత స్స్వవినయం బ్రహ్మాఖ్యసూర్యస్సితే। శ్రీమద్వ్యాకృతి మధ్యగీషత కిమ స్య స్యాత్తత్కలాకాంక్షిణాం॥ 110॥ శ్లో॥ యాదృక్ప్రేమగురో స్స్వశిష్యనివహే గురావ్య స్తతోఽప్యన్వహం, ఖ్యాతైః కిం సుతనిర్విశేషమపి తౌ సంపశ్యతో దంపతీ, దూరే బంధుజనా న్విహాయ పితరౌ దేశంచ విద్యార్థినాం, బాలానాం కిము సౌఖ్య మస్తి గురునతాకారుణ్యతోఽన్య ద్భువి॥ 111॥ శ్లో॥ శ్రీకాశీసంప్రదాయానుభవ మనుసృత స్తత్రివిద్వద్వరిష్ఠో, వర్షేవర్షే స్వశిష్యైర్గణపతినవరాత్రోత్సవం కారయిత్వా, భూరిద్రవ్యవ్యయేఽపి స్వయ మధికయశోభాజనం స న్మహాత్మా, కాశీతోఽప్యన్నదానం సమధిక మితిసంశ్లాఘితో బోభవీతి॥ 114॥ శ్లో॥ దానం కలావమృతసాధన మిత్యవోచన్, దానే ష్వనుత్తమమితి న్కృత మన్నదానం, ప్రత్యక్షభూతపరితృప్తినిదాన భూత, మిత్యన్వహం పరితనోత్యమితాన్నదానమ్॥ 115॥ శ్లో॥ ద్విజో భూత్వా కిం స్యాత్ఫలమిహ నచే చ్ఛాస్త్రపఠనం, నశాస్త్రైర్నా స్త్యర్థో నయది పరసంబోధనరతిః తయా నాప్యస్త్యర్థో యది న సదనుష్ఠానపరతా, పరంతత్త్వా సాఽపి ప్రకృతవిబుధేఽస్మి న్విలసతి॥ 116॥ శ్లో॥ నిస్స్వాననన్యగతికా నితరా న్ద్విజాతీ, స్విద్యార్థినశ్చ కృతదారపరిగ్రహాంత్స్వః। కాశ్యామివ ద్విజనిమన్త్రిత ప్రదాన, లబ్ధాతిదోషహారణాయ కరోతి విద్వాన్॥ 117॥ ...శ్లో॥ మర్త్యే మర్త్యే కేనచి ద్ధేతునాఽయం। భక్త్యైవ రోఫజైత్య ర్లడ్డుకై రన్నదానం। భూదేవానాం సంభ్రమా త్సంతనోతి। ప్రాజ్ఞస్యాఽస్తేభూతతృప్తేః పరంకిమ్॥ 125॥ శ్లో॥ అశాశ్వతో దేహ ఇతి ప్రసిద్ధం, భూయాత్థిరే ఉమ్మత్రమపాఠశాలా, ఇతీవ మత్వాస్థిరజీవనార్థం, స్థిరాం సమార్జ్య స్థిరకీర్తిరాసీత్॥ 126॥ శ్లో॥ చిరం ద్వాదశవాసరేషు మిళితాన్ గోదావరీపుష్కర, స్నానార్థం ప్రతిపజ్ఞి చోపదిశతో విప్రాం త్స్వహస్సాధకాన్, నాఽలోచ్య శ్రమమున్నతం ధన మయుం సంపాద్య భక్త్యాదభి, స్సంతర్ప్యాధిక పుణ్య మాప భువి కిం దృష్టః క్వచి త్తత్సమః॥ 127॥ ...శ్లో॥ వికారినామాఽసువికారకారీ, సమాగతష్షట్గ్రహకూటతోఽబ్దః, పుణ్యో వ్యయం బ్రహ్మగురో రతీవాఽ, సహిష్ణునాజ్ఞప్త ఇవాబ్జజేన॥ 129॥ శ్లో॥ భూదేవాయుతతర్పణం దశదినైర్గోపాదతీర్థోజ్జ్వల, త్కొవ్వూరాఖ్యపురేఽస్మి న్ప్రవిలసచ్ఛ్రీకోటిలింగస్థలే. క్షేత్రే పాదగయాహ్వయేఽపిచ నిజశ్రే

కదరే? యిట్టిఁడ వెట్లు శిష్యుఁ డయితో? యంతేవసద్ధర్మకు
ర్మరణోపజ్ఞదురుద్యమక్వథితధీరవ్రాతచేతోంబుజా. ౧౩౧

మ॥ గురుభక్తిప్రథితుల్ మహామహు లనేకుల్ సర్వలోకైక దు
స్తరవిస్తారిత నిస్తులైన ననితాంతధ్వాంత నిర్మూలనా
పరభాస్వత్తప భానరుల్ వాలుచు నికాలంబునన్ నాకు నీ
పరరే? శిష్యుఁడ వెట్టులైతివొ కదా? యాచార్యనిందావహా. ౧౩౨

తాద్రిపుర్యాం తథా, కర్తుం బ్రహ్మానుధీ రియేష జగతః క్షేమాయ కామాయచ॥ 130॥ శ్లో॥ నవగ్రహ జపగ్రహ ప్రభు నమస్క్రియా వేదన, త్పురాణపఠ నాధిభి స్సవది గోపదక్షేత్రకే, సుతర్పయితు మన్వహో దినసహస్రవిప్రోత్తమా నుపాక్రమత బాహుళ ప్రథమనాసరే పండితః 131॥ శ్లో॥ జగత్త్రయత్రో బతప్రవిర తాజగత్త్రైమక్రి, ద్వ్యధోత్త మవినాశనే జగదుపప్లవ స్స్యాదితి, తదష్టమదినే బుధం జ్వరబలేన సంపీడితం, కృపావిరహితా ముహురుపస్కృ రకార్ష రుగ్రగ్రహాః 132॥ శ్లో॥ దశమ్యాం కృతార్థస్థితో బ్రహ్మవిద్వాన్ సుపక్రాన్తమన్త్రాదిశాన్త్రిం సమాప్య, సుభు క్తేషు విప్రేషు పశ్యత్సు తుష్యన్। పరిత్యజ్య దేహం గతో బ్రహ్మణైక్యం॥ 133॥ శ్లో॥ దివంగతే బ్రహ్మబుధేథ రాఽసీ. త్పుశబ్దహీనా బతధర్మశూన్యా, కలార్థివర్గో విఫలో బభూవ। క్షుధాతురః పాన్థగణ స్తదాఽసీత్॥ 134॥... శ్లో॥ తత్పాలః పఠితాగమ స్సుగుణభా, క్ష్వివిశ్వనాథో బుధః స్నిత్వా తత్రత దార్జితావనిఫలై ర్వర్షాశనై స్స తర్పృతైః. విద్యార్థిప్రకరం యథాకథ మథో తత్పారశాలాగతం, విద్యాబుద్ధి యుతం కరోతిహి గురో ర్థనృత్వమాపాదయన్॥ 136 శ్లో॥ వేమూర్యపాఖ్యనరసింహ కృతం సభక్తి, శ్రీబ్రహ్మపండితచరిత్రమిదం పవిత్రం, యావద్దివాకరనిశాకరతారక శాళి। స్తావ జ్జయే త్పుఖయుతా మనుజా భవేయుః॥ 137॥ శ్రీ. శ్రీ. శ్రీ శ్రీ. శ్రీ.

(శ్రీగురుబ్రహ్మైక్యమునుగూర్చి మేము చెప్పినది.)

మ॥ కలిమానం బాకర్ణియెదువే లరుగ నేకత్రస్థసప్తగ్రహం, మ్ములకున్ శాం తి నొనర్చుచున్ శ్రమ లవమ్మున్ లేకయే బ్రహ్మముం గలిసెన్, బ్రహ్మగురూ త్తముండు దశమిన్ గంజాప్తవారంబునన్, ఖలసంచారి వికారి కార్తికవళక్ష శ్రీకపక్షమ్మునన్, తి॥ వెం॥

మ॥ ఒకఁడుండెన్ గనుఁడొకఁ డిట్టియీకలిని నీకో శిష్యుఁ డుల్యుండు పా
య నుపాధ్యాయునిఁ గొల్వకున్న నతఁ డత్యంతమ్ము పాపాత్ముఁడం
చకటా! వ్రాసెడియంత సాహసి; మదీయాఘప్రభావంబె నిన్
వికలాత్మున్ బొనరింపఁబోలునుజుమీ! వేత్తృత్వసత్తాఖనీ. ౧౩౩

శా॥ నీకున్ జికిత్సన యీకృతఘ్నతను నేనే నేర్పినట్లే తుదిన్
లోకుల్ వాకొనువార లేమొ! యని లోలోఁ జింత నేఁ గాంతు వి
ద్యాకల్పద్రుమ లస్మదీయగురు లేతన్నింద రాకుండ నా
పాకం బేర్పడఁగా వచించి ననుఁ గాపాడన్ బ్రియత్నించుతన్. ౧౩౪

ఉ॥ ఏకుటిలంపుఁ బాపములు నీయఘతుల్యము కావు భారత
శ్లోకము లిట్లు చెప్పు నవి సూరివరుల్ శిరసావహింత్రు నా
శీక, *చరిత్రలోఁ గను మశీకము గాఁ దలపోయఁబోకు మా
రా! కలికాలమేని యఘ మంత సహింతురె ధర్మచింతనుల్. ౧౩౫

చ॥ గురుఁ డొకచో సహేతుకము కొండొక వేఁడిమి నూనుఁగాక క్రో
ప రసము తగ్గఁ జేయుట కుపాయము లుండవె? తానిమీసముల్

---

*(మహాభారత శాంతి పర్వమునుండి)

శ్లో॥ బ్రహ్మఘ్నే చ సురాపే చ చోరే భగ్నవ్రతే తథా
నిష్కృతి ర్విహితా రాజన్ కృతఘ్నే నాస్తి నిష్కృతిః
కుతః కృతఘ్నస్య యశః కుతః స్థానం కుత స్సుఖం
అశ్రద్ధేయః కృతఘ్నోహి కృతఘ్నే నాస్తి నిష్కృతిః॥

(తెలుఁగు భారతము నుండి.)

క॥ అని చెప్పి తాత యిట్లను, మనుమనితో నాదరమున మఱియును బ్రహ్మ
ఘ్నునకును నిష్కృతి గలుగును, వినుము కృతఘ్నునకు లేదు విమలచరిత్రా.

క॥ ఆరయ మిత్రద్రోహము, దారుణ మగుపాతకము కృతఘ్నతకంటెన్
వైరము గొని విడువ వలయు, నారెండు తెఱఁగులవారి నాప్తులనైనన్.

§(స్కాందోత్తర ఖండస్థ గురు గీతనుండి.)

శ్లో॥ శివక్రోధా ద్గురుస్త్రాతా, గురుక్రోధా చ్ఛివో నచ
తస్మాత్సర్వ ప్రయత్నేన, గురో రాజ్ఞాం న లంఘయేత్॥

బెఱుకుట, వానిగ్రంథములు వెక్కిరిపించుట "వేరు" లాటయున్
జరిగెనె యెన్నఁడేని? యొకఛ్ఛాత్రు నుదాహరణంబు చూపెదే. ౧౩౬

ఉ॥ ఊరక యుందు నేని యఘ మూరక యుండదు నీకు బాధకం
బై రహిఁ బీడ వెట్టు నది యస్మదభీష్టము గాద యిప్పుడో
కారణ మూఁడి కాల్గఁ బడఁగాఁ జనుదేరక యుఁదుగాక నీ
దూగచన్ గుఱించి మది దుఃఖము చెంది సుఖింతువా పయిన్. ౧౩౭

చ॥ ఎఱిఁగి యెఱుంగ కేయఘము నేని పొనర్చియుఁ బిమ్మటన్ జనుం
"డరరె? యఘంబు చేసితి నటం చొకకొంత మదిన్ దపించి దు
స్తర మగుపాపమేని యును దాఁటఁగఁ జాలెడిఁ బైకిఁ బావమున్
బొరయుట తెల్పనేని సరిపోయె నిరాగసుఁ డాతఁ డంతతో. ౧౩౮

ఉ॥ ఎన్నఁటికేని గాల్గఁ బడుటేఁ సదుపాయ, మఘంబు నాఁడె పో?
సన్నగిలున్ గురున్ దెగడుసాహస మూని యెదో లిఖించి నం
పన్నగృహస్థు లౌజనులమన్ననఁ గైకొన వెవ్వరో నినున్
"బన్నము బాగు బా" గనినఁ బాడకు నోరికి వచ్చినట్లుగన్. ౧౩౯

ఉ॥ చెప్పెడివారు నీ కకట! శ్రేయము గూర్చెడివారు గారు నా
చప్పనికూఁత లే తుదకు సద్గతిఁ జూపును నీకు; సూర్యరా
విప్పుడు నిన్నుఁ గైకొనుటకేనియు నే నిడుచప్పకూఁతలే
తప్పక కారణంబు సుమి తప్పదుత్రో విఁకనేని వీడుమీ. ౧౪౦

(7) ఆత్మవైభవపర్వము.

ఉ॥ నన్నను గారవించు నరనాథులు లే కొకసాఁకు పన్ని నీ
యున్నపదంబునం దెటులనో పడ నెంచితి నంచు నెంచ కెం
దు నన్నను గారవించు నృపతుల్ శత మన్నను లోక మొప్పు నీ
వన్నను విశ్వసింపవలదా? యిలఁ దా నకలం బెఱుంగదా. ౧౪౧

ఉ॥ అప్పనృపాలుఁ డింక నొకయబ్దములోఁ దన పోకెఱింగి పేల్
చిప్పిల "శాస్త్రిగారి కెటు చేసితి వార్షిక మెల్లకాలమున్
దప్పక యట్టులే యిడుఁడు నాకు ముదం బగు దానఁ జేసి" యం
చొప్పఁగఁ జెప్పె నీ, వెఱుఁగవో సుత! కోకిల వైతి వంతకే ౧౪౨

సా॥ వెలగదుర్రు, తణుకుతాలూకా.

---

(1)...కలకత్తా చేరినాను, తమగీరతము వినవలయునని యిచ్చటి యాంధ్రవిద్యార్థులందఱు నువ్విళ్లూరుచున్నారు. కాన యీజాబు చూచినవెంటనే తమగీరతము నీక్రింది విలాసమునకు పంప ప్రార్థించుచున్నాను.

(2)...గీరతమును శిరసావహించితిని ఆ గ్రంథరాజము నొకపరి చదివి తనివిదీరక యవకాశము చిక్కినప్పుడెల్ల నందలి భాగముల మాటిమాటికిం జదివి యానందించుచుంటిని.

Cantu Subbavadhany
191 Bow Bazar
Callutta

క॥ కల రెండతేని శిష్యులు, కలిలో నాకుఁ బలె నితరకవులకు మఱి వా
రలకున్ వారికిఁ గలహము, గలుగని దెటు! నీకు నాకుఁ గలిగిన దట్టుల్.

సీ॥ నారాయణాస్త్రమ్మునకు నమస్కారమ్ము శ్రీకృష్ణుఁ డానాఁడు చేయలేదె
భీష్మసాయకవహ్ని బిట్టేర్చి మండంగఁ గృష్ణుని ప్రతిన చెట్టైకలేదె,!

......గీరత సందర్శనార్థమై చంద్రచకోర న్యాయముగా వేచుచున్నాడను. వేగిరమంపకోరెదను. చిత్తగించవలెను.

K. V. Kristna Rao

చీరాల ది 30-6-12

......గీరతము అనుమహాగ్రంథమును వకటి నాకు పంపకోరుచున్నాను యీగీరతము నేను చదివి జన్మసాఫల్యము చేసుకొనుటకై వ్రాసుకోవడమయినది.

తేలప్రోలు సుబ్బారావు వ్రాలు.

......మ॥ వెన్నంబోలిన మీకవిత్వ మొకబల్ విందయ్యె మిమ్మిప్పుడే, గన్నారంగని నే భవన్మధుర వాగ్వ్యాఖ్యానవ్యాలోకనో, త్పన్నానంద విచిత్రచారుమణి సౌధంబెక్కఁ గాంక్షింతు ర, మ్మన్నన్ వచ్చెదఁ జెళ్లపిళ్ల వరవంశాగ్రణ్య ముక్తామణీ . సీ॥ అష్టావధాన శతావధానము లనువని చిన్ననాఁడె నేర్చినది కాదె వాగ్వాదమందు విద్వాంసుల గెల్చుట కరతలామలకమ్ము కాదె, రసవత్ప్రబంధ నిర్మాణ చాతుర్యమ్ము తమకు స్వార్జితమైన ధనము కాదె, దిక్ప్రథసంచర కీర్తి మీకొక స్వయంవరలబ్ధయౌ ధర్మపత్ని కాదె, గీ॥ యనుచు నుతులను సామాన్యజనమె కాదు, వైరులకునైనఁ జేయకతీరదనుచు, నాకుఁదోఁచెను సత్కవిలోకతిలక, వేంకటేశ్వర కవివర్య! వినుతచర్య. చ॥ మఱియొక చిన్నవిన్నపము మన్నన చేసెద రంచునెంచి యి, త్తెఱఁగున వేఁడుచుంటి భవదీయకృతివ్రజమందు సత్సుధా, కిరదకలంక సంఘటిత గీరతముం బరికింప వేంకటే, శ్వరకవివర్య! మీకృతులు సర్వముఁ జూడఁగ వేడ్క యయ్యెడిన్.

ఇట్లు ఆకొండి వెంకటశాస్త్రి
బొబ్బిలి సంస్కృతపాఠశాలాపండితుఁడు.

పదునెన్మిదవనాఁటి పడుచుపాఱునిబారి కెదఁగొంకి పాఱఁడే కృష్ణుఁ డెటకొ,
నైంధవవధకు నాచార్యు మ్రొక్కింపఁడే శ్రీకృష్ణుఁ డా నాఁడు క్రీడిచేత,
తే॥గీ॥ నిజముగానామసామ్యంబునీదుబావ, మఱఁదికృష్ణునకున్న సమ్మోహితుగుణము,
గూడ నున్నను గీర్తి చేకూఱునీఁడు, ఎట్టులో నిన్నుఁగాపాడి యేమిఫలము.

......వి. పి, సంతోష పూర్వకముగా 1-8-0 చెల్లించి పుచ్చుకొని గీరతంచదివి పరమానందమును పొందినాను. రెండవ భాగముకూడా త్వరలో అచ్చువేయించి పంపించ గలందులకు కోరుచున్నాను. మ॥ రా॥ శ్రీ. వె॥ రా॥ గ్రంథమాలద్వితీయ గుచ్ఛకములో శృంగభంగమందు (5)వ పుటకడపటిఉత్పలం "కౌముదిఁ జేతఁబట్టి"యను పద్యము మొదలు నాలుగు పద్యములుచదివినంతనే వారివాక్యలయందు సందేహముతో నుండిన మమ్మును మీ గీరతమువల్లను సంశయ నివృత్తి చేసినందుకు చాలా సంతోషముగా నున్నాను.

P. Ganardanam, Naidu.
Baruva Post
Ganjam District.

కేశ్నకుర్తి, ముమ్మిడివరం పోస్టు. ఆకొండి సుబ్రహ్మణ్యం కృతానేక నమస్కారములు.

......గీరతం అచ్చుపడినట్టుగానే పంపిస్తామని వ్రాసినారు కాబట్టి అచ్చుపడినట్టు

విన్నాను:...యీ గీరతంలో సర్వాంశములున్న వున్నవనిన్నీ బహుబాగా వున్నదనిన్నీ, చూచినవారు చెప్పడంచేత నాకు చాలా కుతూహలంగావుండి యీ వుత్తరం వ్రాసినాను గాన ముఖ్యముగా పంపించకోరుతాను.

ది14-10-12. ఆ॥ సుబ్రహ్మణ్యం.

Nuzvid. 28-7-1912

......గీరతము ఇప్పటివరకు కొంతచదివితిని. యింతవరకు నాకు తీసివేయవలసినపద్య మొకటియు కనుపడలేదు. ఇది నాయొక్క నిశ్చయమైన యభిప్రాయము. (తమయొక్క) గీరతములో 34వ పేజీలో "కృతి" యన్న కంద పద్యములో ప్రాసపోయినటులు నాకుదోచినది. నారయ్యప్పారావు

సీ॥ సకలాగమాంతసంచారి యాకృష్ణుండు సకలాగమాంతసంచారి యితఁడు,
పరమసత్వాసక్త భావుఁ డాకృష్ణుండు పర మసత్వా సక్త భావుఁ డితఁడు,
గాంగేయగౌరవాక్రాంతుఁడా కృష్ణుండుగాంగేయగౌరవాక్రాంతుఁడితఁడు
పూతనానాశనస్ఫీతుఁ డాకృష్ణుండు పూతనానాశనస్ఫీతుఁ డితఁడు.

అయ్యా! 12-7-12, చిత్రాడ.

తమరు పంపించిన గీరతము అందినది. గ్రంథంబు చదివినకొలది మాయుల్లంబపరిమితానందవార్ధిఁ దేలుచుండె, పంచమవేదం బనంబడుభారతంబురీతి మీగీరత పుస్తకంబు పెక్కునీతులచే విరాజిల్లుచుండె. తక్కిన భాగంబులుకూడ అచ్చుపడిన వెంటనే పంపించఁగోరెదను. తమరు కావించిన శతావధానగ్రంథములన్నియు వి. పి. గా పంపించఁగోరెదను. ఇట్లువిధేయుడు

చెలికాని, లచ్చారావు.

12-1-1911, Bezvada.

శా॥ అయ్యా! మీరగు శిష్యకోటికిఁ బ్రశిష్యప్రాయుఁడౌ వీరమ, ల్లయ్యాఖ్యుండు వచించు విన్నపము మీయంతర్యమందుం గొనుం, డయ్యా! యీయన మానరక్ష తమబోంట్లా పూనరే? టూరామకృష్ణయ్యల్ పిన్నలు సర్వధర్మముల, మీరైనన్ గృపన్ మానుఁడీ. ఉ॥ వారలతప్పు తొల్తగురువర్యుల నెన్నకయుంట పిమ్మటన్, దూఱుట; రెంటిలో మొదటి దోసము తప్పని వారెయొప్పిరారె?, వేఱొకదోసమో? తమదు వేసము పోషణ సేసికొంటకా, దారినిఁ బోయిరందులకుఁ బగ్గ చివాట్లిడిరంత చాలదే. తే॥ గీ॥ చాలు మూలయుఁ దగు ప్రమాణాలు లేని వ్యాసములమీఁద ద్వైపాయనార్యుఁ డటు వి, మర్శనము సేయు చున్నాఁడు మరల,మీరు, తగువిధమున శాంతింపుఁడు దయవహించి. క॥ అత్తఱి వారిచ్చిన ప్రత్యుత్తరమును జూచువార లూహింపరె మీ, చిత్తమునకుఁ దోఁచదె! యీ, పొత్తసమానమ్మనుచును భానుతు లీరల్. ఇట్లువిన్నవించు భవద్విధేయుఁడు,

కాశీనాథుని, వీరమల్లయ్య.

తే॥గీ॥ అర్థభేదమ్ముదక్క— లేదతనికితని, కెందు శబ్దంబు లోకగతినే పొసంగు,
నేర్చికొను మాతనిగొనాలు నీకు నిహ వ, రంబులం బ్రతిష్ఠ కభ్యంతరంబులేదు,

క॥ గోవర్ధనుc డాతం డా, గోవర్ధనుc డితcడు వీని కుచ్చితమే ని,
న్నీవిధికిc బ్రిప్పcదవ్వడు, బ్రోవలు నీవింత మును పెటుంగ వెలుcగుదుర్.

31-1-1911, గుంటూరు.

శుభము.

(1)...క॥ శ్రీతిరుపతి వేంకటకవి, భూతేశులు వినుcడు నాయపూర్వపు మనవిన్, మీతెలుcగు గీరతమ్మొక్కc, డీతటి నాకందcజేయుడీ వీ, పీ, గాన్. క॥ అప్పటికాభారతమిcక, నిప్పటి కీగీరతంబు నెన్నోవిషయాల్, నెప్పcగ వెలువడెనని యెద, రెప్పుడు చూతునొ యటంచు నేననుకొందున్. క॥ మీరురచించిన రూప క, భారతభాగములc గాంచి ప్రజ మెచ్చcగదా, గీరతము నెట్లుగాంచునొ, యారయ మీకవన మెప్ప డనదృశమెకదా. ఉ॥ తొలుతటినుండి, తెల్గనిన దూరము గాc జనువారు గూడ మీ, తెలుcగుc బ్రబంధముల్ చదివి, దివ్యతరంబగు తెల్గుc గాంచి పే, శలగతిc దెల్గుcగబ్బముల నల్పcగ సాగిరి కీలెతింగి లో, కులకెటు వంటి మేలు నమకూర్చెడివో కనుcడీ భవత్కృతుల్. ఉ॥ ఎంతటి యూహలేని లగియింపcగ జేయుచుc బద్యమందుc గొం, డంతలు భావముల్ దెలుపు నట్టిపదంబులc గూర్చుచున్ గవి, త్వాంతము సాహితీపదవి నందిరచించి కృతుల్ వధానముల్. వింతగc జేసి మీరు ప్రతిలేని యశంబును గంటిరి ద్వరున్.

(2)...గీరతము కడవఱకుc జూచితిని నక్రమము. నధర్మము. ననందర్భమునై యున్నది. ధారాపూర్వరసాద్యులకు మెచ్చనివారు ముందుపుట్టవలెను.

ఇట్లు శిష్టా హనుమచ్ఛాస్త్రి. గుంటూరు.
తెల్గుపండితుcడు, టౌను హైస్కూల్.

---

(1)...గీ॥ మీ కవిత్వమునన్ బహు మిన్నగునcటా? బహుకవులచేత నస్తుతుల్ వడసినదcటా? పత్రికృతులం గూడనంతోషపఱచినదcటా? భారతమునకుc బత్రియగుగీరతంబు

(2)......మీరంపిన గీరతమందినది. దానినినమగ్రముగా జూచినాను వేంకటరా

ఉ॥ ద్రావిడులందు మూఁగురుగదా! గుణవంతులు, నేను బావయున్
నీవును నర్ధకొందము "మనీషులు నవ్వెడికూళ" తిర్పతిన్
జేవయెటుల్ ఘటించు! గురుశిష్యవినోదము లింత చక్కఁగా
నావలె నీవలెన్ దెలియునా! వెలనాఁటిశతావధానికిన్. ౨౦౮

మ కృష్ణకవులు పాండిత్య మెట్లున్నను అత్యద్భుత బిరుదుపొందిన వారగుటచేతనట్టి వారికి శృంగభంగములు వ్రాయుట లెక్కలోనిది కాదు, మీగీరతమందు మాకు తెలిసిన విషయములు వారివిషయమై వినుండు. (1) గురువును మఱచుట. (2)రిజష్టరుత్తరంతిరిప్పివేయుట. (3) చాటున పద్యములల్లుట, (4)వ్రాసిన మాటకుబదులు వ్రాయకుండుట (5)శృంగభంగములు వ్రాయుట, మొదలయినవి గ్రహించితిమి. మార్గముఁజూపినను తెలిసికొనలేనివారితో నేమి సార్థకము.

చ॥ తిరుపతి మార్గ మిట్టిదని తెల్పఁగ వేంకట నాయకుండు త। ద్గిరివర మెక్కనాఁడిది యొగిన్ గనినారు సువర్ణముఖ్య లీ। తిరుపతి మార్గమిట్టిదని తెల్పితి వేంకటశాస్త్రివీవు త। త్పురుషులు గాంచినారిది కుబుద్ధులు వారలు గాంచ నేర్తురే.

వీరు శృంగభంగములు వ్రాయుటయు, తమక్రింగల్గు పండితమ్మన్యులుమీపైకివివాదమునకు కాల్దువ్వుటయు చూడ మీకవితావనితా శుభసూచకము స్ఫురించుచున్నది. యెట్లన.

ఉ॥ క్షోణిజనమ్ము లందఱు విశుద్ధగతిన్ జరుపంగ "నిత్యక, ళ్యాణముఁ బచ్చతోరణము హాయిగ వెంకటనాథుఁ డందె మీ, రాణిసుకీర్తి సాధ్వియ దిరాపిడిచేసిన రాదు. నిత్యక. ళ్యాణముఁ బచ్చతోరణము హా యిటమీర్గొనినా రుదానిచే. తెలికేపల్లి, రామచంద్రయ్య, వేలూరు, చిలక్లూరిపేటపోస్టు.

......సీ॥ భాష్యముల్ ల్వమహార్చి పలు పొత్తములొనర్చి వఱలు శ్రీశంకర గురులుదక్క. వేదాల వివరించివేనవేల్గ్రంథము ల్వ్రాసుపు విద్యారణ్యమునులు దక్క, ఎనుబది కావ్యంబు లొనరించి శివభక్తపతియైనయప్పదీక్షితులు దక్క. తమి నూటనాల్గు కబ్బములల్లి కృతియైన నీలకంఠాచార్య మౌళిదక్క, తే॥గీ॥భూమినెవరైననిన్నియా పుస్తకములఁ, జారుకవితరచించిరేమీరుదక్క, చెళ్లపిళ్లకులాంభోధి శీతపాద, సద్విసుత బోధ వేంకటశాస్త్రివిబుధ....ఉ॥ గీరతమన్న సర్వగుణ కీలి

శా॥ శ్రీకృష్ణుం డుదయించు హేతువున సుశ్రీ మించె రేపల్లె. నీ
యా కృష్ణుం డుదయించు హేతువున నో? యాకారవల్లీ సమా
ఖ్యాక గ్రామము దుర్యశోభ్య దయ పారావారముం దాఁట లే
కే కాకారతఁ గుందుచుండెఁ గనుఁ గొంటే శిష్యచూడామణీ.

తమూర్ద్వ పాకసారము, వ్వారిగఁ జూచి దానిప్రతివర్ణ సరద్రసపూరమానఁద, ద్భారతవైఖరిం దెగడెఁ దక్కిన భాగము లన్ని పూర్తి గాఁ, గూరిచి వేగ మంపుఁడిది గోరెదఁ దిర్పతి వేంకటేశ్వరా. 1   8-11-12, సోమవారం, గుంటుపల్లి, గోపాలకృష్ణయ్య.

ది 4-8-12 సం॥ కాకరపర్రు.

అయ్యా!!

తమరు చేసిన గీరతము చాలాబాగావున్నదనిన్ని, మిక్కిలి రసవంతముగా వున్నదనిన్ని, మీవాక్కు అనేనరస్వతికి ఈగ్రంథము ముఖ్యస్థానమనిన్ని వింటిని.

చర్ల సూర్యనారాయణవ్రాలు.

ది 30-8-12 యింజరం.

...... ప్రతిపద నీతిదాయకంబగుచు నరన వద భూయిష్ఠంబగు మీగీరతమున మొదటిభాగమును జూచితిని అందు మీరు మీశిష్యులను మందలించి నయమార్గంబు లంగఅవుటకై ప్రయత్నించినయంశములు పెక్కు లున్నవి. కొమరుం డెన్నియ కృత్యము లొనరించినను జనకుండవియన్నియు సహించి యూరకుండు నటుల మీశిష్యులు మీపై యెన్నివ్రాతలు వ్రాసినను మీయశస్సునకు భంగము కలుగ నేరదు. యిదియంతయు దెలియునటుల గీరతము భారతమంత గ్రంథముగా వ్రాయుచుండిరి. యియ్యది జూడంజూడ పిచ్చుకపై బ్రహ్మాస్త్ర ప్రయోగమువలె గన్పట్టుచున్నది. యెవ్వరి శక్తిసామర్థ్యంబు లెట్టివియో సుధీవరు లెఱింగిన విషయమే? మీకు దెల్పునంతటి సమర్థుండను గాకపోయినను గీరతంబింతతో విరమింప బ్రార్థించు నన్ను మన్నింతురుగాక. గీరతం పూర్తిఅయిన వెంటనే ఒకటి నాకు వి, పి. గా బంపప్రార్థించుచున్నాఁడను

సాలగ్రామచింతామణివ్రాలు.

ఉ॥ కాఁకరపర్తి లేఖలను గాంచి సదుత్తర మేదిలేమి వా
ర్నాకు సమీప బంధు లనినన్ జగమొప్పెడి నంచు నెంచియా
సాఁకున దూరదేశగత సజ్జనులన్ గికురింప నెంచెదే?
యీకపటంబు కృష్ణకవిదే యగునో? మఱి నీదియో? సుతా. ౨౧౧

---

(1)...ఇక్కాలమహిమ కనుకూలముగ తమచే వక్కాణింపబడి భారతముకు బదులుగవర్తించు గీరతమునే చదువవలయునను పెక్కండ్రు చదువర్లు నొక్కి వక్కాణింపు వాక్యంబులను విని నేనువ్రాసుకునే మనవియేమనగా...గీరతము 1 ప్రతిన్ని...ఈ నాల్గుప్రతులు వీ. పీ. గా పంపవలయునని నిత్యము నమస్కరింపుచున్నాను.

(2)...అయ్యా తమరు రచించిన గీరతము, శ్రవణానందము, తమ కరుణవలన యిప్పటికి 2 పుస్తకములు ఆసాంతము చదివితిని శ్రవణానందము జారులపాలిటి ఫిరంగివలెనే నిత్యానందము నొసగుచున్నది. గీరతామ్నాయము కడవరకు చదివినాను. యియ్యది కలియుగ భారతమనుటకు యేమిన్నీ సందియము లేదాయెను. కుంతికుమారుల బైకొనిన దుర్యోధనుని మాడ్కి తమపై రామకృష్ణకవుల ప్రల్లదములు గాన్పించుచున్నవి గాని వేరొండు కాదు. అయ్యా మీగీరతమునందు రామకృష్ణుల ప్రసంగదమనము లేకాని కొప్పరపువారివిషయములు లేవు, యీవిషయమై జరిగిన ప్రబంధమేదియైనవున్నచో వీ. పీ గా దయచేయుదురని నానమస్కారపుమనవి.

పేరేచర్ల హనుమంతరాజు వ్రాలు. ది6-9-191[illegible]
కాకాని, సంతమాగులూరు పోస్టు
నర్సారావుపేట తాలూకా, గుంటూరుజిల్లా.

ది13-9-10

గొల్లకోట భైరవశాస్త్రి అనేక నమస్కారములు ...యీమధ్య తమరు అచ్చువేయించిన వాదపత్రిక నాకు వినడమందు చాలాకుతూహలముగా నున్నది. పిఠాపురములో తమ పత్రికను చూచినవారు చాలా సంతోషించుచున్నారు... ...యీపత్రిక యున్న పంపించితే దానిఖరీదులు దాఖలుచేస్తున్నాను.

ఇట్లు విధేయుడు గొ॥ భై॥ శాస్త్రి.

$శా॥ నీమేనత్త కొమారుఁడే తెలిపె వానింగూడ నా బందువం
జేమేనిన్ లిఖియింప నేరుతువె మీకృష్ణుండు నీతండునున్
సామాన్యంబుగ నన్నదమ్ములనుతుల్ సత్యంబు నందాకఁడు
ద్దాముం డింకొకఁడో? యసత్యమున విద్వాంసుండు శిష్యాగ్రణీ. ౨౧౧

......ఉ॥ వింటిని గీరతమ్ము మును వేదమెయానని ధర్మబోధయం, దుంటిని వచ్చుటెప్పుడని యో గురుశేఖర! గీరతమ్ము నే, డంటిని వేదమే యనుచు నాగనిరూరసవిత్ కవీంద్ర! వా, కొంటిని వీ. పి. గా నొకటి కోరిక నా కొకఁడంప మిమ్ములన్.

ఇట్లు శిష్ట్లా హనుమత్ శాస్త్రులవారి శిష్యుఁడు
మంత్రాల కామేశ్వరరావు.

......శ్లో॥ శ్రీమద్వేంకట రామకృష్ణకవిభిర్మిథ్యాప్రలాపాత్మకో, యుష్మద్గ్రంథవిదూషణాత్మకతయా గ్రంథస్తు యో నిర్మితః, దృష్ట్వాతం బహుధావినిశ్చితధియా మన్మిత్రప్రజానాంవచ శ్శ్రుత్వా కించిదపి, పవిత్రమలసత్తద్గీరతాదర్శనాత్॥
శ్లో॥ యుష్మన్నిరాఘాట కవిత్వధాటీ, సముత్థితాఖండయశోర్ఝురీంతాం, సభానువిస్తారయితుం మనోమే, నిరీక్షితుం కాంక్షతి గీరతంచ॥

ఇట్లు, తమవిధేయుఁడు, మేడవరం సుబ్రహ్మణ్యశాస్త్రి.
కర్నూల్ జిల్లా, మార్కాపురం తాలూకా, యెర్రగొండపాలెం.

$...తమ గీరతామ్నాయము అనేకమార్లు నేను చదివియున్నాను. దానిశైలియిట్టిదని వర్ణించుటకు తగినంత సామర్థ్యం భగవంతుడు యివ్వలేదు...చెప్పట్లపర్వములో మా సూర్యనారాయణశాస్త్రులను నాటి అల్లరికి అంతకీ కారకుడుగా భావించినారు, అది అన్యాయమని నేను దలచుచుంటిని అతడు వెంకట్రామయ్యవలె తమకు చిరకాలపు శిష్యుడు కాకపోయినను మా రామకృష్ణమ్మంత శిష్యుడు కాకపోడు, వీరుభయులున్నూ మీయందున, మీకవిత్వమందున. విశేషమైన భక్తికలవారైనను, మా పెత్తండ్రిగారి అబ్బాయి యిటీవల భక్తిలేనివాడుగా మీకు కనుపించుచున్నాడు. అతనిని గురించి నేను వ్రాసినను వీలులేదుగాని నిజానికి అంతరంగము నందు మీరన్నా, మీకవిత్వమన్నా, ఇప్పటికిన్నీ భక్తికలవా

ఉ॥ వేదుల రామకృష్ణునకు వేదులవారును జర్లకున్ స్వదా
యాదులునున్ విరుద్ధులయి యగ్భకగీసత్యము తెల్పఁ బూను టు
న్మాదము పుట్టి కాదది ప్రమాదములోఁ బడు వాంఛఁబట్టి దు
ర్వాదము చేయు టొప్పదని వారు తలంచుట సుమ్మి పుత్రకా. ౨౧౨

చ॥ ఒకఁ డెవఁడో వివేకవిరహుం డుదయించిన నంతమాత్రి స
త్ప్రికరపరంపరా జనిపదంబులు వంశము.లు ప్రతిష్ఠ చేఁ
గకవిక గాంచఁ బోవనుచు గట్టిగ చాటుట కున్నమాట వా
రకుటిల చిత్తులై దెలిపి రంచు జగంబు గ్రహించుఁ గావుతన్. ౨౧౩

డేఅని నేనేకాక మాగ్రామమంతా కూడా యెరిగిన సంగతియే, మాసూర్యనారాయణశాస్త్రిగారో మీవిషయమై యెప్పుడుగాని, యేవిధమైన చెడుప్రసంగము చేసినవాడుకాడు. యితనిని శృంగభంగంలో సీసపద్యంలో సాక్షిగా వేసుకున్నను సమయంవస్తే నిజంచెప్పేవాడే కాని వేరు మోస్తరువాడుకాడు, యితడేకాదు వాళ్లువ్రాసిన సాక్షులంతా ప్రమేయంవస్తే, ఆవేళను జరిగిన పని తప్పదువని అనిన్నీ దానికి ముఖ్యకారకులు మారామకృష్ణమ్మ మాట అటుండగా, శ్రీవ్యాసమూర్తిశాస్త్రులు గారి తమ్ముడువల్లనే అనిమాగ్రామంలో చెప్పనివారు వకరూ రుపుండరు. యిట్టిస్థితిలో మాసూర్యనారాయణశాస్త్రి ముఖ్యకారకుడు అని తాము అభిప్రాయపడుట అతనికిన్నీ నాకున్నూ చాలావిచారముగానున్నది. యీసంగతి అతడు చాలాసార్లు నాతో ముచ్చటించినాడు. శృంగభంగము తప్పుకూతలు అయినప్పటికిన్నీ అతడు అచ్చునకు తీసుకొనివెళ్లుట, ఆనాలోచన పనిగా తమరు నమ్మవలెను, ఇటీవలఅవధానములలో తమరినిగుఱుస్తుతిగా నుతించినాడు. ఆపద్యము నాతోచాలాసార్లు వినమని చెప్పినాడు. ఆపద్యములు ముందు అచ్చులో నున్నవి. చూడగలరు, ఆరెండవనాటి అల్లరిసభలో కాకరపర్తి వేంకటశాస్త్రియున్నూ; నారాయణ శాస్త్రిగారున్నూ, వీరికి సంబంధించినవారున్నూ కాక మిగతా వారీయుద్దేశం కలవారు కారు. మీకుమాత్రం అప్పుడు అంతాదురుద్దేశం కలవారనే అని అనుకొనియుందురు. యిటీవల సత్యనిర్ధారణకు తోడ్పడినవాళ్లను తప్పించుటచే మాకార్యము స్పష్టమవుచున్నది. మాసూర్యనారాయణశాస్త్రి అల్లాతోడ్పడకున్నప్పటికి దురుద్దేశము కలవాడుకాడు, యితడు మీగీరతంరాకపై యెదురుచూచుచు నన్ను ప్రతిరోజున్నూ అడుగుచుండేవాడు, వచ్చినతరు

చ॥ ఎఱుఁగని వారి కన్నుల నెటే నిసు మూరక చల్లవచ్చు ద
గ్గఱఁగల బంధుజాతపు మొగంబులు మూయఁగ నేర వూరకే
పరుగిడ కిప్పుడేనియు సెబా సనిపించు కొనంగ యత్నముల్
బోరయుము కృష్ణసత్కవికి బుద్ధిని జెప్పి మరల్పు మర్భకా. ౨౧౪

చ॥ సకల మెఱింగి నా కవయశం బొడఁగూర్పఁగ నెంచి వెఱ్ఱి దు
ష్ప్రకటనముల్ పొరింబొరిగఁ బత్రిక నింపెదె? కొండ వీటి వా
రికి మఱి బాసటయ్యెదె యరిప్రకరంబు లిఖించు దుర్వచః
ప్రకరము పొత్తమందుఁ గొని ప్రల్లవముల్ లిఖియింతువే నుతా. ౨౧౫

వాత మిక్కిలిగా సంతోషించిన భాష్యకారశాస్త్రి వగైరాలతో పాటితని నెక్కనిగా భావించుచు రెండవకూర్పులో యితనిని నవరించెదరని నమ్మెదును.... ...మరుదినమందు పశ్చాత్తాపపడని వారేలేరు, ఒకనాడు మా రామచంద్ర పెదనాయనగారు, మారామకృష్ణమ్మను చీవాట్లువేయగా నేనువిన్నాను. యెవళ్లు యెంత దాచుకున్నా సంగతులు తెలియకపోవు. కోకిలకాకములో 'కావు, కావు, కావు, కావు, అను కల్పనయె యిప్పటికిని మీ కవిత్వమందు వాళ్లకు భక్తికలదని చెప్పుచునేయుండును. సీ॥ ఇవి రాజసుతులు చేయవలసిన పనులు కావు కావంచు గాకమ్మలఱచె,, అను బుద్ధచరిత్ర సీసపద్యమును జూచినవారికి విస్పష్టమే, లోకములో సత్యమును గ్రహించేవారు పలువురు వున్నా అనృతపు వ్రాతలు వ్రాశేవారు వ్రాయకమానరు. వేమవరంలో తమకు జరిగిన సన్మానమునుతమరు అక్కడ జూపిన అసాధారణశక్తియు ఒకవిద్యార్థి అక్కడ స్వయంగా చూచి వచ్చి మావూరిలో నాకు చెప్పినాడు, శ్రీ సీతారామశాస్త్రి మరియు మొదలైనవార్లు చాలాసంతోషించినారు. విచారించే కూటములోవారుగూడా కొంతమంది నాదగ్గర సంతోషించినారు. యిటీవల నేను యేలూరువస్తిని అక్కడ ఆంధ్రపత్రికలో కామేశ్వరకవి వ్రాతచూస్తిని, ఆవ్రాతకున్నూ నేనువిన్నదానికీ సంబంధములేదు. ఆవ్రాతలు ప్రకటించిన పత్రికాధిపతి తెల్వితేటలను గూర్చి నాకు చాలా విచారకరమైయున్నది. ఎప్పుడున్నా దుర్మార్గులు చెడుపనులు చేస్తూనే వుంటారనన్నందులకు, ఆవ్రాత దృష్టాంతముగా యున్నది. యీవ్రాతల నిజము మావాడు యెరిగి వుండికూడా యేదోపేరుపెట్టి ప్రకటిస్తూయుంటాడు, యిట్టి వ్రాతలవలన గాని వట్టికోతల వలనగాని మీకీర్తికి యిసుమంతయు లోపంబురాదు....

చ॥ పుట్టిన దుత్తమాన్వయము పోయి వసించినచోటు ధర్మపుం
బట్టము పీఠికాపురము, పార్థివుఁడో యలధర్మరాజె నీ
కిట్టిదురూహ పుట్టుటకు హేతువు గానఁగలేక సారెకున్
గట్టితి నిన్ను పద్దెము లఖండయశమ్మును నీ కొసంగితిన్. ౨౧౬

ఉ॥ ఎంతటివాఁడొకో శిష్యుఁడతఁడెంతటివాఁడును గాఁడయేని దు
ర్దాంతుఁడు వేంకటేశ్వరుఁడు "తన్నుఁ దలంపఁ" డటంచు నిఁతగాఁ
జింత వహించునేకొ మఱియుఁ జెప్పనె భారతమంత గ్రంథ"మం
చెంతురు లోకు లెట్లయిన నేమి కృతార్థుఁడ వైతి వర్భకా. ౨౧౭

ఉ॥ ఎందఱు శిష్యులో కడు నహీనునిగా ననుఁ గొల్చుచుండ నీ
యందునె పట్టు పట్టుటది యారయ నీదుపురాకృతంపుభా
గ్యేందిర కాక యిందునొక హేతువు గల్గునెకో ధన్యమూర్తి వీ
వందఱు శిష్యులందునను నర్భక! నందియ మిందులేదు సూ ౨౧౮

...బ్రహ్మానందశాస్త్రి వ్రాసినట్లుగా మాగ్రామములో కొంతమంది కోతిమూక యున్నది ...పుంగవుల కొరకు గుంటూరులో మూడుమాసములు వసించిన మీరు మాగ్రామములో రెండురోజులైనను వసించినయెడల మీవైరులెంతగంభీరులో తెలియకపోవునా, దర్లదలపతి వ్రాసిన క్షమార్పణ యుత్తరంవల్లనే తమకు గోచరించి యుండవచ్చును....పిడుగువంటిది తిరుపతిశాస్త్రిగారి యుత్తరం వచ్చినతోడనే అతనికేకాదు ఆపక్షములో పెద్దతలకాయలకును గుండెజలజనించె...మీధాటికి వారెవరు, వీరెందులోవారు. మహాగజాఃపలాయంతే మశకానాంతుకాకథా, యిదిపిచ్చుకపై వజ్రాయుధ మన్నట్లుయున్నది, అయిన యిది ఒకమిషచేసికొని మీరు మాబోట్లందరికి గురుశిష్య ధర్మాలను. యుపదేశించుటచే లోకోపకారమని చాలా టుంది పెద్దలెల్లరు నుడువగా నేనువిన్నాను. మీగీరతమును జూచి నారాయణశాస్త్రికూడా సూర్యనారాయణశాస్త్రితో నిన్ను కారకునిగా వ్రాసినారు. గాని యింతచేసిన మమ్ము యేమియు దూషణవ్రాత వ్రాయనేలేదుగదా, బాగుగానున్నదే అని వకనాడు అనియున్నాడు,...రెండవ కూర్పులో సూర్యనారాయణశాస్త్రిని తప్పక నిరపరాధినిగా నవరణచేస్తారని నానమ్మకము, యివియే అనేక నమస్కారములు. సామవేద్ల సూర్యనారాయణావధానులు వ్రాలు.

సాకిన్ కాకరపర్రు

ఉ॥ "శృంగపు భంగముల్" గని యనీని యని కొందఱు రాజమాఘు లీ
వెంగలి వ్రాఁత వ్రాసిన ప్రవీణుల ప్రజ్ఞను సత్సభా మహో
త్సంగమునందుఁ జూత మని జాబును మీకు లిఖింప నెంచి న
న్నుం గని పల్కు వారల ననుంగుల నేను మరల్చితిం జుమీ. ౨౧౯

---

(9) సంకీర్ణపర్వము.

ఉ॥ *పాపము! వా రెఱుంగుదురె పాండితి నీయది, వత్తు వంచు ని
న్నోపికఁ బిల్వ నెంచి రెటులో పికి! యీ వాక్సాకు పన్ని యా
భూపులఁ జిన్నఁబుచ్చెదవు పొచ్చెము పన్నట కీవు నేరవే,
దాపున బావ లేఁడె యిది తజ్ఞులు దక్కు జగం బెఱుంగునే. ౨౨౦

క్షేమము, ఆశీర్వచనములు.

మీరు మావూరు వచ్చినప్పుడు ఇంకా వుంటారుకదా అనుకొన్నాము. వెంటనే వెళ్లిపోయినారు. మీరు యెంతగొప్పవారయినను బంధువులను అనాదరించడము న్యాయముకాదు మావూళ్లో యెవళ్లో అల్లరిజేసినారని మేమంతా దానిలో వాళ్లమే అని వూహించి మామీద శీతకన్నేయుట ధర్మముకాదు. రామకిష్టమ్మ వ్రాసిన తప్పుడువ్రాతకు మావూళ్లో పెద్దలెవ్వరూ హర్షించడములేదు. రామకిష్టమ్మ తండ్రిగారు కూడా కొడుకుచేసిన తప్పుపనికి చాలా నొచ్చుకోవడము నేనువినియున్నాను. తండ్రే మెచ్చుకోనప్పుడు ఇతరులు మెచ్చుకొంటారని మీరాలోచించడము తప్పు, ఆనిమల్ల సీతారామశాస్త్రులు వగైరాలు మీరు వెళ్లినతరువాత రామకిష్టమ్మ వగైరాలను చాలామందలించినారు. గ్రామానికి అప్రతిష్ట తెచ్చేపనులు పెద్దలెవ్వరూ సమ్మతించరు. నేనుచదువకపోయినా మీకుమాకు వుండే తేడాపాడాలు యెరుగనివాడనుకాను. తాతపూడి భానప్పవ్రాలు.

---

*పుత్తరం...శ్రీశ్రీ... లు... చిత్తగించినారు, యింతమాత్రను చేతను వారి మనస్సుకు తృప్తిగాలేదు,... సభచేయించి తగుపండితులను ఆహ్వానంచేసెదమనిన్నీ ఉభయపార్టీలకు పబ్లిక్ పుత్తరములు వ్రాయించెదమనిన్నీ యీపుత్తరం అందినతోడనే ఒకరోజుశలవ్వుపుచ్చుకొని రావలశినదిగా శెలవుయిచ్చినందున విన్నవించెదను. ది 11—8—11 (చేబ్రాలు)

ఉ॥ కోయిలయెల్లకాల మొకకోటరమందె వసింప దొక్కొటో
తీయని మావిగున్నపై గతిం దలపోయదు మావిగున్నలం
దేయెడ సంచరించు టది యెవ్వ రెఱుంగరె? యొక్కచోటి పైఁ,
బోయి స్వశక్తిపద్ధతులు పొందిరివో విహరింపు మర్భకా ౨౨౧

ఉ॥ కాకులబాధ బాల్యమునఁ గాని యనంతరమందు నుండ దీ
పాకము నీవెఱుంగవా కొ? ప్రౌఢత గల్గిన కోకిలంబుతో
డీకొన వెందుఁ గాకములు డేకకు మూలల, సత్సభాస్థలిన్
బ్రాకటశక్తిఁ జూపుము ప్రపంచక మెల్ల నిజం బెఱింగెడిన్. ౨౨౨

ఉ॥ అల్లెదు పద్దెముల్, సరిగ నయ్యవి యుండెడి, సందియంబు లే
దల్లెడినంతనే జగము అల్లన మెచ్చునె? యెన్నిశక్తులో
కల్లవితంబులైనయెడఁ బ్రాజ్ఞులు మెచ్చెద రప్డుగూడఁ గీ
ర్త్యుల్లసనంబు దుర్లభమె యోపిక? యోపిక నెంచి చూడుమా? ౨౨౩

ఉ॥ నిద్దుర వోవుమోము, గణనీయము గాని గళంబు, మేటియౌ
పద్దెపు దెల్పుధార, విన వాంఛ జనింపనివారు, గాక యే
విద్దియ గాని నేర్చినవివేకులు సత్సభలోనివారలన్
దద్దయు మెచ్చఁజేతు రని దజ్ఞులు దెల్పుదు రీ వెఱుంగవే. ౨౨౪

ఉ॥ పెద్దలు వచ్చునక్కొలఁది బిట్టుగ విస్మృత మాశరీరమున్
గద్దఱిమూఁకకుఁ జూచునెడఁ గంకెదుపెంకెతనమ్ము వాక్కులం
బెద్దఱికంబుఁ బ్రౌఢిమయుఁ బెక్కుగుణమ్ములు వొల్పుజాణయే
తద్దఁ బ్రపంచపున్నతికిఁ దాఁ దగు నన్యు లనర్హులే సుమీ. ౨౨౫

ఉ॥ పెంకెకుఁ బెంకె పెద్దకును బెద్దగ నెవ్వఁడు సంచరించునో
లంకకు వాఁడు వోయినను లక్ష్యము లేక జయించి వచ్చు ని
శ్శంకుని నాంజనేయు నిట సాక్షిగఁ గైకొను మాతఁ డెంతయో
పెంకె సురారి కోటి యెడఁ, బృథ్వితనూజ యెడన్ వినమ్రుఁడే. ౨౨౬

ఉ॥ ఈవచియించులక్షణము లిన్నియుఁ గల్గినవార లెందఱో
భూవలయమ్మునం దొకటఁ బొల్పువహింప రొకండొ యిద్దఱో
సూ? వెలయంగ లార, లివి పొప్పడెఁ జూ శివరాముసం డెటో
దైవవశమ్మునన్ వృథగఁ దజ్ఞుని వానిని దూఱు టొప్పనే. ౨౨౭

ఉ॥ దూఱుము నన్ను సారెకును దూఱుకొలంది యశమ్ము నీకు నేఁ
జేరఁగఁ జేతు నూరక ప్రసిద్ధిఘటిల్లుచునున్నయప్పు డీ
వేరికి నేల బంకెదవి? విదే యొక విద్దెగ జేసికొంటి వా
ధోరణి మేలుమేలు! గురుదూఱి యశమ్ము వహించి తౌ బళీ ౨౨౮

మ॥ *"అవధానంబది చేయ లేదు శివరామాఖ్యుండు తద్దేశికుల్
శివరామున్ గవిఁ జేసి వారి పనులన్ జేసేతఁ గావించి" రం
చు వివేకం బలరార వ్రాసితి వహో! శుంఠల్ ప్రసంగించుదు
ర్వ్యవసాయంబులు నీకు సాక్షులొకొ? నీవవ్వానికిన్ మాఱెదే. ౨౨౯

చ॥ అతఁడలి ధర్మతత్పరతనాఁడి కూఁతలు సైఁచి నాఁడు ప్రా
జ్ఞత గలవాఁడవే సతనిప్రజ్ఞ గనుంగొను మింతయేల ధీ
యుతుఁ డతఁ డొక్కఁడే పద్దెము సెపో యని లోకము మెచ్చఁ బాడ్కునా
చతురత నీక కాదు సుమి సాధ్యముగా దది యెట్టిదిట్టకున్. ౨౩౦

చ॥ అతనికి నీకుఁ బోలికె యగు నంచును దజ్ఞుఁ డెవండు గాని సూ
నృతమును బాడు సేయని మనీషి యొ యేని వచింపఁ బోఁడు నీ
కుతుక మదెట్టిదో? దెవ్వడును గోవిదుఁ డుండనెకూడ దొక్కెడో నన్
బలితుఁ డటంటి సమ్మతము ప్రాజ్ఞుల నవ్వుల దూఱ నేటికిన్. ౨౩౧

ఉ॥ చూడుము శక్తియున్నయెడ సూరిహితం బగు సత్ప్రథా స్థలిన్
వాఁడె ఘనుండొకో? నీవు మఱి బావయు వానినిమించుమిన్నలో?

(అట్టహాసమునుండి.)

*......కృష్ణ—ఇప్పుడు తిరుపతి వేంకటకవులు తమపుస్తకములజాబితాలోఁగలిపిప్రకటించి యమ్ముకొనుచున్న యవధానమదియేనా యేమిటి!

దేశమాత—ఔను. అదియే. మొదటనుండియుఁ బాపము! వారుదాని విషయమై చాలశ్రమ పుచ్చుకొన్నారు.

కృష్ణ--సరే! తెలిసినదిలే. శివరామశాస్త్రిగారనఁగా బిడాలోపాఖ్యాన కర్తయేనా?

ఆంధ్రకేసరి—(పరిహసించుచు)ఆఁ. ఆఁ. ఆయనయే (చెవిలో)ఇట్టు లిటులు.

రాఁడనుకోకు రాఁగలఁడు రమ్మన వచ్చెదవేని దానికిన్
గాఁడు పరాఙ్ముఖుండు సరిగా లిఖియింపుము జాబు దీనికిన్. ౨౩౨

ఉ॥ * కాఁకర పత్రమన్నదొకొ కాఁకర పత్రికె వచ్చు "శృంగభం
గాకలనంబు సల్పఁగల యయ్యలు తోడుఁగ నీవు బావయున్
దాఁకఁగ నేర్తురే యతని; నాలుక వచ్చినయట్టులెల్ల నె
ట్లో కలహమ్ము సల్పెదరె యోగ్యులు లేరె నిజమ్ము తెల్పఁగన్. ౨౩౩

ఉ॥ మానుఁడు వ్రాఁత లింక, నవమానపువ్రాఁతలు వ్రాయు దొంగదు
ర్మానుల నెల్లఁ బట్టుకొని రాఁ దగుశక్తిని దేవుఁ డిచ్చెఁ జూని
సూనృత మాఁగ శక్యమె సుషుప్తిని లోకము సర్వదా రతిన్
బూనదు మేలొకొనున్ నిజము పూర్తిగఁ దా నెఱుఁగుం గ్రమమ్ముగన్. ౨౩౪

ఆ॥వె॥ $పత్రికాధిపతులు బాబోని ప్రమాదమం, చన్నవ్రాఁత సూనియనృతకల్ప
నములు చేయుబావనాలుక కొకచంద్ర, హార మిత్తు నెదుటి కనుపఁగలవె.

చ॥ కల దొకకొంత తెల్వి, యది గాదని నేనన, నంతమాత్రచే
నిల సకలమ్ము మోనమున నే మునిఁగింపఁగ నెంచి యేవిధో

(తాలుకుట్టనమునుండి),

*చ॥ శివుఁడను లేక రాముఁడను చేసెద నోమఱి చేయలేను నా,కవనము చూడఁగాఁ దలఁపుగల్గిన జాబులిఖింపుఁ దూరకే, సువిసువిఁ గ్రిక్కుతద్దెముల సూరులునవ్వలిఖింపనేలని యే, కవిత యొ తేరగా నొకటి గల్గుటకున్ ఫలమిట్టి దౌనొకో॥ ౧॥ మ॥ సభకున్ రావలె నోరువిప్పవలె మీసామర్థ్యముం జూపి వాగ్విభుతన్ గాంచవలెన్, వృథాగ నొకచక్రిన్ దాఁగి నానాఁటి రాసభముల్ గోఁకిన పాడువ్రాఁతలకు దాసత్వమ్ము గావించుమీ, కు భయంబాని మఱిభక్తియాని యురకెటో ఘోషించుటచ్చాగతిన్॥ ౨॥ ఉ॥ వచ్చెద రమ్మటన్న నృపవల్లభునాజ్ఞనుబొంది మీరలే,వచ్చిన నింతకన్న నుశుభంబిటు నేయుఁడు లేదయేని యే, పిచ్చియొ వెళ్లఁ గ్రిక్కుఁడు పెద్దలు నవ్వుచునున్నవారుమీ,కుచ్చితపుం బ్రసంగములకుం జెవియొగ్గఁడు ప్రాజ్ఞుఁ డొక్కఁడున్ (విస్తరమా గ్రంథమునందే చూడఁదగు)

$దీనింగూర్చి గుంటూరిసీమ- పూర్వరంగము, 49,50 పుటలు చూడఁదగు.

గిలుకుచుఁ *"జేటభారతము" గిరతధోరణి నడ్డునంచు వా
క్కులు ప్రచురింప నేల విసఁ గూడనిపోకలు కట్టిపెట్టుఁడీ. ౨౩౬

చ॥ తిరుపతివేంకటేశ్వరుని దిట్టుచుఁ జెప్పినయట్టిపద్దెముల్
గురువరు నింద సల్పినను గొండొక చక్కఁగ నున్నవంచుఁ జె
ప్పిరి వినువారు, తిట్టినను బిప్పికవిత్వము కాదు గాన వా
విరి నవి బైటఁ బెట్టుఁడు ప్రవీణత కయ్యవి సాక్ష్య మిచ్చెడిన్. ౨౩౭

ఉ॥ తిట్టిన నేమి నన్నరక దేవునిఁ జేసితి వంటివి దాన నో
దట్టుఁడవి దేశికత్వమును దాఁటిన మేల్పద మబ్బఁ జేయునా
తిట్టులు నాకు దీవనలె తిర్పతివెంకన పేరు నాకు ముస్
బెట్టిన యందు కీవు సరి పెట్టితి వంచు నుతింతు నిన్నిఁకన్. ౨౩౮

ఉ॥ ఊరక యిచ్చినన్ గొనని యుప్పనిచప్పనిమాఁత లెల్ల నె
వ్వారలొ "కర్బు" లిత్తు రని వారకయిచ్చునఁ గ్రుచ్చ నేల దు
ర్వారరసప్రసారగుణ బంధుర దివ్యతరప్రబంధ సం
సారులు గండు వర్ధిలుఁడు జాడ్యము మాని సుఖింపుఁడింపుగన్ ౨౩౯

ఉ॥ బీజము లేనిౘ్రాఁత లవి పెంపు వహింపవు మీకు బీజ మే
రాజ ఘటిల్లెనో మురక యున్న గురున్ దిగఁద్రోవి తిట్టఁగా
నాజడుఁ డూరకుండక యహంకృతిఁ జూపె నటందురో టువి మీ
బీజము దెల్పినట్టులె వివేకులకున్ బోడకట్టెడిన్ జూఁడీ. ౨౪౦

మ॥ యతులున్ బ్రాసలు వెట్టి యెట్టులొ కవిత్వాడంబరం బూని తి
ట్టితిరే యందము దాన లాభ మది యెట్లోఁ గల్గఁ గాఁ బోదు వం
డితు లాధోరణి మెచ్చుకొన్న, నల గోష్ఠిన్ సత్యవాక్చాతురీ
వితతప్రాజ్ఞత చూపకున్న వితయా వేయేల! చాలింపుఁడీ. ౨౪౧

$ఆ॥ వె॥రాళ్లబండి శతవధాని వ్రాసినట్టి,పద్యముల సారమును మదిఁ బట్టుకొల్పి
శ్రోతలున్ రండు దేశకద్రోహచింత, వలనిదోసంబు ననుతాపభరముమిగును.

---

*...మన పిఠాపురపు వారు "చేటభారత" మొకటి వ్రాయుచున్నారటవి...

6—2—12 సుందరరావు

$దీనింగూర్చి గుంటూరిసీమ,పూర్వరంగము 138, 139, 140. పుటలుచూడఁదగు.

తే॥ గీ॥ ఏమిసార్థక్య మొందెనో యాపు వ్రాసి, వెంటనే యేను ఖండించి వేసినంత
సత్యమె జయమ్మనిచ్చు యశమ్మునిచ్చు, సత్యమునఁ బొమ్ము మంచియశమ్ముఁ గొమ్ము

ఉ॥ వెంకటశాస్త్రి నేరొ యవివేకులు తిట్టి రటంచుఁ గాని యే
కుంకయొ సత్సభాస్థలిని గొట్టె నటంచును గాని యెవ్వఁడో
జంకక వ్రాయ నయ్యది యసత్య మటంచుఁ దలంపకుంటయే
పంకము, నమ్మచో ముద మపారము గాంచుట చెప్ప నేటికిన్. ౨౪౪

తే॥ గీ॥ శత్రునకు నేని యాపద సైఁప రాదు, పైని సంతసపడు టెంత పాతకంబు
పరమ శత్రులు గలిగెడిపాడు వ్రాఁత, లౌర? పుస్తక మంచు వ్రాయంగఁ జనునె

తే॥ గీ॥ అంతయో యింతయో యక్షరాస్యులైన, మీకుఁ బారమ్ము లేని నామీఁద నక్ష
రములె నేరని వారేమి రాఁ దలంతు, రింత మాత్రము తెలియవిఁ కేమనందు.

క॥ మిముఁ బట్టి కొప్పరము కొ, ప్రముఁబట్టియు మీరు తప్పవ్రాఁతలు గలుకన్
శ్రమ మొకటిదక్క వెంకన, కమరునొకో యప్రతిష్ఠ యరయుఁ డిఁకైనన్.

క॥ *బ్రహ్మోత్సవములతో డన్, బ్రహ్మాండం బగులుకీర్తి ప్రబలించెడియో
జిహ్మగుణారా? మీ "యశం, బ్రహ్మతకు విచారమేల పడవలెనకటా? ౨౪౮

శా॥ మీయజ్ఞానము కొప్రపుందెలివియున్ మేల్గూర్చెడి న్మాకు మీ
రాయాసం పడకుం డసత్యములు వ్రాయంగాఁ బ్రయత్నింపకుం
డోయీ శిష్యుఁడ? "వేఁడినీళ్లకు గృహం బొక్కింతయున్ గాల" దా
హా? యజ్ఞానపుటట్టహాసములదుర్వ్యాపారపారీణతల్. ౨౪౯

ఆ॥ వె॥ అట్టహాసమంటి? అద్దాని నిండఁ ద, ప్పదు ప్రసంగమంటి? పుడమియేఁడు
చూచియుండఁడొక్కొ? చూచియువారింపఁ, డొక్కొ? చూడఁడను టెయొప్పవలయు.

ఉ॥ చూచిన నూరకుండఁ "డిది శుంఠప్రసంగము మానుఁ" డంచు బి
ట్టేచి చివాటులన్ గొలుప కెట్లును మానఁడ ప్రాజ్ఞుఁడై యెటుల్
నీచత సమ్మతించు నవనీపతి నిక్కము చూచియుండఁ డీ
తోఁచియుఁ దోఁచ రానినుడిత్రోవలు ఏనికిఁ జూడ నేటికిన్. ౨౫౧

---

*దీనింగూర్చి వేమవరాగ్రహారశతావధానమునఁ జూడఁదగు.

చ॥ ఎవరు చివాట్లు పెట్టఁ బని యేమి? గురుండను నేనె చాలు, దు
ర్వ్యవహృతి పూర్తిగా నెఱుఁగు పండితమండలి చాలు, బుద్ధి చె
ప్పవలసి వచ్చినన్ గురుఁడుఁ బండితవర్గము, వీరిపైని బా
ర్థిపుఁడు వచింపఁగా వలయుఁ దేఁడువ గల్గిన వీరె చాలరే ౨౫౨

ఉ॥ తప్పదు వ్రాఁతలందును "శతఘ్నని" వ్రాసెదునంత దాఁక వ్రా
లొప్పఁగఁ జేసి తీవి పుడొ యొక్కఁడె బావయ చేయుచుండె నీ
కిప్పుడు బుద్ధివచ్చినదియే వచియింపు "శతఘ్ని" యూరకే
"ట" ప్పని వ్రేలి పాశుపత ధాంకృతి కుప్పను గాక ప్రగ్గుటన్ ౨౫౩

ఉ॥ నీ కటు బుద్ధివచ్చుటయె నిక్కమయేని వచింపు మింకఁ బె
ద్వ్యక్కఁ జరించు బావకు వివేకము గూర్ప యతింతుఁ గాక యా
కాఁకరపర్తివాసికి నఖండమృషావచనప్రతాపికిన్
బ్రాకటధర్మ్మముల్ పలుకు పద్ధతి వేఱుసుమీ! కుమారకా. ౨౫౪

ఆ॥ వె॥ అకట! పాశుపతము నడఁపఁబరాస్త, పాశుపతమనుచునుక్కు "శొంఠికాయ"
వ్రాఁత వ్రాయు బావ వైఖరిగనియు నీ, వేలయూరకుంటి వెఱుఁగఁ జెప్పుము.

క॥ అందుఁగల యనృతధోరణి, "సందేహము లేదు బావ శాబ్దికజీవా
నందుని" సారము తేల్చెడి, నెందులకా పిచ్చివ్రాఁత లెంచఁగింపు సుతా. ౨౫౫

శా॥ ఏదో వ్రాసెడివానిపోలిక నెదిరెూ యించెంత పంవంగఁ బై
నేదో వచ్చుఁగదా! యటంచు నకటా! కృష్ణాఖ్యపత్రంబు పై
కో దూఁకెన్ బయి సిగ్గిలెన్ జుమి వృథాకుంఠీభవచ్ఛౌర్యగో
ఖాదార్భాగ్యవచఃప్రచార కలనా గర్వాంధ్య మిట్లుండునే ౨౫౬

ఆ॥ వె॥ వ్రాఁతయట్టులుంచు పాశుపతమ్ముపైఁ, బాఱుపేరునీకుఁ బట్టువడెనె
అంచు బావతోడ నాడుమీ నాకునై, గురుని కింత నలుపు చరణసేవ.

క॥ *బావవచనములు వినకుము, భావవచనములను వినుము బాగుపడుము సం
భావించి భవుఁడు చెప్పిన, భావుకవచనములు భావవచనములనఁగన్. ౨౫౭

---

* స్కాందోత్తర ఖండస్థగురుగీతనుండి.

శ్లో॥ అత్రినేత్రశ్శివస్సాక్షా ద్ద్విబాహుశ్చ హరిస్స్వయం, అచతుర్వదనో బ్రహ్మా శ్రీగురుః కథితః ప్రియే ... శ్లో॥ గురోః కృపాప్రసాదేన బ్రహ్మవిష్ణుమహే

గీ॥ అల్లకృష్ణుండు సంధికినంకనీక, పార్థుల నపార్థుల నొనర్చు భావమంఁది
యంచుఁ గృష్ణునిబోధల, నాలకించి, తాదృశుఁడ వీవు కాఁటు వృథావిధముగ.

ఉ॥ అన్యులతోడ మాకు నెపుడైనను వేరొకకారణమ్మునన్
జన్యము సంభవించు నెడ సాయము వారల కాచరించి నీ
వు న్యసనమున్ గలంచుటకు బుద్ధిని ద్రిప్పితి వెంత వెఱ్ఱివో?
ధన్యత లేనివారలను ధన్యులఁ జేయఁగ నీకు శక్యమే. ౨౬౧

మ॥ ఒకచో గుంటురి కీవు పోదువనుకొ మోస్త్రవెఱ్ఱిమ్యుండవో? శా
ఖకునై వారలు నిన్ను నిట్టిగతిగాఁ గారింప యత్నింతురో నీ
కకటా! దిక్కెవుడున్నె? నాకొ? మఱి నీవా? కాదు, నీవంటి వా
రొక నేరైనను లెక్క లేదుసుమి యోగ్యుల్ పండితుల్ స్నేహితుల్, ౨౬౨

ఉ॥ వారలె లేకయున్నయెడ వాండ్రును నీవును గూడి దబ్బఱల్
సారెకు వ్రాసి యెట్లయిన సాయముపట్టక పోరనత్సపున్

శ్వరాః, సామర్థ్యమగమన్ సర్వే కేవలంగురుసేవయా,... శ్లో॥ నగురోరధికం నగురోరధికం నగురోరధికం నగురోరధికం, శివశాసనత శ్శివశాసనత శ్శివశాసనత శ్శివశాసనతః॥... శ్లో॥ ...గురునిందాంకరోతియః, సయాతినరకాన్ ఘోరాన్ యావచ్చంద్రదివాకరౌ॥ ...శ్లో॥ "హుం" కారేణ నవక్తవ్యః ప్రాజ్ఞశ్శిష్యైకదాచన. గురోరగ్రే నవక్తవ్యమసత్యంతు కదాచన, గురుం తుం కృత్య హుం కృత్య ...సభవేద్బ్రహ్మరాక్షసః॥...శ్లో॥ ...కాలమృత్యుభయాద్వాపిగురు స్సంత్రాతిపార్వతి। ... శ్లో॥ గురుదేవార్పణం యత్తు తేనతుష్టో స్మిసువ్రతే॥... ...శ్లో॥ గురోః పరతరం నాఽస్తి త్రివారం కథయామి తే॥ ధన్యామాతా పితా ధన్యో గోత్రంధన్యంకులంభవం, ధన్యాచవసుధాదేవి యత్రస్యాద్గురుభక్తతా, ఆకల్పజన్మకోటీనాం యజ్ఞవ్రతతపః క్రియాః, తాస్సర్వాస్సఫలా దేవి గురుసంతోషమాత్రతః,...శ్లో॥ ఏకాక్షర ప్రదాతారం యోగురుంనైవమన్యతే, శ్వానయోని శతంగత్వా, చండాలేష్వభిజాయతే॥ ...శ్లో॥ సప్తకోటిమహామంత్రా శ్చిత్తవిభ్రమకారకాః, ఏకఏవపరో మంత్రో గురురిత్యక్షరద్వయమ్...శ్లో॥ ... కవిత్వాదిగద్యంసుపద్యం కరోతి, గురోరంఘ్రియుగ్మే మనశ్చే న్నలగ్నం తతఃకిం తతః కిం తతఃకిం తతః కిమ్ (విస్తరస్తుతత్రైవ ద్రష్టవ్యః).

భారము మోయుప్రజ్ఞ గలపండితులౌ కతనన్ యథార్థ వి
ద్యారసికుల్ భవత్కృతుల నద్దుదు రేమియొనర్ప నేర్తువో. ౨౬౩

ఉ॥ కావున నిప్పుడేనియు వికారపుఁజెయ్వులు మాని ప్రాజ్ఞులౌ
ధీవరు లాడుపల్కులను దెల్లముగాఁ దలపోసి సత్యపుం
ద్రోవకు రమ్ము నీకు మగుద్రోహము నీవొనరించియున్ బుజు
త్వ విలసిల్లు హేతువున శిష్యుఁడని మంచియశమ్ము గల్గెడిన్. ౨౬౪

క॥ మనువచనమ్ములు విని తగ, మను మనువచనము లనంగ మనువచనము లే
మనుకొంటివో? మనుమార్గ,మ్మనుమాన మ్మిడిగి పట్టు మది యఘ మడఁచున్

మ॥ *త్రివిధేయుండు త్రిలోకజేతయనుచున్ "త్రిష్వప్రమాద్యన్" మను
ప్రవచస్సారము తెల్పు నీవు కడగా వర్తిల్లుచున్నట్టి యా
హవనీయాగ్ని గాలఁద్రొక్కియనుపత్పాపి మూఁడులోకమ్ము లా
హవరంగమ్మున గెల్చుటన్ వృథయ ధర్మాధర్మ దుర్మర్మముల్. ౨౬౬

శా॥$ ఆజన్మంబు గురున్ భజించునెడ బ్రహ్మప్రాప్తికర్హుండు గా
రాజించున్ స్మృతివాక్యముల్, మృషయ నూమోహ్మపత్నీయమ్మాట నీ
కీజన్మమ్మునఁ గొంత సేవయును "హీంహీంహీ"లు "హూహూ"లు త
ద్రాజద్బ్రహ్మ సమాజ మాన్యతకుఁ బాత్రత్వమ్ముఁ జేకూర్చుటన్ ౨౬౭

---

*శ్లో॥ తఏవహి త్రయోలోకాస్తఏవ త్రయ ఆశ్రమాః, తఏవహి త్రయోవేదా స్తఏవోక్తా స్త్రయోఽగ్నయః,, ౨౩౦,, పితావై గార్హపత్యోఽగ్ని, ర్మాతాగ్ని ర్దక్షిణస్స్మృతః (గురురాహవనీయస్తు) సాగ్ని త్రేతాగరీయసీ. ౨౩౧,, త్రిష్వప్రమాద్యన్నేతేషు త్రీన్ లోకాన్ విజయే ద్గృహీ॥,, ౨౩౨,, (మనుస్మృతి ద్వితీయాధ్యాయము చూ)

(అభియుక్తోక్తి)

శ్లో॥ లజ్జామేకాం పరిత్యజ్య త్రిలోకీవిజయీ భవేత్॥

$శ్లో॥ ఇమం లోకం మాతృభక్త్యా పితృభక్త్యాతు మధ్యమం, గురుశుశ్రూషయా త్వేవం బ్రహ్మలోకం సమశ్నుతే॥ ౨౩౩ శ్లో॥ ఆసమాప్తే శ్శరీరస్య యస్తు శుశ్రూషతే గురుం, నగచ్ఛత్యంజసా విప్రో బ్రహ్మణస్సద్మ శాశ్వతం॥ ౨౪౧॥ (మనుస్మృతి ద్వితీయాధ్యాయము చూ)

మ॥ *తనయార్జించిన క్షేత్ర ముఖ్య ధనముల్ దాతవ్యముల్ ముందు గా
దనయాచార్యునకంచుఁ జెప్పు స్మృతి, తద్ధర్మంబు గన్పట్టె నో
తనయా? నీయెడ, నెట్టులన్న? విను దుర్ధర్మంబు త్వద్వృత్తమా
త్తనయా? నాయెడఁ దొల్తునీవు విని యుక్తంబౌట సూచించుటన్. ౨౬౮

శా॥ ¶ధాత్రిస్వార్జిత విత్త మందు నొకషష్ఠం బంశమున్ గైకొనం
బాత్రుండంటి? గురుండు వింటివె? భవత్ప్రజ్ఞార్జితాచార్యుడు
శ్శత్రుత్వాఖ్య ధనంబు సర్వమును నస్మత్సాత్కృతం బయ్యె నే
మాత్రంబో యిడ కంతయున్ బెరిమ నిమ్మార్డిగ్రన్ గురున్ జేర్తురే. ౨౬౯

మ॥ $శ్రుతిదూరంబయినన్ స్మృతిన్ దవిలె నెచ్చో నీస్థితుల్" నిత్యము
ద్ధృత పాణిత్వము చెప్పెఁగా? మనువు, నీధీమత్తచే గాని నా
దృతమున్ జేసితి వగ్ర మం దగపడన్ దేలుం జుమీ నీదును
ద్ధృత పాణిత్వఫలమ్ము, స్వార్తమతవర్తీ? నీకగున్ భద్రముల్. ౨౭౦

క॥ †బారతవచనమ్ముల మదిఁ, జేరుత మని బావనదుగు ధీరతులున్ న
ద్ధీరతులు నీదుపద్ధతి, ఘోరతరం బనెడిరీతి గొనకు మిఁకైనన్. ౨౭౧

*శ్లో॥ స్నాస్యంస్తు గురుణాజ్ఞప్తః శక్త్యా గుర్వర్థమాహరేత్, క్షేత్రం హిరణ్యం గామశ్వం ఛత్రోపానహమాసనం, ధాన్యం శాకంచ వాసాంసి, గురవే ప్రీతి మావహేత్॥ ౨౪౬ అత్ర వ్యాఖ్యా ॥ స్నాస్యన్సన్గురుణాదత్తాజ్ఞో యథాశక్తి ధనినం యాచిత్వాఽపి ప్రతిగ్రహాదినాఽపి గురవేఽర్థ మాహృత్యాఽవశ్యందద్యాత్॥ (మనుస్మృతి ద్వితీయాధ్యాయము.)

¶శ్లో॥ షడ్భాగం స్వార్జితం విత్తం కృత్వాఽనందాత్మకోనరః। ఏకంతు గురవేదద్యాత్....

$శ్లో॥ నిత్య ముద్ధృత పాణిస్స్యా త్స్వాధ్యాచారస్సుసంయతః, ఆస్యతామితి చోక్తస్సన్నా సీతాభిముఖంగురోః॥ ౧౯౩ (మను- ౨, అ.

(భారతాదిపర్వమునుండి)

†కశ్చిదృషి ర్ధౌమ్యోనామ...తస్య శిష్యాస్త్రయో బభూవు రుపమన్యు రారుణి ర్వేదశ్చేతి,సఏకంశిష్యమారుణింపాంచాల్యం ప్రేషయామాస"గచ్ఛ కేదారఖండం బధానేతి,...యస్మాచ్చ త్వయా మద్వచనమనుష్ఠితం, తస్మాచ్ఛ్రేయోఽవాప్స్యసి,

క॥ గురుశరవహ్నికిఁ గృష్ణుం, డఱిముఱి భీతిపడు ధర్మజాదుల సత్య
స్థిరుల నసత్యంపుమహా, దురితమ్మునఁ ద్రోచె నెఱుఁగుదో యెఱుఁగవో?.
క॥ నిజమైనతిట్లు తిట్టుము, గజగజ నీకేల? లేని కార్లనకుము భూ
ప్రజలు సహింపరు లోలో, § స్వజనంబేనియును దప్పు నైఁపదెఱుఁగుమీ.

సర్వ ఏవతేవేదాః ప్రతిభాస్యంతి సర్వాణి చ ధర్మశాస్త్రాణీతి,... తంచోపాధ్యాయః ప్రేషయమాస" వత్సోపమన్యోగారక్షస్వేతి,... మయ్యనివేద్య భైక్ష్యం నోపయోక్తవ్యమితి... భో ఉపమన్యో కాఽసివత్స్యేహీతి, స ఉపాధ్యాయవచనం శ్రుత్వా ప్రత్యువాచ,... కూపేపతితోఽహమితి, తముపాధ్యాయః ప్రత్యువాచ కథం త్వమస్మిన్ కూపే పతిత ఇతి, సఉపాధ్యాయం ప్రత్యువాచ. అర్కపత్రాణి భక్షిత్వాఽంధో భూతోఽస్మ్యతః కూపే పతిత ఇతి, తముపాధ్యాయః ప్రత్యువాచ అశ్వినౌస్తుహి,... తౌత్వాం చక్షుష్మంతం కర్తారా వితి,... అశ్వినౌస్తోతుముపచక్రమే,... అశ్వినావాజగ్మతురాహతుశ్చైనం, ప్రీతౌ స్వ ఏషతేఽపూపోఽశానైనమితి,... సత్వాహమే తమపూపముపయోక్తుముత్సహే గురవేఽనివేద్యేతి,... తమశ్వినావాహతుః, ప్రీతౌ స్వస్తవానయా గురుభక్త్యా,... చక్షుష్మాంశ్చభవిష్యసి శ్రేయశ్చావాప్స్యసీతి,... లబ్ధచక్షుః... ఉపాధ్యాయ మభ్యవాదయత్,... ఏషాతస్యాఽపిపరీక్షోపమన్యోః, అథాపరశ్శిష్యః... వేదోనామ... గౌరివనిత్యం గురుణాధూర్షుని యోజ్యమానః, తస్య మహతా కాలేన గురుఃపరితోషంజగామ, తత్పరితోషాచ్ఛ్రేయస్సర్వజ్ఞతాంచావాప, ఏషాతస్యాఽపి పరీక్షా వేదస్య. ......

(విస్తరస్తుతత్రైవద్రష్టవ్యః)

రాజమంద్రి.
ది 28-8-13.

§...తమరు కాకరపర్రు వెళ్లినప్పట్లో "లోకములోని కవులందరు నా జంధ్యములోనివారు" అని అన్నందుచే యీ అల్లరి జరిగినదనిన్నీ పిమ్మట తప్పఅంతయును కాకరపర్తివారిదే అనిన్నీ శ్రీ. ఆ॥ వ్యాసలింగశాస్త్రులవారు నాతో చెప్పినారు. ఇంకా కొన్నిసంగతు లున్నవి కాని విస్తరించుటకు స్థలములేక వ్రాయలేదు, ...రామకృష్ణులు ముందు భారతము ప్రచురించెదరట. వారు యెన్నివ్రాసినను గురుద్రోహమును బలపరచేవే అని శ్రీ, ఆ॥ వ్యాసలింగశాస్త్రిగారు అన్నారు...

చె॥ కొండయ్యవ్రాలు.

క॥ చదువెఱుఁగఁడనియుఁ గంఠము, మృదువైనది గాదటనియు నేరికి విద్వ
 త్కుదిరి వచింపఁడనియు నాకు, పదరి జగము మెచ్చుగోరు పద్ధతి చెపుమా.

క॥ కాకొద్దఁ జదివిన దెయని, కోయిల శ్రీవాయసంబు కూయుట తప్పా
 నేరీ యరయుమయ్య బావతు, వ్రాయక వలె, నీకుఁ జేయిరాదిటు వ్రాయన్.

క॥ ఇరువుర చేత్రవా ళ్లుండుట, యరసియు నీ కిట్లు వ్రాయు టది రాదనియే
 పొరఁబడితిఁ గొంత కాలము, పరమాప్తుఁడు రామమూర్తి పలికెడిదనుకన్.

చ॥ తతమతి నీ కతండు పెదతల్లి కుమారుఁడు నాకు మిత్రుఁడు
 న్నతుఁ డనృతం బతండు జననంబును బొందిన వంగదన్మొ యా
 కృతయుగ మాదిగా నెఱుఁగ దిప్పుడు నీకయి నేర్వఁ బోదు సూ
 నృతవచనుండు నీకతన నే విని నాకు వచించె నర్భకా. ౨౭౭

చ॥ కుతుకముతో నొకానొకటఁ "గోకిల కాకము" నాకవిత్వ మం
 చతనికిఁ జెప్పినాఁడవఁటొ యయ్యది జ్ఞప్తికిఁ దెచ్చికొమ్మ శ
 త్రుతకలిమిన్ వచింపఁడు బుధుం డతఁడేదొ ప్రసంగమందు నం
 గతముగుటన్ వచించె నడుగం దగునందియ ముందె నేనియున్ ౨౭౮

చ॥ అనయుఁడవై వృథాగ నెపు డాఱడి వ్రాఁతలు వ్రాయుచున్ నిజం
 బు నడఁచి నేఁటి కేనియు సుబుద్ధి వికాశ పరాక్రమించు ని
 న్నును సుజనుల్ బొనర్చుట కనుంగుఁ జెలిన్ ఘనురామమూర్తి గా
 రిని నొక సాక్షిఁ జేసితి నెఱింగి యతండు క్షమింప కుండునే. ౨౭౯

ఉ॥ అందఱు నాకు బందుగులె యంచు లిఖించెద వింతసాహసం
 బెందుకు? దూరగుల్ బలెనె యింజర కాఁకరపట్టు వాసులున్
 బొందఁబడంగలారె యిటు బొంకఁగ నేటికి? రామమూర్తి నే
 మందువొ చెప్పుమా యకట? యాతఁడు నా పెదతల్లి పుత్రుఁడే. ౨౮౦

శా॥ చాడీలన్ వచియించువాఁడొ? జడుఁడో? చండాలపుంబుంత లే
 నాఁడున్ ద్రొక్కినవాఁడొ? త్రొక్కఁగలఁడో? నాబోఁటి లెక్కేమి యే
 పొద్దల్ నెత్తిని బెట్టుకోఁదగిన సత్పుణ్యుండు గణ్యుండు తా
 నాడంబోయె నొకో? యసత్యము కుమారా? నిన్ను వంచింపఁగన్ ౨౮౧

శా॥ ఆడుం ... (డున్ ... ్రుతంబు నీళొఱకు వ్యాసాకొండి యొప్పేని, పాత్రి
ద్రాస్త్రయు ... మతాకర్త చోఁ బాడమి కామాకొండిచేఁ బ్రల్లదం
బ్రశ ... గలదేమి చూపెదనుగా కంచుక్ బరిష్కార్థమై
డచ్చో సైకసాక్షిగా నతని వర్ణింపక్ బ్రసక్తించెఁ జూ. ౨౮౨

మ॥ ఘనుఁడల రామమూర్తి యెటుగా లిఖియించిన నెందుఁజేరునో ?
తనలిపి యంచుఁ గొంకుఁజామి తథ్యమెఱింగియుఁ, బెద్దతల్లికిం
దనయుఁడె వేఱొ కండివుడు దా ధవళాద్రి వసించు నాతఁడుక్
ఘనుఁడు తదంబయు న్మిగులఁ గందురు నేఁటికి నన్నుఁ జేర్మితోక్. ౨౮౩

†క॥ కృతమీవుమఱచితివి నీ, కతనంగదె వారు నాకుఁ గడుఁ గూర్తురు నీ
కతి శత్రుఁడు వారలకే, గతిఁ బ్రేమాస్పదుఁడొ? తెలుపఁగాఁగలవె సుతా.

క॥ గురుఁగాకముగానుడివిన, దురితపువ్యాసమ్ము గాంచి దుఃఖింపక యె
వ్వరొ మెచ్చిరనియు వ్రాసెద, వరరే? యటువంటియోగ్య లవనింగలరే.

‡క॥ శత్రులుమిత్రులు నైతము, పుత్రీ? తలయూఁచిరనుచుఁ బొంగెఁగదా? మీ
పత్రిక యూఁచుటకర్థ ము, పాత్రవ్యాస మనిచేయువని గాదుగదా? ౨౮౬

క॥ నీకవితాప్రాశస్త్య, శ్రీకతనక్ గలుగు యశము చెందెడి నను నీ
కోరి కృతముమఱచు పాతక, మే కడకు మిగులు సారమిదియె కుమారా

క॥ ఎందుకుఁ బెంచెద వఘమిది, యందఱకు న్నిజము దెలిసె నాఁగునె కస్తూ
రిందాఁచినఁబరిమళమది, బొంపఁబడకు నిజమునుడివి పొందుము శుభముల్.

(10) మంగళపర్వము.

చ॥ తిరుపతి? నాకు నింతటి విధేయుఁడు శిష్యుఁడు గల్గె వాని నం
చరణము లీశ్వరుక్ దెగడు సాహసమూనెడి, వట్టివానికిక్

ధవళేశ్వరము. 26-8-13.

†...శ్రీ మానాన్నగారు శ్రీ మాయమ్మగారు, సదా మీ క్షేమాభివృద్ధిని గోరు
చున్నవారలు. కా॥ నారాయణమూర్తి.

(కవితనుండి.)

‡కోకిలకాకము, ఇదికోకిలమును గాకమునుగూర్చిన యొక చిత్రకథ, శత్రులు
మిత్రులుగూడఁ దలయూఁచిన పద్యములు.

సురుతన నెంతయి తాదృశుని గొండొక యోగ్యునిఁ జేసి వేంకటే
శ్వరుఁ డొనరించె ధర్మపుఁ బ్రసంగ మెసంగు వ్రసంగనం ౧౯

చ॥ తిరుపతి వేంకటేశ్వరుని దిట్టి దినంతులు గొట్టు వానికిం
దిరుపతియె వేంకటేశ్వరుని దిట్టి దినంతులు గొట్టుటెంతయి యే
మఱఁజన తైనఁగా మనకు మంచికిఁ బ్రిదృవ్రిసంగ మేదియో
జరుపుట యొప్ప వాని కిది సాయముఁ జేసినఁ జేయకుండినన్ ౨౦

చ॥ హితమువచింపఁ దానొనఁగు నెవ్వఁడు వాఁడెవఁడున్ వినండ భా
రతమున నేమి తక్కినపురాణములందున నేమి యెవ్వఁడే
హితముగ్రహించెయి నట్లని మఱెవ్వఁడు చెప్పటమానెయి చెప్పు టే
చతురునికోయగున్ గణనసల్పి కృతార్థుఁడు వేఱొకండగున్ ౨౧

ఉ॥ కావున నేరొనర్చినను గష్టము లోకముకోనమే యశ
శ్శ్రీవిమలీకృతోజ్జ్వలదశేష విశేషదిగంతరాళు లో
ధీవరులెల్ల లోకమునఁ దేలవలెన్ బరిశుద్ధలోకనం
భావితులే సుమీ జగతి భవ్యులు సేవ్యులు కావ్యభావ్యులున్. ౨౨

॥ లోకము మెచ్చ గాంచు నతిలోకుని యాదవపట్టభద్రు దు
ష్ప్రకుఁడు దుర్జయుండు శిశుపాలుఁడు వట్టుకతిట్టె దానిచే
నాకతివేల్పుపూజనము లడ్డెనెయి పాక్షికలోక మెన్నఁడున్
లోకములోనఁ జేర దరిలోకపు శోకము కీర్తికే యగున్. ౨౩

ఖరముఖాసురకోటి కపాకపాఁరభటిలేక రాముకీర్తికి నట్టిరాణ యెట్లు?
శిశుపాలదుర్విపాత్పశుపన్పశలు లేక కృష్ణుకీర్తికి నట్టికెలన మెట్లు?
కనకకశిపుదుష్టకష్టచేష్టలులేక నరసింహుకీర్తి కాగరిమ యెట్లు?
ఖలనృపాలకహాలాహాలకాళాపాళి లేక కల్కికీర్తికి నట్టి కలిమి యెట్లు?

తే॥గీ॥ఎంతవాఁడేని విమతులొక్కింతసాయ । మాదరింపక పేరొక్కఁడట్టులగుట
నిరతసత్కీర్తి దాతల నిర్గుణస్వరూపుల నుతించి గీర్తిఁ బ్రబేరేపవలయు.

మ॥ నుతియుంతున్ మన రామకృష్ణకవులన్ సున్నార్యధర్మైక వ
ద్గతులన్ సూనృతవాగరాతుల, వృథాదంభాశుఘోషానృత
వ్రతులన్ దాదృశకొవ్రపుంగవుల, నశ్లీలాపవాదప్రద
[illegible]తల వారివీరిహితులన్ బ్రాంచదశ్లోదాతలన్. ౨౪

మ॥ దయన్ శ్రీ[illegible]ం బిట్టుటయు మేల్ దైవాదులకున్, బూర్వపు
జయః శ్రీ విజయుండు శావహాతుడై శాసించి రీతోఁ్రివ, త
నాకర్యము దీనియం దగవడున్ దైన్యంబు గనప్పట్టి దా
ఎణక్లేశము నున్న తుల్యము భవైశ్వరంబు రౌజించినన్.

కలికిన్ మంగళమస్తు దానికి సిరిన్ గల్పింత [illegible]చుధీ రులకున్ మంగళమస్తు నిస్తులవచోరూఢిన్ గలిన్ ద్రుంచు నా ర్యులకున్ మంగళమస్తు వేదమత శాస్త్రోక్తార్యధర్మైకవ ర్తులకున్ మంగళమస్తు గీరతవచోదుగ్ధాబ్ధికిన్ మంగళమ్.

గద్య.

ఇది శ్రీ...తిరుపతి వేంకటేశ్వర విరచితంబగు
గీరతామ్నాయమ్మునందు గురుదక్షిణ
యను ద్వితీయభాగము
సంపూర్ణము.